21-10Pg1fV.qxd:21-10Pg1fV.qxd 1/1/02 9:29 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 263 పేజీలు: 14 వెల: 6.50


## దిగ్గజ నేతలందరూ తొలిజాబితాలోనే

## స్లీపర్ బస్, ఆటో ఢీ: 12 మంది మృతి

5లో

# నాలుగు నదుల అనుసంధానం

- దక్షిణాది రాష్ట్రాలన్నింటికి ప్రయోజనం
- విశ్వనగరంగా అమరావతి అభివృద్ధి
- నిర్దిష్ట వ్యవధిలో పోలవరం పూర్తి
- అవే ప్రభుత్వ లక్ష్యాలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగు నదులను అనుసంధానిచ నున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘా టించారు. రాష్ట్రంతో పాటు మొత్తం దక్షిణాధి రాష్ట్రాలన్నిటికీ సాగునీటి అందించే దిశలో ఈ ప్రయత్నం చేస్తామన్నారు. ఎక్స్ వేదికగా ఆయన పలు అంశాలను వెల్లడించారు. విశ్వ నగరంగా అమరావతిని అభివృద్ధి చేయటం, పోల వరాన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయటం పారిశ్రామిక రంగంలో ఏపీని దిగ్గజంగా నిలబెట్టడం పేదరికం లేని పరిస్థితులను సృష్టించటం తమ ప్రభుత్వ లక్ష్యాలని స్పష్టం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించామని, వేగంగా వీటిని పూర్తి చేస్తామన్నారు. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం శాశ్వతం కాదు మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది.

గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేలకోట్లు అందించేందుకు ముందు కొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఆల్ ఇండియా అధికారులు న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. 8603 కి.మీ సీఆర్డీయే 217 చ.కి.మీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్‌న ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీతో ఒఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఎపి నెంబర్ వన్‌గా ఉండాలన్నది నాకల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరా వతిని ప్రారం భించాం. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బతీశారు. గోదావరి కృష్ణా పెన్నా నదులును అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నావిజన్ ఏంటో 420 లకు అర్థంకాదు. తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగా మిగా ఉండాలన్నది నా ధ్యేయం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ ఇప్పుడు థింగ్ గ్లోబల్ యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి. గత ఐదేళ్ల ఏ రాక్షసుడు ఎప్పుడు వస్తాడో తెలియక ప్రజలు భయంతోబతికారు. కానీ ఇప్పుడు ప్రజల స్వేచ్ఛగా ఆనందంగా ఉన్నారు. టిడిపి, జన సేన, బిజెపికలిసి పోటీచేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవా లని. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. రాష్ట్రం నుండి భూతం పోయిందని ఏమరపాటుగా ఉండకుండా ఆ భూతాన్ని శాశ్వతంగా దూరంచేయ్యాలని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.



ఆదివారం ప్రకాశం బ్యారేజ్ 70 గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# కృష్ణమ్మ వరద పరవళ్లు

## ప్రకాశం బ్యారేజ్ 70 గేట్లు ఎత్తి నీటి విడుదల

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. దీంతో అధికారులు ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తిదిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 1.18 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. భారీ మొత్తంలో నీటి ప్రవాహం ఉండటంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎపిలో పలు జిల్లా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి, బంగాళా ఖాతం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# చర్చకు నేను రెడీ.. మీరు?

## వైసిపి నాయకులకు మంత్రి కొండపల్లి సవాల్

### గొర్లలో డయేరియాతో మరణించింది ఒక్కరే

### జగన్ పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులే లేవు: మంత్రి కొండపల్లి

**విజయనగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య రంగంలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో జగన్ ఏం చేశారో, ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏం చేసిందో, ఏం చెయ్యగలుగుతోందో అనే దానిపై చర్చించేందుకు తాను రెడీగా ఉన్నానని, ఎవరైనా రాగలరా అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైఎస్సార్సీ నాయకులను ఛాలెంజ్ చేశారు. గొర్ల మండలం గొర్ల గ్రామంలో డయేరియాకి సంబంధించి వైఎస్సార్సీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై మంత్రి కొండపల్లి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ



ఆదివారం మీడియాతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ జగన్‌తో పాటు వైఎస్సార్సీ నాయకుల తీరును దుయ్యబట్టారు. నిజానికి గొర్ల గ్రామంలో డయే రియాతో మృతి చెందినది కేవలం ఒక్కరేనని ఆయన పునరుద్ఘాటించారు. కానీ పక్క గ్రామాల్లో వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారిని కూడా గుర్ల డయేరియా ఖాతాలో వేసేస్తున్నారని కొండపల్లి విమ ర్శించారు. గొర్లలో డయేరియాతో పదకొండు మంది మృతి చెందారని వైఎస్సార్సీ నాయకులు అబద్ధాలు చెబుతున్నారని ఆయన ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వైద్య సేవలకు సంబంధించి 18 వందల కోట్ల బకాయి ఉందని జగన్ అంటున్నారని, నిజానికి ఈ బకాయి ఆయన నిర్వాకమేనని కొండపల్లి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేదని, ఆ కారణంగానే ప్రైవేటు ఆస్ప త్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస ్పత్రుల్లో పనిచేసే ఉద్యోగు లకు జగన్ ప్రభుత్వం

>>2

# గొర్లలో మరణాలపై ఐఎఎస్ విచారణ

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:**వి జయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గొర్లలో అతిసారంతో 8 మంది చనిపోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న పరిస్థితిని, బాధిత ప్రజలకు అందుతున్న వైద్య సాయాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. డయే రియా వల్లనే మరణాలు అనే అంశంపై వైద్య శాఖ అధికారులతో మాట్లాడారు. వైద్యశిబిరాలుఏర్పాటు చేశామని సురక్షిత తాగు నీరుఅందజేస్తు

>>2

## ఏటికొప్పాక, కొండపల్లి కళాకారులకు


# తగిన సాయం

## డిప్యూటీ సిఎం పవన్ హామీ

### అంకుడు, తెల్లపాణి చెట్లు విరివిగా పెంచాలని సూచన

**విజయవాడ,అక్టోబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏటికొప్పాక బొమ్మల తయారీకి ముడి సరుకు అయిన అంకుడు కర్ర,కొండపల్లి బొమ్మలకు అవస రమయ్యే తెల్లపొణికిచెట్లను విస్తారంగా పెంచా లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. బొమ్మల తయారీదారులు కర్ర లభ్యత సమస్యను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. కళా కారులకు అందుబాటులో ఉండేలా అంకుడు,తెల్ల పొణికి చెట్లు పెంచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు సూచించారు. ఆయన అధికారులతో వర్చువల్‌గాను, అందుబాటులో ఉన్నవారితో నేరుగా మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా అంకుడు, తెల్ల పొణికి చెట్లు పెంచాలన్నారు. ఏటికొప్పాక, కొండపల్లి పరసరాల్లోఉన్న ప్రభుత్వ అటవీ, సామా జిక స్థలాల్లో వీటి పెంపకంపై దృష్టి సారించాల న్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా భవిష్యత్తు అవసరాలను పరిగణలోకి

>>2





ఆదివారం వారణాసిలో జరిగిన కార్యక్రమంలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోడీ

# చర్చకు నేను రెడీ.. మీరు?

>> జీతాలు కూడా ఇవ్వలేదని ఆరో పించారు. వాస్తవాలు ఇలా ఉంటే జగన్ దానికి మసి పూసి మారేడుకాయ చేస్తూ తన చేతికి మట్టి అంటకుండా తన పాపాన్ని కూటమి ప్రభుత్వంపై నెడుతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చినదెంత, ఖర్చు పెట్టినదెంత అని కొండపల్లి ఈ సందర్భంగా ప్రశ్నించారు. గుర్ల గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై సిఎం చంద్రబాబు నిరంతరం తమను సంప్రదిం చడమే కాకుండా తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నారని, ఇలాంటి పరిస్థితి గతంలో ఉందా అనికూడా ప్రశ్నించారు. లేనిపోని అబద్ధాలు, అవాస్తవాలతో ప్రజలను భయభ్రాం తులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గుర్ల గ్రామంలో డయేరియాతో మృతి చెందిన సదరు వ్యక్తి కుటుం బానికి నష్ట పరిహారం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో డయేరియా వచ్చినప్పుడు ఎంత మంది ఎమ్మెల్యేలు, ఎంత మంది మంత్రులు వచ్చారు. వచ్చి ఏంచేశారు, ఏం చెయ్యగలిగారు అనే వివరా లను కూడా తీసుకుని ప్రజలకు మరింత వివరంగా పరిస్థితిని వివరిస్తామని మంత్రి కొండపల్లి తెలిపారు.

# కర్నూలు వైద్యకళాశాలలో ఓపెన్ కేటగిరీ సీటొకటి ఖాళీగా ఉంచండి: హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓపెన్ కేటగిరీకి చెందిన ఎంబిబిఎస్ సీటు ఒకటి మూడో రౌండ్ కౌన్సెలింగ్‌లో భర్తీ చేయకుండా ఉంచాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. హైకోర్టున్యాయవాది వై. ఠాగూర్ యాదవ్ తెలిపిన సమాచారాన్ని అనుసరించి షేక్ సానియా అఫ్రా అనే యువతి నీట్ పరీక్షలో 626 మార్కులు సాధించారు. బిసి-ఇ కేటగిరి కింద వైద్యవిద్యలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జారీ చేసిన సీట్ మ్యాట్రిక్స్ ప్రకారం, కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో బిసి-ఇ సీట్లు 8 ఉన్నాయని, అందులో 7 సీట్లను మాత్రమే భర్తీ చేశారని, మిగిలిన సీటును జనరల్ ఓపెన్ మెరిట్ కేటగిరీకి మళ్లించారంటూ ఆమె శనివారం హైకోర్టులో అత్యవసరంగా పిటిషన్ వేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది ఠాగూర్ యాదవ్ వాదనలు వినిపిస్తూ సీట్ల కేటాయింపు ప్రారంభమయ్యాక సీట్ మ్యాట్రిక్స్ మార్చడానికి వీల్లేదన్నారు. ఓపెన్ కేటగిరీ కింద అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో పిటిషనర్‌కు సీటు వచ్చిందన్నారు. అయితే మూడో రౌండ్ కౌన్సిలింగ్‌లో కర్నూలు కళాశాలలో ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మూడో రౌండ్ కౌన్సెలింగ్‌లో కర్నూలు మెడికల్ కళాశాలలో ఓపెన్ కోటా సీటు ఒకటి ఖాళీగా ఉంచాలని ఆదేశించిన ధర్మాసనం విచారణను ఈ నెల 22 కి వాయిదా వేసింది.

# తగిన సాయం

>> తీసుకొని కనీసం రెండు మూడుతరాలకు సరిపడా అంకుడు, తెల్ల పొణికి చెట్లను పెంచేలా పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ కృష్ణతేజ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళలను ప్రోత్స హించే దిశగా పవన్ పలు చర్యలు తీసుకొంటున్నారు. రాష్ట్ర అతిథులను సత్కరించేసందర్భంలో కళాకా రులు తీర్చిదిద్దిన కళాకృతులను వారికి బహుమతులుగా అందిస్తున్నారు. ఏటి కొప్పాక, కొండపల్లి కళాకారులకు ముడిసరుకుతో పాటుగా, వారి ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. ఇంకా గిరిజన ప్రాంతాల ఆదివాసి కళా, అలం కరణ వస్తువులకు చేయూతను అందిస్తామన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండపల్లి బొమ్మల తయారీ పరిశ్రమకు అండగా నిలబడ్డారన్నారు. అతిధులకు అందించేందు కదిలే బొమ్మల తయారీ ప్రోత్స హించారన్నారు. అయితే 2019 నుంచి 2024 వరకు ఇప్పటి మాజీ సీఎం జగన్ హయంలో కొండపల్లి, ఏటి కొప్పాక బొమ్మల తయారీ పరిశ్రమలకు తగిన ప్రోత్సా హం లేదన్నారు. తమ ప్రభుత్వంలో వారికి మంచి రోజులు చూపిస్తామన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షునిగా సామినేని ఉదయభాను**

ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షునిగా జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఏ, ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభానును నియమించారు. ఆ మేరకు ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో సామినేని ఉదయభానుకు నియామక ఉత్తర్వులు జెఎస్పీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అందజేసారు. సుదీర్ఘ రాజకీయానుభవం ఉన్న సామినేని కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి రెండుసార్లు, వైకాంగ్రెస్ పార్టీలో ఒక పర్యాయం ఎంఎల్ఏ గెలుపొందారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికలో వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తరువాత ఆయన జనసేనలోకి వచ్చారు. ఆదివారం సామినేని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు చెందిన భాను అనుచరులు భారీగా జనసేనలో చేరారు. ఎన్టీఆర్ జిల్లాలో భాను జనసేన అధ్యక్షునిగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంఎల్సి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపై అనధికార 'పిఆర్ఒ'ల హవా!

## పట్టుకుంటే దొంగలు... లేకుంటే దర్జా దొరలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేవుని దర్శనాలకు తమ వారికి, అనుచరులకు సిఫార్సు చేసే ప్రజాప్రతినిధులు, ప్రముఖుల లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధిత కార్యాలయంలో సమర్పించేందుకు పలువురు ఘనాపాఠి వ్యక్తులు 'పిఆర్ఒ'ల పేరుతో తిరుమలలో చలామణి అవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ పిఆర్ఒలు చెప్పిందే వేదంగా కూడా ఇక్కడ జరిగిపోతోంది. వీరికి ఎలాంటి గుర్తింపు కార్డులుగానీ, అధికారికంగా నియామకాలు గానీ వుండవు. అయినా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్సిల పేరుపై వీరు పెత్తనం చేస్తుంటారు. సిఫార్సు చేసిన వ్యక్తులకు వసతి గదులు ఇప్పించడనుండి చివరకు దర్శనాల టిక్కెట్లు మంజూరు చేయించడం, దేవుని ప్రసాదాలు ఇవ్వడం తిరిగి వాళ్లు వెళ్లే వరకు వీరిదే పైచేయిగా కనిపిస్తుంటుంది. ఇంతకీ వీరెవరికైనా తమవారే అని సర్టిఫికెట్ ఇచ్చే ప్రజాప్రతినిధులు చాలా తక్కువే అని చెప్పాలి. ఏదో తమను కలిసి టిక్కెట్లు, దర్శనాలు వ్యవహారం మేం చూసుకుంటాం అని చెబితే చాలు.. ఆ ప్రముఖులకు నమ్మకస్తులుగా మెలగి ఆ తరువాత వీరివ్యవహారం చక్కబెట్టుకోవడంలో సిద్ధహ స్తులుగా తయారైపోతున్నారు. ఇలాంటి వాళ్లు గత కొన్ని దశాబ్ధాలుగా తిరుమలకొండపై పెత్తనం చేస్తూనే ఉన్నారు. గతంలోనూ పిఆర్ఒల పేరుతో కొందరు సిఫార్సు లేఖలను విఐపి బ్రేక్ దర్శనాలు, సుప్రభాతం, సుపథం దర్శనాలు వ్యాపారాలు చేస్తూ విజిలెన్స్‌కు పట్టుబడిన వాళ్లు ఉన్నారు. తాజాగా వైసిపి ఎంఎల్సి జకియాఖానం సిఫార్సు లేఖను తిరుమలలో వీరికి పిఆర్ఒగా కృష్ణతేజ ఉంటున్నాడనేది సమాచారం. ఆ వ్యక్తి బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్, శశికుమార్ అనే వ్యక్తులకు 6 విఐపి బ్రేక్‌దర్శనాలను 65వేలకు విక్రయించడం, ఆదివారం ఉదయం టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకోవడం తెలిసిందే. అధికధరకు దర్శన టిక్కెట్లు అమ్మడంతో స్వయంగా భక్తులే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడం విశేషం. అయితే ఇలాంటి కేసులు దాదాపు తరచూ నమోదవుతూనే ఉంటాయి. ఇప్పుడు తిరుమలలో పిఆర్ఒల పేరుతో పెత్తనం చలాయించే వారిపై మరింతగా నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని అధికార వర్గాల్లో చర్చ మొదలైంది.

తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులు వేకువజామున జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలు ఆ తరువాత విఐపి బ్రేక్, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలకు మాత్రమే ఏడుకొండలవేంకటేశ్వర స్వామిని దగ్గరగా వీక్షించే భాగ్యంకలుగుతుంది. మిగిలిన అన్ని ఆర్జితసేవలు, సర్వదర్శనం, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు. మరీ దేవుని దగ్గరగా దర్శనం చేసుకోవాలంటే విఐపిల సిపార్సులు తప్పనిసరి. దీన్ని అవకాశంగా తీసుకున్న కొందరు పిఆర్ఒల పేరుతో దళారీ అవతారాలు ఎత్తి తమ పబ్బం గడుపుకుంటున్నారు.



ఆదివారం ఢిల్లీలో పర్యావరణ కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన ముఖ్యమంత్రి అతిశీ

# ఐఏఎస్ విచారణ

>> న్నామని జిల్లా అధికా రులు ముఖ్యమంత్రికి తెలిపారు. అయితే అసలు ఘటనకు కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. దీనిలో భాగంగా సీనియర్ ఐఎఎస్ అధికారి కె.విజయానంద్‌తో మొత్తం ఘటనపై విచారణ జరిపించాలని సిఎం నిర్ణయించారు. మరణాలకు అసలు కారణం ఏంటి, ఆయా ప్రభుత్వ శాఖల పరంగా ఉన్న సమస్యలు ఏంటి అనేది తెలుసుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని సిఎం భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు సరఫరా చేయాలని సిఎం ఆదేశించారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని సిఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీ రాజ్ ఆర్ డబ్ల్యుఎస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సిఎం ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ధైర్యం చెప్పి సమస్య పరిష్కారం అయ్యేవరకు వారికిఅండగా ఉండాలని సీఎం అధికారులను సూచించారు.

# ఢిల్లీలో పెరిగిపోతున్న వాయుకాలుష్యం

## హార్యానా, యుపిలే కారణమంటున్న ఢిల్లీ సర్కార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశరాజధాని, పరిసర ప్రాంతాల్లో వాయుకాలుష్యం మరింతగా పెరుగుతోందని కేంద్ర కాలుష్యనివారణ సంస్థ ప్రకటించింది. నగరంలో వాయునాణ్యత అధ్వాన్న స్థితికి పడిపోయిందని, ఎయిర్ క్వాలిటీ సూచీ 292 పాయింట్లకు చేరిందని హెచ్చరించింది. ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ పికె మిశ్రా ఇందుకు సంబంధించి తక్షణ కార్యాచరణ అవసరమని హెచ్చరించారు. రోడ్లు, పాత్‌వేలు, బహిరంగప్రాంతాలు, రోడ్డుపక్కల దుమ్ముధూళి పెరుగుతుండటాన్ని కట్టడిచేయాలని ఆదేశించారు. వాయునాణ్యత క్షీణిస్తుండటంపై ఢిల్లీపర్యావరణశాఖ అత్యవసర సమీక్షను ఏర్పాటు చేసింది. ఢిల్లీ ఎన్సీఆర్‌ప్రాంతంలో వాయునాణ్యత అధ్వాన్న స్థితికి పడిపోయింది. మొత్తం 13 ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యకారక హాట్‌స్పాట్‌లు ఉన్నాయని గుర్తించారు. పర్యావరణ శాఖ ఏర్పాటుచేసిన గ్రీన్‌వార్‌రూమ్ ఈ హాట్‌స్పాట్‌లను గుర్తించింది. ప్రభుత్వ ప్రజాపనుల శాఖ రోడ్లపై కళ్లాపి చల్లుతోంది. దుమ్ముధూళిని కట్టడిచేసేందుకే ప్రజాపనులశాఖ ప్రత్యేక వాహనాలను ఏర్పాటుచేసి నీళ్లతోకళ్లాపి చల్లుతూ వాయునాణ్యతను పెంచేందుకుకృషిచేస్తున్నది. ఈ వాయునాణ్యత పడిపోవడానికి కారణం యుపివైపునుంచి వస్తున్న వాహనాలేనని ఆమ్ఆద్మీపార్టీ ఆధ్వర్యంలోని ఢిల్లీప్రభుత్వం విమర్శించింది. ప్రత్యేకించి ఆనంద్ విహార్‌ప్రాంతంలో మరింతగా అధ్వాన్నంగా ఉందని వెల్లడించింది. ఈ ప్రాంతంలోనే ఆదివారం ఉదయానికి 454 పాయింట్లకు పెరిగిపోయిందని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు.

# ఇద్దరు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు వెల్లడి

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా తెనాలి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆలపాటి ఆశించారు, అయితే అధినేత ఆదేశాలమేరకు పోటీనుంచి తప్పుకున్నారు. ఈ సీటును జనసేనకు కేటాయించారు. ఈక్రమంలో ఆలపాటి శాసనమండలికి పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్‌ను అభ్యర్థిగా ఖరారు చేసినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాల నుంచి పార్టీ అభ్యర్థులను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఆయన టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేసారు.

# బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో క్వాలిటీ వాక్

**విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ ఆధ్వర్యంలో అవర్ షేర్డ్ విజన్ ఫర్ ఏ బెటర్ వరల్డ్ సుస్థైనబుల్ డెవలెప్‌మెంట్ గోల్ 9 ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై క్వాలిటీ వాక్ నిర్వహించింది. క్వాలిటి వాక్‌లో వివిధ విద్యాసంస్థలు, వినియోగదారుల సంస్థలు మరియు ప్రభుత్వ మరియు పోలీస్ విభాగాల నుండి సుమారు 400 మంది పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మన జీవితాల్లో ప్రమాణాల ప్రాముఖ్యతను సైంటిస్ట్ డి/జాయింట్ డైరెక్టర్ ఎం రమాకాంత్ సాగర్ మరియు బిఐఎస్ విజయవాడలోని సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్దన్ రెడ్డి వివరించారు. ప్రామాణిక ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వినియోగదారుల భద్రత కోసం వివిధ ఉత్పత్తుల నాణ్యత మరియు ప్రమాణాలను ఏర్పాటు చేయడం బిఐఎస్ ధృవీకరించబడిన వాటి యొక్క ప్రామాణికతను తనిఖీ చేయడంపై బిఐఎస్ యొక్క ప్రయత్నాలు, బిఐఎస్ కేర్‌యాప్ ద్వారా ఉత్పత్తులు అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ఎస్‌వీఎస్ భావనారాయణ, మరియు బిఐఎస్ నుండి స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్ వర్మ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్ సమ్మిట్‌కు అంతా రెడీ

## పున్నమి ఘాట్‌వద్ద భారీగా ఏర్పాట్లు

## విజయవాడలో రేపు, ఎల్లుండి ఘనంగా నిర్వహణ

## రానున్న జాతీయ, అంతర్జాతీయ నిపుణులు

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఎంతో తోడ్పడుతుంది అందులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్న సాధనం డ్రోన్లు. డ్రోన్లు పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తున్నాయి. ఇప్పుడు ఏదైనా వస్తువు ఆహారం కావాలంటే కేవలం ఒక క్లిక్ దూరంలోనే ఇంటికి వచ్చే కాలంలో ఉన్నాం. భవిష్యత్తులో ఇంటి కిందికి వెళ్లి వస్తువులు తెచ్చుకోవాల్సిన పని ఉండదు. అవే మన దగ్గరకి రియల్‌టైమ్‌లో వచ్చే సమయం వచ్చింది. ఇప్పటికే కొన్ని బహుళ జాతి సంస్థలు వస్తువుల డోర్ డెలివరీకి డ్రోన్‌లను అభివృద్ధి చేస్తున్నాయి. తమ గిడ్డంగి నుండి వస్తువులను కస్టమర్ ఇంటి వద్దకు పంపిణీ చేసే విధంగా డ్రోన్లను అభివృద్ధి చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా మన దైనందిన జీవితంలో అన్ని సేవలు ఎంతో సులభతరంగా అందే విధంగా సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వాలు సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లను వాడుతున్నారు. విజయవాడ వరదల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విరివిగా డ్రోన్లను వాడి ఆహారం, మందులు పాలు, వాటర్ బాటిల్స్ తదితరమైన వస్తువులను ప్రజల ఇంటి వద్దనే అందించారు. డ్రోన్లు వ్యవసాయం విపత్తు నిర్వహణ మరియు విభిన్న రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తు న్నాయి. డ్రోన్‌లు వ్యవసాయం నుండివిపత్తు నిర్వహణ వరకు అన్ని రంగాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. ఊహించలేని వేగంతో పనిని పూర్తి చేస్తూ మన జీవితాలను సులభతరం చేస్తున్నాయి. సాంకేతికతను అందిపుచ్చుకోలేకపోతే వ్యక్తులైనా దేశాలైనా వెనుకబడిపోతాయనడంలో సందేహం లేదు. ఆ విధంగా అందిపుచ్చుకున్న వ్యవస్థలు ముందుకెళుతూ అభివృద్ధిని దిశా నిర్దేశం చేస్తున్నాయి. నేడు ఆ విధంగా చేస్తున్న వాటిలో డ్రోన్లు నేడు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. అందుకే ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్నారు. భారతదేశంలో డ్రోన్‌లక కేంద్రంగా అమరావతి అవతరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్‌ల అభివృద్ధికి అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత ఉన్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నెల 22,23 తేదీల్లో అమరావతిలో జాతీయ స్థాయి వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. 22 న సాయంత్రం విజయవాడ పున్నమీ ఘాట్ బబ్బూరు గ్రౌండ్లో 5000 డ్రోన్లతో పెద్ద షోను నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన వంద లాది మంది నిపుణులు రానున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది వరకు హాజరవుతున్నారు. ప్రభుత్వం కొత్త సాంకేతికతను ప్రోత్సహించి, రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసేలా అడుగులు వేస్తోంది. ఈ సమ్మిట్‌తో డ్రోన్‌ల ఉపయోగాలు వాటితో సాధ్యమయ్యే అద్భుతాలు ప్రజలకు తెలియజే యడంతో పాటు రాష్ట్రంలో డ్రోన్‌ల అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చేలా ఏర్పాటు చేస్తోంది. డ్రోన్‌ల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాల సృష్టించవచ్చు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధికి మరింత బాటలు వేసేందుకు సుగమం అవుతుంది. డ్రోన్ సమ్మిట్‌లు పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువత ఈ రంగంవైపు ఆకర్షితులు అయ్యే అవకాశాలు ఉన్నాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 334599
2nd Prize Rs.7000/- 01383
3rd Prize Rs.3500/-
03403 29488 31159 40197 53967
55227 69771 80348 81172 90573
4th Prize Rs.200/-
0301 1048 1461 1640 1943
2847 3208 4500 7011 9344
5th Prize Rs.100/-
1564 1798 5254 5278 5505
6205 7723 8611 9054 9126
6th Prize Rs.50/-
0017 1880 4253 5740 7572 8795
0313 2031 4355 5990 7638 8923
0465 2159 4503 6079 7668 8955
0564 2277 4676 6259 7688 9121
0572 2671 4850 6575 7720 9138
0591 2809 4854 6681 7875 9239
0714 2916 4869 6697 7927 9288
0806 3383 4966 6731 7997 9347
0830 3398 5094 6890 8307 9381
0996 3413 5224 6911 8390 9453
1069 3656 5243 7007 8503 9475
1139 3791 5412 7023 8538 9837
1161 3837 5491 7039 8599 9906
1256 3852 5517 7176 8654 9952
1694 3941 5548 7212 8671 9998
1712 4061 5599 7233 8727
1731 4112 5709 7301 8793

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 199266
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
02739 04745 24074 39318 40715
55513 56540 68616 82750 95920
4th Prize Rs.200/-
0990 1037 1705 1791 2631
2812 4540 6910 7253 7843
5th Prize Rs.100/-
1416 2506 2824 4410 5303
5604 7424 8167 8500 8891
6th Prize Rs.50/-
0063 1865 3959 5666 7071 8417
0202 1926 3985 5715 7085 8673
0229 1940 4039 5848 7161 9002
0241 2032 4044 5989 7309 9125
0568 2165 4061 6047 7409 9439
0657 2476 4377 6090 7410 9625
0745 2552 4427 6096 7414 9633
0775 2559 4438 6135 7455 9669
0830 2565 4813 6247 7513 9699
1010 2579 4833 6327 7525 9741
1041 2945 4846 6443 7585 9803
1195 3120 4878 6656 7691 9817
1196 3402 4938 6736 7694 9845
1218 3441 4943 6739 7769 9856
1517 3548 5074 6779 7828 9887
1560 3694 5077 6936 7895
1809 3752 5408 6950 8066

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 398763
2nd Prize Rs.7000/- 68953
3rd Prize Rs.3500/-
03176 10484 18003 40747 51976
52619 56061 58770 73270 73917
4th Prize Rs.200/-
0351 1464 1736 2703 2718
4485 5310 6031 7278 9379
5th Prize Rs.100/-
1369 2241 3587 4414 4612
5341 7340 7536 7747 9443
6th Prize Rs.50/-
0114 2288 4000 5622 7785 8856
0228 2336 4006 5855 7801 8884
0256 2496 4085 6013 7859 8965
0616 2532 4164 6095 8032 9052
0618 2728 4192 6350 8089 9116
0710 2731 4415 6519 8174 9268
0752 2785 4541 6550 8176 9273
0849 2878 4562 6651 8240 9336
0987 3263 4740 6665 8248 9427
1050 3338 4858 7059 8287 9431
1228 3346 4910 7104 8336 9540
1254 3408 4946 7210 8348 9642
1429 3477 5133 7550 8413 9704
1446 3482 5195 7610 8455 9919
1489 3487 5314 7624 8501 9989
1811 3508 5585 7693 8736
1958 3655 5602 7700 8758

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 419948
2nd Prize Rs.7000/- 91785
3rd Prize Rs.3500/-
08124 16702 18286 30792 31179
59344 81096 89494 91067 97978
4th Prize Rs.200/-
0625 1940 2361 2440 2766
2927 2969 2980 4553 6014
5th Prize Rs.100/-
0824 0974 2068 3005 4867
5010 7551 7758 7903 9689
6th Prize Rs.50/-
0054 1922 3669 4934 6751 7997
0111 1982 3721 5165 6770 8032
0128 2012 3746 5384 6834 8092
0146 2026 3796 5441 6905 8173
0508 2140 3861 5468 7079 8298
0523 2171 4034 5597 7114 8497
0559 2312 4138 5623 7153 8607
0670 2405 4167 5997 7176 8785
0693 2443 4197 6081 7198 8960
0854 2849 4246 6112 7219 9361
0930 2967 4433 6178 7284 9558
1164 3118 4436 6315 7380 9649
1646 3280 4662 6403 7547 9749
1654 3341 4671 6579 7616 9820
1662 3345 4723 6606 7745 9837
1792 3393 4805 6676 7768
1847 3566 4822 6686 7803

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 687426
2nd Prize Rs.7000/- 14326
3rd Prize Rs.3500/-
13243 28150 32592 40653 41423
54052 56022 69988 73294 86735
4th Prize Rs.200/-
0258 0808 1899 3208 3613
5791 6181 7514 7834 8400
5th Prize Rs.100/-
3672 4868 5622 6993 7564
7683 7806 7921 8340 9556
6th Prize Rs.50/-
0044 2149 4054 5839 7419 8970
0051 2204 4116 5867 7434 8979
0109 2300 4138 5911 7632 9224
0159 2392 4191 5946 7651 9228
0316 2450 4364 5963 7691 9242
0333 2616 4569 5981 7821 9279
0417 2878 4623 6180 7901 9352
0422 2984 4897 6303 8063 9375
0727 3038 4912 6343 8066 9433
1015 3071 4995 6609 8116 9477
1096 3190 5108 6695 8358 9584
1102 3232 5146 6758 8537 9739
1260 3242 5166 6779 8582 9749
1403 3268 5290 6791 8661 9774
1823 3552 5638 6979 8665 9997
1945 3577 5693 7095 8896
2087 3906 5767 7228 8939

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 527813
2nd Prize Rs.7000/- 83462
3rd Prize Rs.3500/-
12630 22725 39694 46504 46606
58848 59515 69230 95941 99787
4th Prize Rs.200/-
0294 0390 1228 1588 1977
4695 5287 6587 8806 9116
5th Prize Rs.100/-
1593 2429 2592 3339 4372
4668 4880 6110 8001 9881
6th Prize Rs.50/-
0024 1719 3277 4772 6324 8419
0072 1805 3310 4849 6685 8433
0076 1841 3347 4946 6708 8463
0278 1842 3348 5111 6966 8779
0421 1843 3590 5301 7068 8803
0570 1998 3786 5322 7088 9021
0573 1999 3791 5398 7117 9286
0620 2041 3844 5440 7250 9336
0741 2100 3952 5473 7288 9572
0788 2138 4005 5567 7385 9670
0798 2215 4046 5667 7519 9794
0810 2525 4053 5746 7926 9809
1116 2768 4124 5864 8053 9936
1130 2975 4285 5973 8208 9970
1217 3020 4313 5976 8297 9975
1585 3220 4379 6135 8322
1677 3245 4546 6248 8325

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 198288
2nd Prize Rs.7000/- 28671
3rd Prize Rs.3500/-
10719 13524 34099 49251 56135
65933 68910 71542 73595 95189
4th Prize Rs.200/-
0263 0724 0817 2100 7167
7310 7704 9028 9616 9773
5th Prize Rs.100/-
1019 1657 1743 5481 6265
7047 7404 7649 8906 9225
6th Prize Rs.50/-
0129 1569 2994 4368 7079 8511
0160 1653 3326 4575 7082 8513
0393 1840 3498 4653 7161 8628
0542 1868 3592 4794 7181 8690
0636 1993 3642 5107 7489 8945
0981 2091 3662 5118 7531 8993
1120 2102 3793 5260 7658 9034
1123 2119 3798 5282 7897 9115
1136 2142 3812 5318 7935 9211
1184 2405 3861 5570 8048 9396
1224 2673 3862 5689 8065 9519
1283 2733 3873 5883 8083 9547
1286 2789 3936 5898 8152 9570
1393 2826 3985 6060 8168 9819
1406 2878 4154 6148 8263 9935
1547 2932 4308 6481 8434
1557 2951 4359 6649 8508

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 346319
2nd Prize Rs.7000/- 89135
3rd Prize Rs.3500/-
01428 11624 14334 16167 18624
18685 19158 32334 37769 84511
4th Prize Rs.200/-
1430 2053 2104 2667 4150
5172 5204 6034 7721 8763
5th Prize Rs.100/-
0122 0492 0712 0892 3329
6957 7709 8479 9076 9441
6th Prize Rs.50/-
0150 2590 3857 5400 7146 8872
0155 2682 4068 5468 7376 8881
0159 2849 4191 5517 7554 8948
0487 2906 4192 5574 7763 9356
0493 2935 4404 5622 7872 9388
1070 3027 4423 5894 7884 9431
1109 3181 4557 5900 8123 9494
1480 3228 4584 6002 8157 9500
1578 3360 4787 6013 8166 9626
1717 3492 4894 6080 8192 9722
1722 3496 4930 6271 8237 9799
1858 3568 4931 6390 8386 9822
2135 3572 4945 6476 8481 9838
2300 3594 4967 6632 8504 9901
2383 3648 5102 6895 8681 9933
2423 3748 5126 7044 8704
2516 3776 5317 7048 8716

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 453697
2nd Prize Rs.7000/- 14886
3rd Prize Rs.3500/-
13088 14619 39504 54302 73277
85785 89474 90527 97871 99374
4th Prize Rs.200/-
0597 2451 4561 4658 4713
5766 6328 6422 6634 8087
5th Prize Rs.100/-
1748 1869 2057 2173 3121
4828 5092 6473 7528 7617
6th Prize Rs.50/-
0005 1564 2794 4265 6046 7891
0050 1666 2837 4664 6175 7968
0246 1744 2841 4711 6198 7984
0330 1838 2848 4943 6335 8251
0760 1851 2860 4951 6625 8276
0769 1872 3173 4978 6666 8286
0813 1983 3247 4996 6724 8304
0903 2070 3250 5083 6830 8466
0946 2110 3268 5097 6851 8638
1238 2223 3347 5273 7060 8720
1277 2264 3358 5293 7426 8829
1296 2286 3579 5348 7467 9037
1340 2382 3619 5573 7546 9048
1350 2424 3695 5740 7570 9535
1457 2600 3988 5854 7613 9886
1533 2747 4037 5900 7776
1544 2759 4092 5911 7837

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 554185
2nd Prize Rs.7000/- 41337
3rd Prize Rs.3500/-
15843 18070 21312 32209 42009
46073 55111 84180 89310 91991
4th Prize Rs.200/-
0477 0737 1718 2754 3516
4349 6978 7059 7898 9488
5th Prize Rs.100/-
1237 1965 1993 2614 2918
3146 3390 5434 8661 8895
6th Prize Rs.50/-
0067 1115 2884 4182 5911 7764
0093 1210 3095 4207 5952 7857
0143 1219 3121 4325 6066 7919
0169 1356 3189 4428 6407 8002
0222 1388 3252 4463 6495 8036
0242 1576 3393 4523 6753 8118
0274 1640 3416 4647 6934 8227
0333 1701 3428 4811 6942 8278
0448 1875 3448 5150 7102 8340
0484 2010 3476 5169 7230 8355
0757 2023 3482 5258 7265 8543
0856 2084 3702 5270 7317 8601
0868 2134 3755 5403 7341 8702
0975 2234 3906 5674 7388 9330
1010 2318 4031 5777 7421 9441
1020 2615 4110 5780 7468
1053 2631 4151 5873 7682

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 843503
2nd Prize Rs.7000/- 54865
3rd Prize Rs.3500/-
19880 21289 32746 54236 65354
65651 76640 76967 87858 98741
4th Prize Rs.200/-
1455 1501 3418 4691 5849
5955 6801 7561 8116 9186
5th Prize Rs.100/-
0260 2322 3609 4798 6577
6968 8307 8335 9131 9974
6th Prize Rs.50/-
0049 1261 2340 4839 6988 8794
0056 1368 2354 4963 7165 8835
0097 1387 2411 5159 7235 8893
0117 1438 2721 5431 7300 8918
0326 1774 2828 5474 7398 8950
0558 1788 2853 5528 7543 8995
0617 1848 3154 5534 7852 9170
0667 1945 3388 5683 7910 9207
0677 1971 3538 5753 7965 9212
0681 1977 3837 5825 8101 9219
0837 2064 3871 5921 8347 9324
1006 2113 3945 5960 8380 9456
1025 2126 3987 6417 8474 9641
1036 2133 4004 6684 8481 9661
1072 2155 4331 6819 8511 9780
1237 2262 4457 6876 8664
1242 2284 4820 6919 8751

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 218731
2nd Prize Rs.7000/- 86878
3rd Prize Rs.3500/-
18160 29548 31354 42359 53271
53729 64157 64960 75504 86426
4th Prize Rs.200/-
1009 1886 5265 5685 5780
6559 6694 7755 8111 8672
5th Prize Rs.100/-
0334 0565 1001 5202 5933
6425 8603 8767 9931 9932
6th Prize Rs.50/-
0100 1207 3024 4347 5973 7866
0108 1514 3217 4470 6102 8385
0139 1615 3458 4710 6291 8430
0198 1672 3483 4768 6394 8612
0254 1883 3487 4834 6456 9069
0278 2237 3500 4849 6497 9120
0300 2341 3597 4870 6512 9207
0356 2350 3613 4909 6742 9251
0359 2490 3670 5090 6969 9322
0394 2517 3824 5123 6995 9361
0428 2659 3866 5222 7050 9417
0454 2755 3889 5279 7070 9468
0455 2873 3957 5350 7112 9606
0738 2881 4100 5352 7606 9672
0798 2935 4130 5435 7768 9920
0864 2976 4152 5779 7815
0883 2990 4304 5813 7848


## వారం - వర్జ్యం

తేది : 21-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పంచమి రా.2.30
రోహిణి ఉ.6.49, మృగశిర తె.5.51
వర్జ్యం : మ.12.12-1.44
దు.మ.12.24-1.11 (2)మ.2.44-3.31
శుభసమయం:ఉ.6.00-7.00,సా.3.40-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. అతిథుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**వృషభం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు. తొందరపాటు నిర్ణయాలు వద్దు.

**కర్కాటకం :** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా వుంటుంది.

**సింహం:** వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. ఎంత కష్టించినా ఫలితం ఉండదు.

**కన్య :** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి.

**తుల :** వాహనాల విషయాలలో మెలకువ ఉండండి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురైనా చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. కళా, రాజకీయరంగాలలో వారికి అనుకోని అవకాశాలు పొందుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సంతానం సాంకేతికావకాశాలు పొందుతారు.

**మీనం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ.264 కోట్ల సీనరేజ్ ఆదాయాన్ని వద్దనుకున్నాం: మంత్రి కొల్లు

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు సామాన్యులకు మరింత సౌకర్యంగా ఉండేందుకు సీనరేజ్ ద్వారా వచ్చే రూ.264 కోట్ల ఆదాయాన్ని కూడా వద్దనుకున్నట్లు ఎక్సైజ్ గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కేవలం ఆపరేషన్ చార్జీలు మాత్రమే తీసుకో నున్నట్టు వెల్లడించారు. గతంలో ఎడ్లబండితో మాత్రమే ఉచితంగా ఇసుక తీసుకెళ్లగలిగేవారని, ఇప్పుడు ట్రాక్టర్‌కు కూడా ఆ అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. కావాలంటే మాజీ ముఖ్యమంనరతి జగన్ స్వయంగా వచ్చి ట్రాక్టర్‌తో ఇసుకను తాడేపల్లి ప్యాలెస్‌కు తీసుకువెళ్లొచ్చన్నారు.



ఆయన పాలనలో ఇసుక, మద్యం ద్వారా విచ్చలవిడిగా రూ.వేల కోట్లు దోచుకుని నేడు దోపిడీ అంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. వైకాపా నేతలు ఇసుకలోనే రూ. వెయ్యి కోట్లు దోచుకున్నది. ఇసుక అక్రమ తవ్వ కాలపై జాతీయ హరిత ట్రైబ్యునల్ రూ.వంద కోట్ల జరిమానా విధించింది నిజం కాదా అని జగన్‌ను నిలదీశారు. శనివారం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. వైకాపా వాళ్ల నిర్వాకంతో 130 రీచ్‌లను సీజ్ చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చే నాటికి 35 లక్షల టన్నుల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం పెట్టి గ్రామ సచివాలయాల ద్వారా ఇసుక అంది స్తున్నాం. 8 జిల్లాల్లో డీసిలికేషన్ పాయింట్లు ప్రారంభించాం. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం విక్రయాలపై 856 కేసులు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించడంపై 930 కేసులు నమోదయినట్టు కొల్లు రవీంద్ర వివరించారు. ఆ ఐదేళ్లలో సుమారు 40 లక్షల మంది కల్తీ మద్యం కార ణంగా అనారోగ్యం పాలయ్యారని గుర్తుచేశారు. విశ్రాంత న్యాయమూర్తితో ఓ కమిటీ వేసి మద్యం ధరల్ని నిర్ణయిస్తామని కల్లుగీత కార్మికులకు కేటాయించిన 340 దుకాణాలకు త్వరలో దరఖాస్తులు ఆహ్వానిస్తామని మంత్రి చెప్పారు.

## క్లీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రం ముందడుగు

### ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024 కోసం పెట్టుబడి పారిశ్రామిక అభి వృద్ధితో పాటు దాదాపు 7.5 లక్షల నిరుద్యో గులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు ఈ పాలసీ దోహదపడుతుందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలపడే లక్ష్యం దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా దోహదపడేలా చేయడంతో పాటు రాబోయే 5 ఏళ్లలో దాదాపు రూ.67000 కోట్ల ఆదాయం సాధించే దిశగా ఐసీఈపాలసీ -2024 అమ లుకు ఏపీ విద్యుత్ సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కె.విజయానంద్ సూచించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీకి సంబంధించిన అంశాలు అమలుచేసే చర్యలపై ఏపీ జెన్కో ఎండీ, నెడ్ క్యాప్ అండ్ ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి డిస్కమ్‌ల సీఎండీలు పట్టన్ శెట్టి రవి, ఐ.పృధ్వీ తేజ్, కె.సంతోషరావు, సోలార్ పవర్ కార్పొరేషన్ ఎండి ఎం.కమలాకర్ బాబుతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్షించారు. ఇంధన ఉత్పాదక రంగంలో మంచి ఫలితాలు సాధించే దిశలో అధికారు లుండాలన్నారు.క్లీన్ ఎనర్జీ పాలసీ అనుగుణంగా కార్యచరణ ఉండాలన్నారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

### బద్వేల్ ఘటనపై జగన్

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బద్వేల్‌లో కాలేజీ విద్యార్థిని హత్యాచారం చేసిన ఘటనపై వైకాంగ్రెస్ ,అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ ఎక్స్‌వేదికగా స్పందించారు. రాష్ట్రం ప్రభుత్వ విధానాలతో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆడబిడ్డ లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబు? మహిళలకు బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇదేమి రాజ్యం? ప్రతిరోజూ ఏదో చోట హత్యా చారాలు హత్యలు, వేధింపులు సర్వసాధారణ మైపో యాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి, నిప్పుపెట్టి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సింది పోయి నిరంతరం



భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు అని ట్వీట్ చేశారు. దిశ చట్టాన్ని ,ఆ వ్యవస్థను చంద్ర బాబు ప్రభుత్వం నీరు కార్చిందన్నారు. నాలుగు నెలల ఎన్డీఏ పాలనలో అమానవీయ ఘటనలు అధికంగా చోటు చేసుకున్నాయన్నారు,శాంతి భద్రతలను కాపాడమంటే ఎదురుదాడి చేయడం తప్పించి, ఎన్డీఏ ప్రభుత్వం తమ అసమర్థతను అంగీకరిచడంగాని, బద్వేలు వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు,

## ఇప్పటికైనా మర్డర్ మిస్టరీ వీడేనా!

### మాజీ మంత్రి తనయుడే ప్రధాన సూత్రధారి?

### వాలంటీర్ హత్య కేసుపై మౌనం వీడని పోలీసులు

### వైసిపికి చెందిన మాజీ మంత్రి తనయుడే ప్రధాన నిందితుడు అంటూ సోషల్ మీడియాలో హల్చల్

### ఖండించని మాజీ మంత్రి వర్గం

### ధ్రువీకరించని పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 20, ప్రభాతవార్త:** కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఒక సంచలన వార్త హల్చల్ చేస్తుంది. వైసిపి హాయాంలో వాలంటీర్‌గా పనిచేసిన దుర్గా ప్రసాద్ అనే యువకుడి హత్య వెనుక మాజీ మంత్రి కొడుకే ప్రధాన సూత్రధారి, పాత్రధారి అంటూ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో సైతం ఒక వార్త చెక్కర్లు కొడుతుంది. అయితే రాష్ట్ర మంత్రి సుభాష్ ఇటీవల రాష్ట్ర డీజీపిని సైతం కలిసి పక్కన పడేసిన ఈ కేసును ఓపెన్ చేసి అసలు నిందితులను వీలైనంత త్వరగా పట్టు కోవాలంటూ డిజిపి ద్వారకా తిరుమల రావును మంత్రి సుభాష్ కోరారు. మరొక ప్రక్క దళిత సంఘాలు కూడా ఈ కేసులో అసలు నిందితులను పట్టుకోవాలని ధర్నాలు, వినతి పత్రాలు కూడా అందించిన నేపథ్యంలో డిజిపి ఆదేశాల మేరకు వెంటనే విచారణ ప్రారంభిం చారు. కొత్తపేట డిఎస్పి గోవిందరావును విచా రణాధికారిగా నియమించారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు దుర్గా ప్రసాద్‌కు సన్నిహిత స్నేహితుడిగా ఉన్న ధర్మేష్‌ను పోలీసులు అరెస్టు చేసి గట్టి గా విచారించగా మాజీ మంత్రి తన యుడు శ్రీకాంత్ ఆదేశాల మేరకే ఆయన మిత్రుడు ధర్మేష్ దుర్గా ప్రసాద్‌ను తీసుకెళ్లి కోటిపల్లి వద్ద కొంతమంది యువ కులకు అప్పగించినట్లు విచారణలో తేలింది. దాదాపు రెండున్నరేళ్ళ పాటు రాజకీయ ఒత్తిళ్ళ మేరకు పోలీసులు ఈ కేసు విచారణను పక్కన పెట్టి నప్పటికీ మంత్రి సుభాష్ చొరవతో కేసు కొలిక్కివచ్చినట్లు పబ్లిక్ టాక్. అయితే ధర్మేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అతని కుటుంబ సభ్యులు హైకోరు ్టను ఆశ్రయించి హెబియస్ కార్పస్ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. దీంతో ధర్మేష్‌ను శుక్రవారం అర్థరాత్రి తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా అతనికి మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. 2022 జూన్ 6వ తేదీన జరిగిన అయినవిల్లికి చెందిన వాలంటీర్ దుర్గా ప్రసాద్ హత్య ఉదంతంకు ఒకటి, రెండు రోజుల్లోనే పులుస్టాప్ పడనుంది. ఈ కేసులో కొంతమంది నిందితులు పరారీలో ఉండటం వలనే పోలీసులు ఈ కేసుకు సం బంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలియ వస్తుంది.



మృతుడు దుర్గాప్రసాద్(ఫైల్)



నిందితుడు ధర్మేష్‌తో మాజీ మంత్రి తనయుడు శ్రీకాంత్

## స్వచ్ఛతాహి సేవపై అవగాహన పెరగాలి: సినీనటుడు సుధీర్‌బాబు

### విజయవాడలో ఆదాయపు పన్ను శాఖ ఆధ్వరంలో వాక్‌థాన్

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛతా హీ సేవ అనేది కేవలం వాక్ థాన్‌తో ముగిసిపోకుండా మనందరి నిత్య జీవితంలో ఒక భాగంగా కొనసాగాలని సినీ హీరో సుధీర్ బాబు పిలుపునిచ్చారు. ఆదాయ పన్ను శాఖ స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఆదివారం నిర్వహించిన వాక్‌థాన్ ర్యాలీనీ ముఖ్య అతిథిగా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మరియు సినీ హీరో సుధీర్‌బాబు పాల్గొన్నారు. నగరాలను,పల్లెలను స్వచ్ఛంగా ఉంచుతామని ఆదాయపు పన్ను శాఖ అధికారులు,క్రీడాకారులతో కలిసి ప్రతిన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ యవాడలో విద్యార్థులతో వాక్‌థాన్ పాల్గొనటం సంతోషంగా ఉందని వీళ్లందర్నీ చూస్తుంటే ఎంతో ఎనర్జిటిక్ గా కూడా ఉందని తెలిపారు. మంచి ఉద్దేశ్యం కోసం మనందరం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఒకడుగు ముందుకు వేసి మన ఇంటితోపాటు పరిస రాలను చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతా హీ సేవ గురించి




స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో వాక్‌థాన్ ప్రారంభంలో ప్రతిన చేస్తున్న సిని నటుడు సుధీర్‌కుమార్,ఆదాయపు పన్ను శాఖ అధికారులు

మన చుట్టుపక్కలవారికి ఫ్యామిలీ మెంబర్స్ కి ఫ్రెండ్స్‌కి తెలిసిన వారికి తెలియజెప్పాలన్నారు. నేను పుట్టి పెరిగింది. విజయవాడలోనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడ వీధులు అప్పటికి ఇప్పటికి చూస్తే ఇప్పుడు చాలా క్లీన్‌గా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం చాలా సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు ఆదాయపు పన్ను శాఖ అద నపు కమిషనర్ సుప్రియ, విజయవాడ ఆదా యపు పన్నుశాఖ జాయింట్ కమిషనర్ అభి నయ, ఎన్,ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయ్ బాబు,ఆదాయపు పన్నుశాఖ అధికారులు శ్యామలాదేవి, ఈశ్వర రావు రామ్‌ప్రసాద్ , రాఘవులు,విపిఐబి డీసీ రాజేంద్ర చౌదరి విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ విద్యార్థులు,ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 33వ ఆవిర్భావ వేడుకలు



స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 33వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా క్రీడాపోటీల ప్రారంభ దృశ్యం

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ అధినేత డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఐజి. బి.వెంకటరామిరెడ్డి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆదివారం ఎపిఎస్‌పిఎఫ్ స్పోర్ట్స్ మీట్ 2024ను ఘనంగా ప్రారం భించారు. ఈ వేడుకలు అక్టోబరు 20 నుండి 23 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నాయి. మొదటి మూడు రోజులు 202 మంది సిబ్బందికీ క్రీడలు ఆటలు ౹ క్రికెట్, వాలీబాల్ బ్యాడ్మింటన్, 100 మీటర్ల , 400 మీటర్లు మరియు 5000 మీటర్ల పరుగు పం దాలు నిర్వహించబడి. చివరి రోజున ముగింపు కార్యక్రమంలో విజేతలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత , హోం ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, ఐపిఎస్ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్స్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ వార్ల చేతుల మీదుగా బహుమతుల ప్రధాన కార్యక్రమం జరగ నుంది.

ఈ కార్యక్రమంకు విజయవాడ జోన్ కమాండెంట్ ఎం.శంకర్రావు అసిస్టెంట్ కమాం డెంట్లు కె. కృష్ణమూర్తి బి.శ్రీనివా సరావు, పి. వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు, టి.కృష్ణమాచారి, కె.శ్రీనివాసులు మరియు టి.కామేశ్వరరావు తది తరులు హాజరయ్యారు. అలాగే ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

## ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో రోడ్డు ప్రమాదం

# తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి



హైవేపై ప్రమాద దృశ్యం

**జగ్గయ్యపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1వ తేదీన సంభవించిన భారీ వర్షాలతో కూలిపోయిన హైవే బ్రిడ్జి వద్ద ఆదివారం రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంతో తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా, భర్త, రెండో కుమార్డు తీవ్ర గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. పాలేటిపై బ్రిడ్జి కొంతభాగం కూలిపోయి 50 రోజులవుతున్నా సంబంధిత హైవే నిర్మాణ అథార్టీ బ్రిడ్జి మరమ్మతులను పూర్తిచేయటంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా వారంలో రెండు, మూడు రోడ్డు ప్రమాదాలు ఇక్కడ సంభవిస్తున్నాయి. శనివారం రాత్రి, నాలుగు రోజుల క్రితం కూడా ఇదే ప్రాంతంలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు టూ వీలర్ ్స దారులు దుర్మరణం చెందారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని గరికపాడు పాలేటి బ్రిడ్జి వద్ద ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర సరిహద్దులో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్-65) ఈప్రమాదం జరిగింది. కారులో విజయవాడ నుండి హైదరాబాద్‌కు ప్రయా ణిస్తున ్న ఒక కుటుంబం ఎదురుగా వస్తున్న మరోక కారును ఢీకొనటంతో ఇరువురు మృతి చెందారు. విజయవాడకు చెందిన నర్ల నాగలక్ష్మి (57), ఆమె కుమారుడు నర్ల శ్రీకాంత్ (32) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నాగలక్ష్మి భర్త, రెండో కుమారుడికి తీవ్రగాయాలు కాగా ప్రథమ చికిత్స అనంతరం విజయవాడ జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గుల్లగుల్ల అయిన కారు బ్రిడ్జిపైకి ఎక్కిందంటే ప్రమాద తీవ్రత ఎంతగా ఉందో అర్థం అవు తుంది. చిల్లకల్లు సమీపంలో టోల్‌గేట్ నిర్వహి స్తున్న జిఎంఆర్ సంస్థ హైవేపై రోడ్డు మరమ్మ తులు నిర్వహించటంలో చేస్తున్న నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత నెలలో సంభవిం చిన వరదల కారణంగా పాలేటిపై గల రెండు బ్రిడ్జిలలో ఒకటి దెబ్బతినటంతో ఈబ్రిడ్జిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఉన్న ఒకే బ్రిడ్జిపై వాహనాలు ఎదురెదురుగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే జగ్గయ్య పేట పట్టణ శివారులోని ఫుడ్‌ప్లాజా వద్ద రోడ్డు క్రాసింగ్ అత్యంత ప్రమాద కేంద్రంగా మారింది. తరచుగా ఇక్కడ కూడా ప్రమాదాలు జరుగుతూ వాహనదారులు ప్రాణా లు కోల్పోతున్నారు. ఇక్కడ రోడ్ క్రాసింగ్‌ను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు. కాగా గరి కపాడు వద్ద జరిగిన ప్రమాదంపై చిల్లకల్లు పో లీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల సమాచారం

## ఎంఎల్‌సి సిఫార్సులేఖతో విఐపి బ్రేక్ వ్యాపారం

### ఆరు టిక్కెట్లకు రూ.65వేలు వసూలు: విజిలెన్స్‌కు ఫిర్యాదుతో వెలుగులోకి

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఓ ఎంఎల్‌సి సిఫార్సులేఖపై విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లుపొంది,పదిరెట్లు అధిక ధరకు విక్ర యించిన పిఆర్‌ఒపై భక్తులు తిరుమల విజి లెన్స్‌వింగ్‌కు ఫిర్యాదు చేశారు. భక్తులే స్వయం గా ఫిర్యాదుతో పిఆర్‌ఒ దళారీ వ్యాపారం వెలు గుచూసింది. కడపజిల్లాకు చెందిన ఎంఎల్‌సి జకియాఖానం పేరుతో తిరుమలలో పిఆర్‌ఒగా చలామణి అవుతున్న కృష్ణతేజ బెంగళూరుకు చెందిన సాయికుమార్ విఐపి బ్రేక్ దర్శనాలకు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో లేఖను సమర్పించాడు. ఆ లేఖపై 6మందికి విఐపి బ్రేక్ దర్శనాలు జారీ అయ్యాయి. ఈ టిక్కెట్లను భక్తులైన సాయికుమార్‌కు కృష్ణతేజ 65వేల రూపాయలకు విక్రయించాడు. ఆదివా రం ఉదయం భక్తులు వైకుంఠమ్ క్యూకాం ప్లెక్స్‌లో దర్శనానికి వెళ్ళే సమయంలో విఐపి బ్రేక్ అధిక ధరలకు కొనుగోలుచేసిన విషయాన్ని విజిలెన్స్‌వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై భక్తుల నుండి ఫిర్యాదు స్వీకరించి విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్లను విక్రయించిన కేసులో ఏ1గా చంద్రశేఖర్, ఏ2గా ఎంఎల్‌సి జకియా ఖానం, ఏ3గా పిఆర్‌ఒ కృష్ణతేజపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుమల 1టౌన్ పోలీ సులు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ చేపట్టేందుకు ఉన్నతాధికారులకు తెలిపారు. ఎంఎల్‌సి సిఫార్సులేఖ బ్లాక్‌లో టిక్కెట్లు పట్టు




బడటంతో ఏకంగా తనకు పిఆర్‌ఒ కృష్ణతేజ తెలియదని, చంద్రశేఖర్ కూడా ఎవరో తెలియ దని ఎంఎల్‌సి వివరణ ఇచ్చారు. ఇదంతా తనపై కుట్రతోనే వైసిపికి చెందిన నాయకులు ఇలా చేశారని కూడా ఆవేదన చెందారు.

**నాలుగేళ్లలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు:** కడపజిల్లాకు చెందిన ఎంఎల్‌సిగా తాను టిడిఎ లో చేరుతున్నానని, ఈ కారణంతోనే వైసిపి నేతలు తనపై కుట్రపన్నారని ఎంఎల్‌సి ఖానం తెలిపారు. గత నాలుగేళ్ళలో తన సిఫార్సు లేఖ లు ఎప్పుడూ కూడా డబ్బులకు ఇచ్చిన విషయం లేదన్నారు. నిజాయితీగా ఉండేవారికి వైసిపిలో గౌరవం లేదని అన్నారు. అసలు మైనార్టీ మహి ళలకు వైసిపిలో తగిన గౌరవం ఇవ్వడంలేదని ఆవేదన చెందారు. మా పిఆర్‌ఒ సెలవులో వెళ్ళా డని, ఆ లేఖను కూడా ఎవరు, ఎవరికి ఇచ్చారో తెలియదని ఎంఎల్‌సి జకియా వెల్లడించారు.



## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ నామవరపు రాజేశ్వరరావు, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సుధీర్‌కుమార్, సిసిఎప్ చిరంజీవిచౌదరి, మాజీకేంద్రమంత్రి పల్లంరాజు తదితరులు కటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొ న్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం



చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో ప్రమాదం: తమిళనాడు భక్తులకు గాయాలు



**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగుతున్న వాహనం అదుపుతప్పి మొదటిఘాట్‌లో 15వ మలుపువద్ద డివైడర్‌ను ఢీ కొంది. ఆది వారం ఉదయం జరిగిన ఈ సంఘట నలో తమిళనాడు తిరువవళ్ళూరుకు చెందిన నలుగురు భక్తులు స్వల్పగాయా లకు గురయ్యారు. వాహనాన్ని మలుపు వద్ద తిప్పుతుండగా అదుపుతప్పి రెయి లింగ్‌ను ఢీ కొనడంతో ప్రమాదం జరి గింది. ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్క డకు చేరుకుని వాహనాన్ని తొలగించడంతో వాహనాలు కదిలాయి.

## తిరుమలలో భక్తుడు ఆత్మహత్య

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఓ భక్తుడు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన ఆదివారం ఉదయం తిరుమలలోని కర్ణాటక భవన సముదాయంలో నూతనంగా నిర్మితమవుతున్న కల్యాణమండపం పై అంతస్థులో చోటుచేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న భక్తుడు (50-55) గుండుగీయించుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చీరతో ఉరిపోసుకున్నాడు. కుటుంబ కారణాలుగానీ, ఆర్థిక సమస్యలతో ఈ అఘాయిత్యానికిపాల్పడివుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నరు. తెలుపురంగు చొక్కా, చేతికి డిజిటల్‌వాచ్, ఎడమచేతికి మోచేయిపై భుజం క్రింద నలుపు, ఎరుపు రంగు వినాయకుని పచ్చ బొట్టు, కుడిచేతిపై హనుమంతుని పచ్చబొట్టు, ఓం అని రాసి ఉంది. బంగారురంగు ఉంగరం



ధరించివున్నాడు. మృతుని వివరాలు లేకపోవడంతో తిరుమల 1టౌన్ పోలీసులు మృతదేహాన్ని అశ్వనీకి తరలించారు. ఈ మృతుని వివరాలు తెలిసిన వారు తిరుమల 1టౌన్ పోలీసులను 0877-2289027 నంబర్‌కుగానీ, 9440796749,9440796771,9966812 223 నంబర్లకు వివరాలు తెలియజేసి, సంప్రదించాలని కోరారు.

## నరసన్నపేట హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

# ఇరువురు దుర్మరణం



**నరసన్నపేట (శ్రీకాకుళం జిల్లా) అక్టోబరు 20 ప్రభాతవార్త:** నరసన్నపేట మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పోలాకి మండలం జిల్లేడువలస గ్రామానికి చెందిన నక్క రామారావు (45), తియ్యల భవ్యశ్రీ (16)లకు వెనుక నుంచి వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఇరువురు మరణించారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు.

## జనవరి 5న హైందవ శంఖారావం సభ

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు హిందువుల మనో భావాలు, సమస్యలు అర్థం చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్తు కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేంద్ర జైన్ అన్నారు.హిందువుల ఆచార వ్యవహారాలను కించపరిచే చర్యలను అరికట్టాలన్నారు.వచ్చే జనవరి 5న విజయవాడలో హైందవ శంఖా రావం పేరుతో బహిరంగ సభ నిర్వహిం చను న్నట్లు తెలిపారు. విజయవాడలో విడుదల చేసి న పత్రికా ప్రకటనలో తిరుమల లడ్డూ త యారీలో కల్తీ నెయ్యి వ్యవహారం హిందువుల మనోభావాలు దెబ్బతీసిందన్నారు. భక్తుల విశ్వాసాలు, మనోభావాలే కాకుండా దేవాల యాల వ్యవస్థ పెను ప్రమాదంలో పడింది. అందుకే హైందవ శంఖారావం నిర్వహిస్తున్నాం. ఆలయాల్లో భక్తులు సమర్పించే ముడుపులు అధికారులు, పాలక మండళ్ళ ద్వారా దుర్వి నియోగం అవుతున్నాయన్న వార్తలు కలవరానికి గురిచేస్తున్నాయి.

తితిదేతో సహా ఇతర దేవాల యాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించాలి. ఇందుకు దేశవ్యా ప్తంగా ఉద్యమం ప్రారంభించబోతున్నాం అని తెలిపారు.

వార్త

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారట.

-ట్రోయ్‌గార్డెన్

## ముగింపు లేదా?

ఇజ్రాయిల్‌పై దాడిచేసిన ఏడాది కాలంలోనే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా భావిస్తున్న హమాస్‌ను తుదముట్టించేందుకు ఇజ్రాయిల్ దృఢ సంకల్పంతో ఉన్న సంగతి తెలిసిందే. గాజాస్ట్రిప్‌తో మొదలైన యుద్ధకాండ హమాస్‌ను అంతమొందించేంత వరకూ కొనసాగుతున్న ఈ తరుణంలో ప్రస్తుతంహమాస్ కొత్త చీఫ్ ఎవరన్న ఉత్కంఠ పెరిగిపోయింది. రేసులో ఐదారుగురు ఉన్నప్పటికీ అసలు ఈ హమాస్‌పై ఇజ్రాయెల్‌కు ఎందుకింత కక్ష. ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిందెందుకన్న ఆలోచనలు కలిగిన వారికి సుదీర్ఘ చరిత్రలే ముందు అధ్యయనం చేయాలి. ఇజ్రాయెల్ పొరుగుననే ఉన్న లెబనాన్, అటుగా ఉన్న గాజాస్ట్రిప్ పాలస్తీనా వంటి వాటితో ఇజ్రాయెల్‌కు సుదీర్ఘకాలంగా పోరు కొనసాగుతూనే ఉంది. ఈ భూభాగాలు మావంటే మావని ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్న తరుణంలో లెబనాన్ సరిహద్దులను స్థావరంగా చేసుకుని హమాస్ సంస్థ ఆవిర్భవించింది. అప్పటినుంచి పాలస్తీనా, సిరియాలకు మద్దతుగా కార్యకలాపాలు కొనసాగిస్తూవస్తోంది. అయితే ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు హమాస్ సేన కకావికలమైంది. ఉగ్రవాదంతో అభివృద్ధి శూన్యమనితరచూ శాంతివచనాలు పలుకుతున్న దేశాలుసైతం ఇప్పుడు ఇజ్రాయెల్ హమాస్ మధ్యజరుగుతున్న పోరును నిలిపే చర్యలు చేపట్టే సాహసం చేయడంలేదు. ఇక ఇజ్రాయెల్‌ను చూస్తుంటే తమను కాదని ఏసంస్థకూడా బతికి బట్టకట్ట లేదన్న భావనను కలిగించేలక్ష్యం ఆదేశ పాలకుల్లో కనిపిస్తోంది. ఇక హమాస్, అటుహెజ్‌బొల్లా అధినేతలను అంతం చేసిన తర్వాతకూడా యుద్ధవిరమణకు ఆంక్షలు, షరతులు విధిస్తున్న ఇజ్రాయెల్‌కు ప్రపంచ దేశాలు కూడానచ్చచెప్పే ప్రయత్నాలు చేయడంలేదు. హమాస్ అధినేత హతం కావడం ప్రపంచానికి ఎంతో శుభసూచకమని వల్లెవేసిన అగ్రరాజ్యాలుసైతం ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న మారణ కాండను నిలిపివేయాలని సర్దుబాటు చేసే ప్రయత్నాలు చేయడంలేదు. ఇక ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న దేశాల్లో ప్రధానంగా అమెరికా ఉందన్నసంగతి జగమెరిగినసత్యం. హమాస్ చెరలోఉన్న తమ బందీలను విడుదల చేయాలన్నది ఇజ్రాయెల్ ప్రధానషరతు. అంతేకాకుండా అదనంగా ఆయుధాలు వీడి తమకు లొంగిపోతే జనజీవనంలో కలిసేందుకు క్షమాభిక్ష ప్రసాదిస్తామని ఇజ్రాయెల్ పాలకులు ప్రకటిస్తే హమాస్ మాత్రం యుద్ధాన్ని ఇజ్రాయెల్ నిలిపివేసేంతవరకూ తాము బందీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, అలాకాదని హమాస్‌పై ప్రతీకార దాడులకు పాల్పడితే బందీలపరంగా విపరీత పరిణామాలు తప్పవనిఅటు హమాస్ కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈక్రమంలో ఇప్పుడు హమాస్‌వద్ద 23దేశాలకు చెందిన ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్న వ్యక్తులు బందీలుగా ఉన్నారు. వీరిని రక్షణ కవచంగా ఉపయోగించుకుని హమాస్ తన దాడులు కొనసాగిస్తోందని ఇజ్రాయెల్ వాదన. అంతేకాకుండా బందీలను విడుదల చేయకుంటే వెంటాడి మరీవేటాడుతామని ఇజ్రాయెల్ ప్రధాని తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేసినాహమాస్ తొణకడం, బెణకడం లేదు. అదేస్థాయిలో హెచ్చరికలు చేసింది. గాజా నుంచి సైనికదళాలను ఉపసంహరించుకోవాలని, కాల్పులను నిలిపివేసి వెనక్కి వెళ్లినపక్షంలో మాత్రమే తాము బందీలను విడుదలచేస్తామని, లేనిపక్షంలో ఇజ్రాయిల్ తీవ్రపరిణా మాలు ఎదుర్కొనక తప్పదనే హమాస్ చీఫ్‌రేసులో ఉన్న ఖలీల్‌అల్ హయ్యా హెచ్చరించాడు. తమ అధినేత వీరమరణం పొందారని, శత్రుమూకలకు సైతం వెరవకుండా తుదిశ్వాసవరకూపోరాడుతూనే నిలిచాడని, ఆయన మరణం వృధాగా పోనీయబోమని గాజాకు న్యాయం జరిగేంతవరకూ తమ పోరాటం ఆగే ప్రసక్తిలేదంటూ స్పష్టం చేయడంతో ఇక ఇరువైపులా నరమేధం మళ్లీ మొదలవుతుందన్న ఆందోళనలు పెరిగాయి. మరోవైపు ఇజ్రాయెల్‌కూడా గాజాస్ట్రిప్‌లో పౌరులుఖాళీచేసి వెళ్లిపోవాలని లేదంటే తమకు బలికావాల్సి వస్తుందని హెచ్చరికలు పంపిస్తోంది. ఈకారణంగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ వాసులుతమకు సానుకూలమయ్యే దేశాలు ప్రాంతాలకు వలసలు పోతున్నారు. ఇక ఈ సమస్యకు ముగింపు ఎప్పుడుఎవరు మధ్యవర్తిత్వం చేస్తారు? ఈ నరమేధం ఇలా కొనసాగాల్సిందేనా? అన్న ప్రశ్నలకు జవాబుల్లేవు. మద్దతు, వత్తాసు పలుకుతున్న దేశాలు కూడా ఇప్పుడు ఈ యుద్ధకాండపై మౌనంతో ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయి. ఫలితంగా యథేచ్ఛగా మారణకాండ కొనసాగుతోంది. ముందు బందీల విడుదలకు తోడుకాల్పులవిరమణకు కూడా ఐక్యరాజ్యసమితి ముందడుగు వేయాలి. ఇజ్రాయెల్ సమితి జోక్యాన్ని వ్యతిరేకిస్తున్నా అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు ముందుకురావాలి. బెదిరించో బతిమాలో, నయాన్నో భయాన్నో ఇటు ఇజ్రాయెల్‌తోపాటు హమాస్‌ను కూడా దారికి తీసుకురావాల్సిన గురుతర బాధ్యతలు తీసుకోవాలి. అదేవిధంగా అమెరికా ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యర్థిగా నిలిచే రష్యాకూడా ఇప్పుడు గాజాస్ట్రిప్ దమన కాండపరంగా జోక్యం చేసుకోవాలి. కాల్పుల విరమణ జరగాలి. బందీలు క్షేమంగా విడుదలకావాలి. ఆదిశగా ప్రయత్నాలు జరగకపోతే మళ్లీ మనం మరో ప్రపంచయుద్ధం తరహాపరిస్థితులను ఎదుర్కొనక తప్పదని ప్రపంచదేశాలు గుర్తించకపోతే భవిష్యత్తు మొత్తం యుద్ధోన్మాదంతో నిండిపోయే ప్రమాదం ఉంది. ఇరుగుపొరుగు దేశాలు సైతం నిత్యం భయంనీడన అభద్రతా వాతావరణంలో కొనసాగే విపత్కర పరిస్థితులు దాపురిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇప్పటికే అటు లెబనాన్, ఇటు పాలస్తీనా గాజాస్ట్రిప్‌వంటి ప్రాంతాలు మరుభూములుగా మారిపోయాయి. జనజీవ నానికి ఎంతమాత్రం అనువుగా లేవు. కుప్పకూలిన శిథిలాలే ఎటుచూసినా వెక్కిరిస్తున్నాయి. శాంతి చర్చలకంటే ముందు యుద్ధవిరమణ అత్యంత ముఖ్యం అన్నదిపెద్దన్న పాత్రపోషించే దేశాలు కీలక భూమిక పోషించాల్సిన బాధ్యతను గుర్తుచేస్తున్నాయి.

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



ఎమర్సన్

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.



మహాత్మాగాంధీ

## పోలీసులకు నిజమైన నివాళి లభించాలి

**ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ఏ రోజుకారోజు శత్రువులు, మిత్రులు మారుతుంటారు. నిజానికి పోలీసులకు ప్రజలు శత్రువులు కానేకారు. అసాంఘిక శక్తులు, నేరస్తులు ప్రజలలోంచి వస్తారు కాబట్టి వారిని నియంత్రించడానికే పోలీసులని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తమ్ముడు తన వాడైనా ధర్మం తప్పని రీతిలో పోలీసులు వ్యవహరించిననాడు ప్రజలకు హితుడుగా, బంధువుగా ఒక్కొక్కప్పుడు మార్గదర్శిగా కూడా ఉండగలడు. ఆ రోజు రావాలని పౌరులు ఆశించడంలో తప్పులేదు. పోలీ సులు ఒక్క రోజు విధి నిర్వహణకు హాజరుకాకుంటే జన జీవనం అస్తవ్యస్తం అవుతుంది. పోలీసులు అందుకోసమే క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసుల విలువను అందుకే గుర్తించ తప్పదు. అమరులైన పోలీసుల విలువ, త్యాగం ప్రజలు గుర్తించాలంటే యూనిఫాంలో ఉన్న పౌరుడిగా నిరంతరం ఉండాలి.**



రావులపాటి సీతారాంరావు

బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొందిన తర్వాత దేశంలోని దాదాపు అన్ని వ్యవస్థలనుమన దేశ అవసరాలకు అనుగుణంగా ప్రక్షాళించుకున్నాం కాని ఎందుకనో పోలీసు వ్యవస్థ మూలాల్లోకి వెళ్లి మార్పులను చేర్పులను అనుకున్న రీతిలో చేసుకోలేకపోయాం. రక్షణ, నేర పరిశోధన, శాంతిభద్రతల అవశ్యకత ప్రజలకు అవసరం అని అందరికీ తెలుసు. మన రాజ్యాంగం కూడా పోలీసు ఎంత అవసరమో పరిగణనలోకి తీసుకోబట్టే చట్టాలను అమలుచేసే బాధ్యత పోలీసులకు అప్పచెప్పింది. రాజ్యాంగం గుర్తించింది కానీ కాలక్రమేణా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలద్వారా ఏర్పడిన ప్రభుత్వాలు మొక్కుబడి సంస్కరణలు తలపెట్టాయి. కానీ వాటిల్లో కొన్నిటినైనా మనసు పెట్టి అమలు చేసిన దాఖలాలు లేవు. కారణం ఎవరు, ఏ తప్పిదం చేసినా ప్రభుత్వాలకు పూర్వకాలం రాజదర్బారులోని ఒక దెబ్బల అబ్బాయివలె ఈ దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో పోలీసు వ్యవస్థ 'దెబ్బల అబ్బాయి'గా పనికి వస్తున్నదా అన్న చిన్నపాటి శంక మేధావులకు కలుగుతున్నది. ఆ విధంగా ఊహించడం కూడా పొరపాటే కానీ పోలీసులు కాలానుగుణంగా ఎందుకు ప్రజలకు దగ్గరకాలేక పోతున్నారు అన్న విమర్శ వెలికి వచ్చినప్పుడల్లా పదవుల్లో లేని రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్న పాలకులను వీరే అన్నట్లుగా వేలెత్తి చూపుతారు. అధికారంలోని పాలకులు మాత్రం పోలీసుల మీద ఈగవాలనీయకుండా ప్రతిపక్షాల గడుసుతనాన్ని తప్పుపట్టడం పరిపాటిగా మారింది. అక్టోబరు 21 నాడు ప్రతి సంవత్సరం అమర పోలీసు సంస్మరణ దినం పాటిస్తూ నివాళులు పోలీసు వారు విధాయకంగా అర్పిస్తున్నారు కానీ ప్రజల మాన, ప్రాణాలను రక్షించే పోలీసుల్లో త్యాగం చేసిన వారిని గుర్తించి, హృదయపూర్వక నివాళులు ప్రజలు మొక్కుబడిగా అర్పిస్తున్నారేమో అన్న భావన ఎక్కువ మందిలో కలుగుతున్నది. దానికి కారణం పోలీసులా? ప్రజలా? ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలా? అన్న ప్రశ్నలకు 'అందరూ' అనే జవాబు వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేనేలేదు. పోలీసులు చట్టాలకు బద్దులు! చట్టాలను అమలు చేయడానికి బాధ్యులు. నేరస్తులు ఎవరైనా సరే పోలీసులు వారికి సేకరించిన సాక్ష్యాల ద్వారా శిక్షపడేట్లు న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టే బృహత్తరమైన బాధ్యతను అనేక కారణాల వల్ల నిర్వర్తించలేకపోతున్నారనే మాట ప్రజలలో గాఢంగా నాటుకొనిపోయింది. అందువల్ల ప్రజలు పైపై నివాళులే అమర పోలీసులకు అర్పిస్తున్నారేమో అన్న చర్చకూడా ఉంది. పాలకులు దురదృష్టవశాత్తు పోలీసులను అంగరక్షకులుగా, వారు చెప్పింది చేసే వారిగా కొండొకచో చట్టాలను అతిక్రమించి తమకు సహాయపడేవారిగా ప్రభుత్వంలో ఉన్నంత కాలం చూడటానికి అలవాటు పడ్డారు! అందుకనే పాలనలో ఉన్ననాళ్లు అడుగులకు మడుగులొత్తే విధంగాఉంటేనే బాగు అన్నరీతిలోవ్యవహరిస్తున్నారు. పోను పోను కాలక్రమేణా పొరపాటును అలవాటుగా పోలీసులలో కొంత మంది మార్చుకుండటం వల్ల ఈ విమర్శలకు తావిస్తున్నారు. తప్పని తెలిసిన చాలామంది పోలీసులు సరిదిద్దలేని నిస్సహాయ స్థితిలోకి నెట్టబడుతున్నారు. ఇది పాలకులకు



సౌకర్యంగానే ఉండటంతో పోలీసు సంస్కరణలను అటకెక్కించారు. చట్టాలను పాటించే ప్రజలకు పోలీసులతో సంబంధ బాంధవ్యాలు పెద్దగా ఉండవు. కానీ పోలీసుల రక్షణ వారికి నిరంతరం అవసరం. నేరాలు జరిగినప్పుడు, శాంతి భద్రతల పరిస్థితులు ఏర్పడినప్పుడు మత కల్లోలాలు చెలరేగినప్పుడు, మూకలు ఏదో కారణం వల్ల దాడులు చేస్తున్నప్పుడు ప్రజలకు పోలీసుల అవసరం, రక్షణ కచ్చితంగా ఉంటుంది. నిజానికి ప్రజలు ఒక్కొక్కప్పుడు శాంతి సంఘాలుగా ఏర్పడి, పోలీసులకు అలాంటి మతకల్లోలాను, దాడులను అణిచేందుకు సహాయసహకారాలు అందిస్తూనే ఉంటారు. కొన్ని సార్లు ట్రాఫిక్ నియంత్రణలో కూడా వలంటీర్లుగా ఏర్పడి స్వచ్ఛందంగా సహకారం అందించడం చూస్తూనే ఉంటాం. అయితే పౌరులు ముఖ్యంగా ఏదో పని మీద, తమ అవసరం మేరకు పోలీసుల సహాయం కోసం వెళ్లినప్పుడు సరిగా గౌరవాన్ని ఇవ్వరని చట్టాలను గౌరవించే పౌరులనూ, చట్టాలను ఉల్లంఘించే వారికంటే తక్కువగా ఈసడింపు ధోరణితో చూస్తారని అనవసర ఆర్భాటాన్ని ప్రదర్శిస్తూ భయంకలిగించే రీతిలో వ్యవహరిస్తారని కొన్ని విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు అలాంటి ఆరోపణలు చాలా వరకు తగ్గాయి. అయినా ఈ అపప్రదను ప్రజల ఆలోచనల నుంచి తొలగించాల్సిన బాధ్యత కచ్చితంగా పోలీసు వ్యవస్థ మీద ఉంది. ప్రజలలో అయిదు శాతం కంటే ఎక్కువగా పోలీసు అవసరం ఎక్కువ మందికి ఉండనే ఉండదు. పండగలకూ, పబ్బాలకూ, క్రికెట్ మ్యాచ్‌లకూ, అలాంటి వాటికే పోలీసులను ప్రజలు దగ్గర్నుంచి చూస్తారు. వారిసహాయాన్ని అర్థిస్తారు. అలాంటి సందర్భాలలో ప్రజలకు స్నేహితులుగా పోలీసులు వ్యవహరిస్తే ప్రజలు నెత్తిమీద పెట్టుకుంటారు. ఈ మధ్యకాలంలో పోలీసులు స్నేహభావంతో ప్రజలతో వ్యవహరించాలని తాపత్రయపడటమేకాదు ఫ్రెండ్లీ పోలీసు నినాదంతో వారికి దగ్గరకావాలని ప్రయత్నిస్తున్నారు. మైత్రీ ప్రజా పోలీసు, కమ్యూనిటీ పోలీసింగ్ లాంటి ఎక్స్‌పరిమెంట్స్‌తో తమవంతు కృషి పోలీసులు చేస్తున్నారు. ప్రజలు వారిభావాలను సరైన రీతిలో అర్థం చేసుకొని తమలోంచి వచ్చిన వారే అనే సద్భావనతో దగ్గరవుతే నిజమైన స్నేహం ఏర్పడుతుంది? పోలీసులకు కావల్సింది నైతిక స్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవప్రదమైన జీతభత్యాలు, మార్పుకు అనుగుణంగా శిక్షణ, మానవత్వం కోల్పోని పనితీరు, వారి కనీస సౌకర్యాల పట్ల పాలకుల శ్రద్ధ, ఆరోగ్య రక్షణలాంటివి చాలు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పరిస్థితులు మెరుగవుతున్నాయి కానీ పోలీసుల పట్ల, ఇతర దేశాలలోని ప్రభుత్వాలు చూపించే ఆదరణ, కొరవడుతున్నట్లు పోల్చి చూస్తే ఎవరికైనా అవగతమవుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు, సెక్యూరిటీ గార్డులాంటి దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ అవసరం దేశ సరిహద్దుల అవతల! సరిహద్దుల లోపల పోలీసుల అవసరం ఉంది. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ఏ రోజుకారోజు శత్రువులు, మిత్రులు మారుతుంటారు. నిజానికి పోలీసులకు ప్రజలు శత్రువులు కానేకారు. అసాంఘికశక్తులు, నేరస్తులు ప్రజలలోంచి వస్తారు కాబట్టి వారిని నియంత్రించడానికే పోలీసులని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తమ్ముడు తన వాడైనా ధర్మం తప్పనిరీతిలో పోలీసులు వ్యవహరించిననాడు ప్రజలకు హితుడుగా, బంధువుగా ఒక్కొక్కప్పుడు మార్గదర్శిగా కూడా ఉండగలడు. ఆ రోజు రావాలని పౌరులు ఆశించడంలో తప్పులేదు. పోలీసులు ఒక్క రోజు విధి నిర్వహణకు హాజరుకాకుంటే జన జీవనం అస్తవ్యస్తం అవుతుంది. పోలీసులు అందుకోసమే క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసుల విలువను అందుకే గుర్తించ తప్పదు. అమరులైన పోలీసుల విలువ, త్యాగం ప్రజలు గుర్తించాలంటే యూనిఫాంలో ఉన్న పౌరుడిగా నిరంతరం ఉండాలి. ●

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేదెలా?

తరిగోపుల నారాయణస్వామి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం గణనీయమైన సంఖ్యలో తగ్గిపోతున్నది. దీనికి గల కారణాలను ప్రభుత్వాలు, విద్యాధికారులు కచ్చితమైన కారణాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి అన్వేషించవలసిన అత్యవసర పరిస్థితి ఉన్నది. దీనికి గల కారణాలను విశ్లేషించుకుంటే ప్రధానంగా విద్యాధికారులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఏమి ఆశిస్తున్నారో మొదటిగా తెలుసుకోవాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా బోధన అమరిక ఉండాలి. రెండు, మూడు తరగతులకు కలిపి ఒక ఉపాధ్యాయుడు ఉండే ఏకోపాధ్యాయ విధానాన్ని అమలు చేయకూడదు. ఉపాధ్యాయులకు విద్యార్థుల బోధించే విలువైన బోధన సమయంలో బోధనేతర పనులు ఇవ్వకూడదు. ఉపాధ్యాయులకు శిక్షణాతరగతులు తదితర కార్యక్రమాలు వేసవి సెలవుల్లో మాత్రమే నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అదనపు ప్రోత్సాకాహాలు ఇవ్వాలి. ప్రభుత్వరంగంలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను చదివించినట్లయితే మానసిక శారీరక వికాసం కలుగుతుంది అనే భావనను తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలపాలి. ప్రభుత్వరంగంలో ఉన్నసేవలను ఉపయోగించుకున్నట్లయితే అదనపు వ్యయాన్ని తగ్గించుకొని కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని కాపాడుకుంటారు అనే భావన ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి తెలియ చేయాలి. విద్యకు సంబంధించి కావొచ్చు, లేదా ఆరోగ్యపరమైన సేవలు కావొచ్చు ప్రభుత్వరంగంలో మాత్రమే పొందితే ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చును అనే చైతన్యాన్ని తల్లిదండ్రులు, విద్యార్థుల్లో పెంపొందించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకేరకమైన కరికులంను అమలు చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అన్ని రకాల పరీక్షలను ఒకే కాలంలో ప్రభుత్వరంగం ఆధ్వర్యంలో నిర్వహించి ఫలితాలను వెల్లడించాలి. ఇందులో ఎటువంటి



తప్పులతడకలు లేకుండా, పేపర్ లీకులు లేకుండా చూసుకోవాలి. ప్రైవేట్ రంగంలో పాఠశాలలకు అనుమతి ఇచ్చే విషయంలో కొంచెం నిర్దిష్ట సంఖ్యకు లోబడి అనుమతించవలెను. కనీసం ప్రాథమిక విద్య వరకు పూర్తిగా ప్రభుత్వ రంగంలో నిర్వహించేటట్లు చర్యలు తీసుకొనవలెను. ప్రాథమిక విద్యవరకు మాతృభాషలోనే బోధన జరిగేలా అన్ని రంగాలలో ఉన్నటువంటి పాఠశాలలో నిర్బంధంగా అమలు పరచాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివిధ రంగాలలో ఉన్నప్రముఖుల అభిప్రాయాలను తీసుకోవాలి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వరంగ పాఠశాలల్లో విద్యార్థుల, తల్లిదండ్రుల కోరిక మేరకు అన్ని మాధ్యమాలను అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సబ్జెక్టుల ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భవిష్యత్తులో జరిగే కాంపిటీటివ్ ఎగ్జామ్ పరిజ్ఞానాన్ని కూడా బోధించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక వికాసం కోసం ఆట స్థలాలను కేటాయించాలి. అలాగే ప్రతిపాఠశాలకు క్రీడా బోధకులను నియమించాలి. క్రీడలను ప్రోత్సహించే విధంగా నిధులను కూడా కేటాయించాలి. అలాగే వృత్తిపరమైన విద్యా విధానాన్ని కూడా కొనసాగించాలి. అంతేకాకుండా పనిపట్ల ఏకాగ్రత పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టాలి. అంటే వ్యవసాయం, రకరకాల వృత్తిపనులపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పరిజ్ఞానాన్ని పెంపొందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చదివితే తక్కువ స్థాయి అనే భావన నేటి సమాజంలో ఎక్కువ మంది తల్లిదండ్రులకు ఉన్నది. ఈ భావనను వారి మది నుంచి వైదొలిగింప చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా అనేక మెరుగైనటువంటి పద్ధతులను అన్వేషించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం నేటి ప్రజా ప్రభుత్వం బాధ్యత. చివరిగా విద్య, వైద్యం, న్యాయం, ప్రభుత్వరంగంలో ఉండుట ప్రజాస్వామ్యం మూల సూత్రం. ఈ మూల సూత్రాలను అమలుపరచటం ప్రజాప్రభుత్వ కర్తవ్యం. ●

## సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు, సవాళ్లు!

చిలగాని జనార్దన్

తెలంగాణలో మరోసారి చేపట్టే సమగ్ర కుటుంబ సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు బిసిలకు కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేపట్టడం, తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జీవో 18 జారీ చేశారు. 60 రోజుల్లో గణన ప్రక్రియ పూర్తి చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నది సర్కారు ఉద్దేశం. బిసిల గణన చేపట్టాలంటే సమగ్ర సర్వే ద్వారానే సాధ్యమని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కారు, ఆ దిశగా చర్యలు చేపట్టనుంది. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టనున్న సందర్భంలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల్లో అనేక అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. సర్వే విధానం, ఆ తరువాత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రజల్లో అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రస్తుతం పొందుతున్న సంక్షేమాల్లో కోత విధించే అవకాశాలూ ఉంటాయనే అపోహలూ సహజమే. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో చేపట్టే సర్వే రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. 2014 ఆగస్టు మాసంలో అప్పటి టిఆర్‌ఎస్ సర్కారు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఒకే రోజు నాలుగు లక్షల మంది ఉద్యోగులచే ఇంటింటి సర్వే నిర్వహించింది. కుటుంబ వ్యక్తిగత వివరాలు, ఆర్థిక, సామాజిక, స్థిర, చర ఆస్తులు తదితరఅంశాల్లో సర్వే చేపట్టింది అప్పటి ప్రభుత్వం. అప్పుడు జనాభా గణనతోపాటు ఓసి 21 శాతం, బిసి 51, ఎస్సీ 18, ఎస్టీ 10 శాతంగా తేల్చారు. అన్నిఅంశాలను ఇందులో పొందుపర్చారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సుమారు రూ.3కోట్ల చొప్పున మొత్తం రూ.33కోట్లు ఖర్చు చేసింది అప్పటి ప్రభుత్వం. ఇంత చేసినా అప్పటి నుండి ఇప్పటివరకు గత, ప్రస్తుత ప్రభుత్వాలేవీ ఈ లెక్కలను పరిగణనలోకి తీసుకోలేదు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, రిజర్వేషన్లు తదితర అంశాలకు ఆ లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్దఎత్తున చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పక్కన వేయడం, అప్పటి లెక్కలను మరుగున పడేయడం వల్ల లక్ష్యం కూడా నెరవేరలేదు. జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో కేటాయింపులు చేయాలనే డిమాండ్ దశాబ్దాల కాలంగా ఉంది. అయితే ఆ దిశగా గత ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. పైగా బిసిలకు అంతకుముందు స్థానిక సంస్థల్లోని రిజర్వేషన్లను తగ్గించి ఎన్నికలు నిర్వహించడం పట్ల ఆయావర్గాల్లో ఆందోళనలువ్యక్తమయ్యాయి. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గతంలో బిసిలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34శాతం రిజర్వేషన్లను 22.79 శాతానికి తగ్గించింది అప్పటి టిఆర్‌ఎస్ సర్కారు. దీంతో బిసిలు పదిశాతం రిజర్వేషన్లు



కోల్పోవాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్. ప్రస్తుతం ఉన్న సుమారు 23శాతం బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలుగా మారింది. దీనివల్ల ప్రస్తుతం పొందుతున్న మిగతా సామాజిక వర్గాలు ఆయా రిజర్వేషన్లను తగ్గించుకోవాల్సి వస్తుంది. 50శాతానికిపైగా బిసిలు ఉన్నప్పటికీ వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేననే డిమాండ్ బలంగా వినిపిస్తుంది. ఇందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వేకు ఆదేశాలు జారీ చేసింది రేవంత్ సర్కారు. రిజర్వేషన్ల పెంపు ప్రస్తుత పరిస్థితుల్లో సర్వే చేపట్టడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఇంటింటి సర్వే నేపథ్యంలో ప్రజల నుండి వివరాల సేకరణ అధికారులకు టాస్క్‌గా మారనుంది. కుటుంబ సభ్యులిచ్చే వివరాలు (ఆదాయం, ఆస్తులు, ఉద్యోగ, ఉపాధి) అంశాల నిర్ధారన అధికారులకు పరీక్షగా మారే అవకాశాలున్నాయి. కుటుంబ డిజిటల్ కార్డు మంజూరు, ఇందిరమ్మ ఇల్లు, ఇతర సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన చేపడుతారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవాలు తెలిస్తే తమకు పథకాల్లో లబ్ధి చేకూరదనే ఉద్దేశంతో కొందరు తప్పుడు సమాచారాన్ని ఇచ్చే అవకాశాలూ లేకపోలేదు. గతంలో ఒకే రోజు నిర్వహించగా, ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదనే అభిప్రాయం ఉద్యోగుల్లో నెలకొంది. గత పదేళ్ల క్రితం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ప్రస్తుతం చేపట్టే సర్వేను పోల్చి సరిచూస్తే తెలంగాణలోని ఆయా వర్గాల పరిస్థితులూ తెలుస్తాయి. పదేళ్ల తరువాత చేపట్టే సర్వే వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం సంస్కరణలు, సంక్షేమాలు చేపడుతుందా? అనే విషయాలపై ప్రభుత్వం నుండి క్లారిటీరావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా జనాభా గనన చేపట్టాల్సి ఉంది. 2011 తరువాత మళ్లీ గణన చేపట్టలేదు. ప్రతి పదేళ్లకోసారి జనాభా గణనచేపట్టాల్సి ఉండగా, కరోనా కారణంగా2021లో చేపట్టే గణన వాయిదాపడింది. పార్లమెంటు ఎన్నికలనెపంతో కేంద్ర ప్రభుత్వం గణన వాయిదా వేసింది. దేశవ్యాప్త గణన ఎప్పుడు చేపడుతారనేది స్పష్టత లేకుండాపోయింది. కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది. కేంద్రప్రభుత్వం చేపట్టే గణనలో ఏయే అంశాలు పరిగణనలోకి తీసుకుంటుందనేది తెలడంలేదు. కేంద్రప్రభుత్వమే పూర్తి స్థాయిలో దేశవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధి రాజకీయ సర్వే చేపడితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వే అవసరం ఏమాత్రం ఉండేది కాదు. కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అయ్యేది కాదు. ప్రజలు ఆయా సామాజిక వర్గాల్లో నెలకొన్న అనేక సందేహాలు కూడా నివృత్తి అయ్యే అవకాశాలు ఉంటాయి. దీనివల్ల కేంద్రప్రభుత్వం కొత్తగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు ఉంటాయి. పేదరిక నిర్మూలన, ఉద్యోగ, ఉపాధి కల్పన, ఇతర ఆయా సామాజిక వర్గాల్లో నెలకొన్న అసమానతల రూపకల్పనకు తగు చర్యలు తీసుకునే అవకాశాలు ఉంటాయి. కాని కేంద్రప్రభుత్వం ఈ అంశాలను దాటవేస్తూ వస్తుందనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం జనాభాగణనపై స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉంది. ●

## ప్రజావాక్కు



### బాధితులు చాలా మంది ఉన్నారు!

**గత ప్రభుత్వంలో** నాకంటే బాధితులు ఎవరున్నారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించడం వాస్తవాలకు దూరంగా ఉంది. మచ్చుకు కొన్ని పరిశీలిస్తే, వారి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అమరావతి రాజధానిమహిళా రైతులు ఐదు సంవత్సరాలపాటు పాలకుల దమనకాండను భరించారు. వై.ఎస్. వివేకానంద రెడ్డిని అయినవాళ్లే కిరాతకంగా హత్య చేస్తే న్యాయం కోసం వారి కుమార్తె ఇప్పటికీ పోరాటం చేస్తున్నారు. న్యాయం లభించకపోగా ఎదురు కేసులు ఎదుర్కోవలసిన దుస్థితి. అలాగే ముంబాయి సినీ నటి కాదంబరీ జైత్వానిపై వేధింపులు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో జరిగిన వైనం రాష్ట్ర ప్రజలందరినీ విస్తుగొలిపింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కాలుష్యం కోరల్లో 'యమునా' నది

**ఒకప్పుడు** యమునా నదిజలాలంటే పవిత్రమైనవిగా భావించేవారు. హిమాలయాల నుంచి వచ్చే స్వచ్ఛమైన జలాలు ఇవి. కానీ ఇప్పుడు యమునా జలాలంటే కాలుష్యానికి ఆలవాలం. జనాభా పెరగడం, స్వాతంత్ర్యానంతరం నదీ తీరాన పారిశ్రామికీకరణ విపరీతంగా జరగడంతో నది కాలుష్యం కాలక్రమేణా పెరుగుతూవచ్చింది. మానవ, పారిశ్రామిక వ్యర్థాలన్నీ నదిలోకి చేరి కాలుష్యానికి యమునా నది కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో యమునా నది మురుగు కాల్వను తలపిస్తుంటుంది. పారిశ్రామిక వ్యర్థాల కారణంగా నది నురగలు తేలుతూ దర్శనమిస్తోంది. ఢిల్లీ సమీపంలో ప్రవహించే ఈ నది నీటిని నేరుగాతాగడం, పంటలకు వాడటం ప్రమాదకరమని నిపుణుల పరిశీలనలో తేలింది. యమునా నది ప్రక్షాళనకు శాశ్వత ప్రాతిపదికన కార్యాచరణ రూపొందించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### అందరికి అందుబాటులో జన్ ఆరోగ్య యోజన

కేంద్రప్రభుత్వం ఎంతో ఉద్దత్తా ఆశయంతో ప్రారంభించిన జన్ ఆరోగ్య యోజన కేవలం కొంత మందికి మాత్రమే అందుతుండడం విచారకరం. అందరి అభివృద్ధి అని ప్రభుత్వం తమ విధాన ప్రకటనలోనే తెలిపినప్పుడు అది ఆక్షన్‌లోకి కూడా రావాలిగా కొందరికి మాత్రమే దక్కితే వారి ఆరోగ్యం మాత్రమే బాగుపడితే ఎలా?

-భారత అవినాష్, జనగామ

### మూసీని మించిన సమస్యలున్నాయి

**రాష్ట్రంలో** ఎన్నోరకాల సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కానీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కెటిఆర్‌కు కేవలంమూసీనది మాత్రమే పెద్దసమస్యగా తయారైంది. మొదట మూసీ సుందరీకరణ అని హైడ్రాతో హడావిడి చేశారు. ఇప్పుడు పునర్జీవం పేరుతో కృషి చేస్తున్నారు. గత నెల రోజులుగా ఇదే అంశంపై కెటిఆర్ రేవంత్‌రెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో వాదులాట జరుగుతోంది. ఒకరు ఎలాగైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతాం అని, ఎలా చేస్తారో చూస్తాం అని ఎవరి శక్తి మేరకు వారు మాటలతో తలబడుతున్నారు. సిఎం ఎన్నో విధాలుగాప్రజల్నిఇటు ప్రతిపక్షాలనుఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినాకూడా ప్రతిపక్షంఎందుకు మొండివైఖరికిపోతుంది. ఇలాప్రతిపనికివాదులాడితే రాష్ట్రంఅభివృద్ధిఎలా జరుగుతుంది.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఇవిఎంల మాటేమిటి?

**జమిలి** ఎన్నికలను ఎదుర్కొందాం అని వైకాపా అధ్యక్షుడు వై.ఎస్. జగన్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. అయితే చాలా మంది వైకాపా నేతలు ఈవిఎంలపై సందేహాలు వ్యక్తం చేస్తూ ఎన్నికల్లో పోటీ చేయబోమని ప్రకటనలు ఇస్తున్నారు. మరి జగన్ ఈ అంశంపై కూడా కోర్టుకు పోతారా లేక పోటీ నుంచి తప్పుకుంటారో వెంటనే తేల్చాలి. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీకి భవిష్యత్తు లేదని పార్టీని వీడుతున్నారు. పార్టీ శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకుంటున్నాయి. సజ్జల వంటి సలహాదారుల వలనేపార్టీ తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికే ఆగ్రహంతో ఉన్నారు. మరి ఈ మాజీ సలహాదారులను జగన్ దూరంగా పెడతారా లేక వారి సేవలను యధాతథంగా వినియోగించుకుంటారా జగన్ స్పష్టం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న రైలు ప్రమాదాలు

**ఇటీవల** రైలు ప్రమాదాలు, బోగీల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణాల వల్ల మంటలు తరచూ సంభవిస్తున్నాయి. కారణాలు అనేకంకావొచ్చు. మానవ తప్పిందంతోపాటు యాంత్రిక వ్యవస్థ, ఇంజిన్ సిబ్బందిపై తనిఖీ, ఉదాసీనత వగైరా మూల కారణం. కొత్త అధునాతన విధానాలు పెట్టినా, వాటి పనితీరు సమర్థనీయమైన శిక్షణ ఉన్నప్పుడు మాత్రమే కొంతైనా రక్షణ. సిబ్బంది కొరత ఏ మాత్రం ఉండరాదు. కొన్నివేల ప్రాణాలు విపత్కర సమయంలో తప్పించే అవకాశం ఉంటుంది.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

21-10Pg5.qxd:21-10Pg5.qxd 1/1/02 7:17 AM Page 1



# దిగ్గజనేతలందరూ తొలి జాబితాలోనే..

## మహారాష్ట్రలో 99 మంది అభ్యర్థులను ప్రకటించిన బిజెపి



**ముంబయి, అక్టోబరు 20:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ ప్రకటించిన అభ్యర్థులు మొదటి జాబితాలోనే డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఉన్నారు. మొత్తం 99 మందితో కూడిన బిజెపి అభ్యర్థుల జాబితాను ఆదివారం మధ్యాహ్నాం హైకమాండ్‌ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 సీట్లకుగాను బిజెపి మొత్తం 151 స్థానాలకు పోటీచేస్తోంది. మిగిలిన సీట్లను బిజెపి మిత్రులు షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ పార్టీలకు వదిలేసింది. నాగ్‌పూర్ పశ్చిమ నియోజకవర్గంనుంచి ఫడ్నవిస్ పోటీచేస్తున్నారు. 2009 నుంచి అదే స్థానంనుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నాగ్‌పూర్ బిజెపికి మంచి పట్టున్న నియోజకవర్గం. కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ నాగ్‌పూర్ లోక్‌సభ స్థానంనుంచే కొనసాగుతున్నారు. ఈ లోక్‌సభ సీటులోని నాలుగు అసెంబ్లీ స్థానాలు బిజెపి అభ్యర్థుల అధీనంలోనే ఉన్నాయి.రాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బవాంకులేకూడా నాగ్‌పూర్ జిల్లాలోని కంతి నుంచి పోటీచేస్తారు. రాష్ట్రమంత్రి సుధీర్ ముంగంటివార్ బల్లాపూర్ స్థానంనుంచి కేంద్ర మంత్రి రావ్‌సాహెబ్ దన్వే కుమారుడు సంతోష్ భోకర్దాన్ స్థానంనుంచే పోటీలో ఉన్నారు. భోకర్‌ణుంచి బిజెపి శ్రీజయ చవాన్‌ను పోటీలోకి దించింది. మాజీ సీఎం అశోక్‌చవాన్ కుమార్తె అయిన ఆమె గెలుస్తుందని బజీపి నేతల అంచనా. ఇటీవలే చవాన్ కాంగ్రెస్‌నుంచి లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ములుంద్ సిట్టింగ్ ఎమ్మెల్యేల మిహిర్ కోటేచాకూడా అదేస్థానంనుంచి పోటీచేస్తుంటే మూడు పర్యాయాల ఎమ్మెల్యేలు రామ్‌కదమ్ ముంబయిలోని ఘట్కోపర్ వెస్ట్‌నుంచి పోటీచేస్తారు. ఇక బిజెపి ముంబయి చీఫ్ అశీష్ షేలార్ వాంద్రేవెస్ట్‌నుంచి పోటీలో ఉంటే రాష్ట్రమంత్రి చంద్రకాంత్‌పాటిల్ కోథుర్డ్‌నుంచి పోటీలో ఉంటే అశిష్ షేలార్ సోదరుడు మలాద్ వెస్ట్‌నుంచి పోటీకి దిగుతున్నారు. బిజెపి సోలాపూర్ అభ్యర్థిగా సుభాష్ దేశ్‌ముఖ్, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్‌రాణే కుమారుడు నితీష్ రాణె కంకావ్లినుంచి పోటీకిటికెట్ సాధించారు. మొదటి జాబితాలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 13 మంది మహిళా అభ్యర్థులు పోటీచేస్తున్నారు. ఆరుగురు ఎస్టీలు కాగా నలుగురు ఎస్సీ మహిళలు పోటీలో ఉన్నారు. అలాగే బిజెపి అనేకమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకుండా పోటీకి దించింది. సహజంగానే ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకునేందుకుగాను బిజెపి సిట్టింగ్‌లను తరచూ మారుస్తుంటుంది. అటు అసెంబ్లీ అయినా ఇటు లోక్‌సభ ఎన్నికల్లో అయినా ఇదే సాధిస్తుంది. అంతకుముందు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సేన ఎన్సీపీ మహాయుతి కూటమికి షాక్ తగిలింది. మొత్తం 48స్థానాల్లో కేవలం 17 మాత్రమే గెలిచింది. అదే మహా వికాస్ అగాధి కూటమి శివసేన కాంగ్రెస్, పవార్ ఎన్సీపీలు 30స్థానాలు గెలుచుకున్నాయి. 2019 ఎన్నికల్లో మహారాష్ట్రలో బిజెపి శివసేన మంచి విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవిపైనే రెండు చీలిపోయాయి. ఉద్ధవ థాకరే కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అనంతరం జరిగిన తిరుగుబాటులో సేననేత ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి కాగలిగారు. 2019 ఎన్నికల్లోను, రానున్న ఎన్నికల్లో కూడా ఎన్సీపీ చీలిక వర్గాలు అదే తీరులో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో ఈసారి ఎన్నికలు మరింత ఉత్కంఠగా కొనసాగనున్నాయి.

# పంజాబ్‌లో ఉప ఎన్నికలకు ఆప్ అభ్యర్థులు



**చండీఘర్, అక్టోబరు 20:** పంజాబ్ అసెంబ్లీకి జరిగే నాలుగుస్థానాల ఉప ఎన్నికకు గాను అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వచ్చేనెల 13వ తేదీ పంజాబ్‌లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌కూడా ఇచ్చింది. గిడ్డర్‌బాహా నియోజకవర్గంనుంచి మాజీ శిరోమణి అకాలిదళ్ నాయకుడు ఇటీవలే పార్టీలో చేరిన హార్‌దీప్‌సింగ్ డింపీ థిల్లాన్‌కు టికెట్ ఇచ్చింది. ఆప్ హోషియార్‌పూర్ ఎంపి రాజ్‌కుమార్ ఛబ్బేఆల్ కుమారుడు ఇషాన్ ఛబ్బేవాల్‌కు ఛబ్బేవాల్ ఎస్సీ స్థానంనుంచి పోటీకి ఎంపికచేసింది. సంగ్రూర్ ఎంపి గుర్మీత్‌సింగ్ మీట్ హాయర్ సన్నిహితుడు హారీందర్‌సింగ్ ధలివాల్‌కు టికెట్‌ఇచ్చింది. ఆయన బర్నాలా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. అలాగే డేరాబాబా నానక్‌స్థానంనుంచి గురుదీప్‌సింగ్ రణ్‌ధావా పోటీలో ఉన్నారు. ఈ నాలుగునియోజకవర్గాలనుంచి ఎన్నికైన గత ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గిడ్డర్‌బాహానుంచి ప్రాతినిధ్యం వహించిన అమరిందర్‌సింగ్ రాజా వారింగ్ లూథియానానుంచి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి ఆప్‌లోచేరిన మాజీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఛబ్బేవాల్ హోషియార్‌పూర్‌నుంచి లోక్‌సభకు వెళ్లారు. అలాగే డేరాబాబానానక్‌నుంచి ఎన్నికయిన సుఖ్జీందర్‌సింగ్ రణ్‌ధావా గురుదాస్‌పూర్‌నుంచి లోక్‌సభకు వెళ్లారు. గుర్మీత్‌షింగ్ మీత్ హేయర్ బార్నాలానుంచి గతంలో ఎమ్మెల్యేగా ఉంటూ సంగ్రూర్‌నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజ్‌కుమార్ ఛబ్బేవాల్ గతంలో కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీకి రాజీనామాచేసి లోక్‌సభ ఎన్నికలకుముందు ఆప్‌లో చేరారు. ఛబ్బేఆల్‌కు ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యే. హోషియార్‌పూర్ రిజర్వుడు సీటునుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇపుడు ఆయన కుమారుడు ఇషాన్ ఈస్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఇక 56 ఏళ్ల హార్‌దీప్‌సింగ్ అలియాస్ డింపి థిల్లాన్ గిడ్డర్‌బాహా స్థానం అప్ అభ్యర్థిగా వచ్చారు. శిరోమణి అకాలిదళ్‌నుంచి రాజీనామాచేసి ఆప్‌లో చేరారు. అంతేకాకుండా సాద్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఆయన అత్యంత విధేయుడు. రాష్ట్ర అద్యక్షుడు సిఎం భగవంత్‌మాన్‌కు సన్నిహితుడు కావడంతో ఆయన పార్టీలో చేరారు. గతంలో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేసి ఓటమి చవిచూసారు. గిడ్డేర్‌బాహా నుంచే 2017, 2022ల్లో ఆయన కాంగ్రెస్ చీఫ్ అమరిందర్‌సింగ్ రాజావారింగ్‌పై పోటీచేసి ఓటమి చవిచూసారు. సాద్ బిజెపి ప్రభుత్వంలో ఆయన ముక్తసర్‌లోని జిల్లా ప్రణాళికా కమిటీకి ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఇక హారీందర్‌సింగ్ ధలివాల్ బర్నాలానుంచి పోటీలో ఉన్నారు. ఈ స్థానంనుంచే ఎమ్మెల్యేగా ఉంటూ లోక్‌సభకు వెళ్లిన ఎంపి గురమీత్‌సింగ్ మీట్ హేయర్‌కు అత్యంత సన్నిహితుడు. భగవంత్‌మాన్ ప్రభుత్వంలో ప్రస్తుత సంగ్రూర్ ఎంపి మంత్రిగా కూడా పనిచేసారు. అయితే పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయాలని సంగ్రూర్ టికెట్ ఇవ్వడంతో ఆయన గెలిచి లోక్‌సభకు వెళ్లారు. దీనితో బర్నాలానుంచి ఆయన సన్నిహితుడు హార్‌దీప్‌సింగ్‌నే పోటీకి దించారు. ఇటీవలి ఉప ఎన్నికలోనే పార్టీ జలంధర్‌వెస్ట్ స్థానాన్ని భారీ మార్జిన్‌తో దక్కించుకుంది. ఇపుడు అదే మైక్రోమేనేజ్‌మెంట్‌తో నాలుగుస్థానాలపై ఆప్ ఫోకస్ పెంచింది.



## స్లీపర్‌బస్, ఆటో ఢీ 12 మంది మృతి

**ధోల్‌పూర్(రాజస్థాన్), అక్టోబరు 20:** వేగంగా వెళుతున్న స్లీపర్ బస్, ఒక టెంపోను ఢీకొనడంతో 12 మంది ప్రయాణీకులు చనిపోయారు. రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. చనిపోయిన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ముందు రోజు రాత్రి 11 గంటలు దాటిన తర్వాత ధోల్‌పూర్ నుంచి స్లీపర్ బస్సు ఒకటి జైపూర్‌కు వస్తున్నదని, అదే సమయంలో ఎదురుగా వస్తున్న టెంపోను ఢీకొనడంవల్ల 12 మంది స్పాట్‌లోనే చనిపోయారని పోలీస్ ఎస్‌హెచ్‌ఒ లహారీమీనా తెలిపారు. చనిపోయినవారిలో ముగ్గురు యువతులు, టెంపో డ్రైవర్, మరికొందరు చిన్నారులుకూడా ఉన్నారని తెలిపారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ మాట్లాడుతూ తీవ్ర గాయాలపాలయిన వారికి చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేసారు. కాంగ్రెస్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్ కూడా ఈ ప్రమాద ఘటనపట్ల సంతాపం ప్రకటించారు. ధోల్‌పూర్ ప్రమాద సంఘటన జరగడం ఎంతో విచారకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ ప్రమాదఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యంత మేలయిన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేసారు.

# 60మంది భద్రతతో సల్మాన్ బిగ్‌బాస్ షూట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** కృష్ణ జింకల వేటకు సంబంధించి బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి ఓవక్క చంపేస్తామన్న హెచ్చరికలు అందుతున్నప్పటికీ భారీ బందోబస్తు మధ్య సల్మాన్‌ఖాన్ బిగ్‌బాస్ షో షూట్‌ను పూర్తిచేస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ముందు తక్షణం ఐదుకోట్లు చెల్లించాలని, లేనిపక్షంలో ప్రతీకారం తీవ్రంగానే ఉంటుందని కూడా వాట్సాప్ సందేశాలు పంపించారు. సొమ్ములు చెల్లించకపోతే సల్మాన్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని మహారాష్ట్ర మంత్రి బాబా సిద్ధికీ ఏమయ్యారో తెలుసుకదా అంటూ హెచ్చరికలు చేసినట్లు ముంబయి పోలీసులు కూడా ధృవీకరించారు. బిగ్‌బాస్ షూట్‌లో పాల్గొన్న కంటెస్టెంట్‌లందరూ బిక్కుబిక్కుమంటున్న నేపథ్యంలో సుమారు 60మందితో ఉన్న భద్రత మధ్య ఈ షూట్ పూర్తి చేసారు. తాను అసలు ఈ షూట్‌కు రాకూడదనుకున్నాను. షూట్‌లో పాల్గొంటే ఇంట్లోనివారు ఎలా ఆలోచిస్తున్నారన్న ధ్యాస ఉండకూడదని, అందుకే తాను రాకూడదనే అనుకున్నట్లు సల్మాన్ తెలిపాడు. అయితే ఇది తన వృత్తి అని వృత్తి ధర్మం పాటించేందుకే తాను ఈ షూట్‌ను పూర్తిచేసినట్లు తెలిపారు. ఆయన పాల్గొన్న బిగ్‌బాస్ మొదటి ఎడిషన్ ప్రసారం కూడా అయిందని నిర్వాహకులు చెప్పారు. సల్మాన్‌కు ఎదురవుతునన హెచ్చరికలను అనుసరించి ముంబయి పోలీసులు చాలా మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ సల్మాన్‌ను మట్టుబెట్టే కుట్రలు చేస్తోందని చెపుతున్నారు. ఇందుకోసం ఎకె సిరీస్ తుపాకులు పొరుగుదేశం పాక్‌నుంచి రప్పించినట్లు కూడా పోలీసుల విచారణలో నిందితులు తెలిపారు. అంతకుముందు ఇదే ఏడాది నవీముంబయి పోలీసులు 18 మందిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేస్తోందని పోలీసులు ధృవీకరించారు. దీనికి తోడు ఈ గ్యాంగ్ సభ్యులే సల్మాన్‌ఖాన్ బాంద్రా నివాసం వద్ద కాల్పులు జరిపిన సంఘటన ఈ కుట్రకు మరింత బలాన్నిచ్చింది. కాగా షూటింగ్‌లో పాల్గొన్న సిబ్బందిలో ఎవ్వరినీ కూడా షూట్ పూర్తయ్యేంతవరకూ బయటికి అనుమతించలేదు. అలాగే బయటి వ్యక్తులు ఎవ్వరినీ కూడా షూట్ పరిసరాల్లోకి అనుమతించలేదు.

# ఒక్క వారంలోనే 90 బాంబు బెదిరింపుకాల్స్

## మళ్లీ మూడు సంస్థల సర్వీసులకు హెచ్చరికలు




**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వాణిజ్య విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు మళ్లీ పెరిగాయి.ఒక్క ఈ వారంలోనే సుమారు 90కి పైగా విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు వచ్చాయి. అత్యధికశాతం ఈ హెచ్చరికలు అన్నీ కూడా బోగస్ అనే తేలాయి. అధికార యంత్రాంగం కట్టడికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ యధావిధిగా హెచ్చరికలు అందుతూనే ఉన్నాయి. దీనితో అత్యవసర ల్యాండింగ్ ప్రోటోకాల్స్ తప్పనిసరిఅవుతూ ప్రయాణీకులకు ఎన్నో ఇబ్బందులు కల్పిస్తున్నాయి. విస్తారా, ఆకాశా ఎయిర్, ఇండిగో విమానాలకు మళ్లీ బాంబ్ బెదిరింపు కాల్స్ రావడంతో వాటిని అత్యవసర ల్యాండింగ్‌చేసినట్లు తెలుస్తోంది. లక్నో నుంచి ముంబయికి వచ్చే ఎయిర్ ఆకాశా విమానానికి బాంబు కాల్ వచ్చిందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వెళ్లే ఈసర్వీసుకు కాల్‌రావడంతో సెక్యూరిటీ అలర్ట్ అందిందన్నారు. అలాగే విస్తారా ప్రతినిధి కూడా తమకు సెక్యూరిటీ అలర్ట్ వచినచందని ఆరు విస్తారా విమానాలకు ఈ హెచ్చరికలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీ ఫ్రాంక్‌ఫర్ట్, సింగపూర్ ముంబయి, బాలినుంచి ఢిల్లీ, సింగపూర్‌నుంచి ఢిల్లీ, సింగపూర్‌ణుంచి పూణె, ముంబయినుంచి సింగపూర్ వెళ్లే విమానాలకు ఈ హెచ్చరికలు రావడంతో సెక్యూరిటీ అలర్ట్ అయిందని, తక్షణ స్పందన బృందాలు రంగంలోకి దిగి పరిశీలిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. కర్ణాటకలోని బెలగావి ఎయిర్‌పోర్టుకు సైతం బెదిరింపు కాల్స్, ఇమెయిళ్లు వచ్చాయని అధికారులు తెలిపారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ ఎయిర్‌పోర్టును తనిఖీచేసారు. తదనంతరం అలాంటిదేమీ లేదని తేల్చిచెప్పారు. మరో విమానం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యతసరంగా ల్యాండ్‌చేయాల్సి వచ్చింది.

ఈ సర్వీసుకు కూడా బాంబు హెచ్చరికలే వచ్చాయి. అలాగే ఇండిగో ప్రతినిధి మాట్లాడుతూ జెడ్డానుంచి ముంబయి, కోజికోడ్‌నుంచి దమ్మమ్, ఢిల్లీనుంచి ఇస్తాంబుల్, ముంబయినుంచి ఇస్తాంబుల్, పూణె జోధ్‌పూర్, గోవానుంచి అహ్మదాబాద్‌లకు వెళ్లే విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు అందాయి.



## కమలా పుట్టినరోజు.. మెక్‌డొనాల్డ్‌లో పనిచేస్తా


### డెమొక్రాట్ అభ్యర్థిపై ట్రంప్ సెటైర్లు

**న్యూయార్క్, అక్టోబరు 20:** అధ్యక్ష ఎన్నికలకు రోజులు సమీపిస్తున్న వేళ విస్తృత ప్రచారంతో అభ్యర్థులు నిమగ్నం అయి ఉన్నారు. డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ (78) వయసు అస్త్రంగా మలుచుకుంటూ ఆయన్ను ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నాలుచేస్తున్నారు. దీనితో ఆదివారం కమలా హ్యారిస్ 60వ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా ట్రంప్ తనదైనశైలిలో ఆమెను ఛలోక్తులతో విమర్శలుచేసారు. నవంబరు ఐదున జరిగే అధ్యక్ష ఎన్నికలఫలితాలపై ప్రభా వం చూపే కీలక రాష్ట్రాల్లో ఇరునేతలు పర్య టిస్తున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఎతినతచూపుతూ ఓటర్ల మద్దతును కూడగట్టే ప్రయ త్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం జార్జియాలోని పలు చర్చినలను కమలా హ్యారిస్ సందర్శించారు. ట్రంప్ మాత్రం పెన్సిల్వేనియా లోని మెక్‌డొనాల్డ్ ఫుడ్‌కోర్టులో కొంతసేపు పని చేస్తున్నట్లు ప్రకటించారు. చిన్నతనంలో తాను మెక్‌డొనాల్డ్‌లో పనిచేసానని కమలా హ్యారిస్ గతంలో ప్రకటించింది. అదే అంశం గుర్తుచేసిన ట్రంప్ ఆమె మాటలను తాను నమ్మనని అన్నారు. కమలా హారిస్ పుట్టినరోజు తాను రెస్టారెంట్‌లో పనిచేస్తానని ఛలోక్తి విసిరారు. కాసేపు అక్కడ సరదాగా పనిచేస్తానని ట్రంప్ ప్రకటించడం అందరినీ నవ్వించింది.

# ఢిల్లీ సిఆర్‌పిఎఫ్ పాఠశాల వద్ద పేలుడు..ఉగ్ర కుట్రగా అనుమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఉదయం సంభవించిన పేలుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రోహిణి జిల్లా ప్రశాంత్ విహార్ వద్ద సిఆర్‌పిఎఫ్ పాఠశాల ప్రహరి గోడకు ఆనుకుని ఉదయం 7.45 గంటల సమయంలో ఈ పేలుడు సంభవించింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం, సమీపంలోని దుకాణాలు కూడా మూసి వుండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పేలుడు ధాటికి రెండు కిలోమీటర్ల దూరం వరకు శబ్దం వినిపించగా, దీని ప్రకంపనల కారణంగా సమీపంలోని పలు భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ పేలుడుకు ద్రవ రూపం లేదా, పౌడర్ రూపంలో వున్న బాంబు కా రణమై వుండవచ్చని, ఉగ్ర కుట్ర దాగి వుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఢిల్లీ పోలీసులు విచారణ చేస్తున్నా పేలుడు జరిగిన ప్రాంతంలో కీలక విభాగాలు, విదేశీ రాయబార కార్యాలయాలు, విదేశీ ఉన్నతాధికారులు నివసిస్తుండడంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కూడా రంగంలో దిగి ఆధారాలు సేకరించసాగింది. మ రోవైపు లెబనాన్, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తుండడంతో దానికి నిరసనగా భారత్‌లోని ఐసిస్ ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి వుంటారనే కోణంలోనూ విచారణ జరుగుతోంది. మూడేళ్ల క్రితం గణతంత్ర దినోత్సవ వేళ ఇజ్రాయిల్ ఢిల్లీలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం సమీపంలో జరిగిన పేలుడు ఇదే తరహాలో జరగడంతో దానికి, దీనికి లింకు వుండవచ్చనేక్రమంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. నిరంతరం కట్టుదిట్టమైన భద్రత వుండే ఢిల్లీలో ఆదివారం ఉదయం సంభవించిన పేలుడు స్థానికులను తీవ్ర భయకంపితులను చేసింది. స్థానిక ప్రశాంత్ విహార్ వద్ద గల సిఆర్‌పిఎఫ్ పాఠశాల గోడ పక్కన ఈ పేలుడు సంభవించగా దీని కారణంగా పాఠశాల గోడ దెబ్బతినగా గొయ్యి ఏర్పడింది. పేలుడు కారణంగా ఈ ప్రాంతంలో దట్టమైన పొగ ఆవరించడంతో స్థానికులు కొంతసేపు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం వేళ స్థానికులు వాకింగ్, జాగింగ్ చేస్తున్న సమయంలో ఈ పేలుడు సంభవించగా అందరు షాకకు గురయ్యారు. పేలుడుకు పలానా బాంబు కారణమని ఇప్పటి వరకు పోలీసులు నిర్ధారించలేదు. అయితే పేలుడు తీవ్రత రెండు కిలో మీటర్ల దూరం వరకు వినిపించింది. పేలుడు జరిగిన చోట ఎలాంటి ఇనుప మేకులు, బాల్ బేరింగులు, ఇతర ఇనుప వస్తువులు లభించలేదు. పేలుడు ధాటికి పరిసరా లలోని భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. భవనాల అద్దాలు పగులడానికి పేలుడు తీవ్రత ఎక్కువగా వుండడం ఒక కారణమని పోలీసులు చెబుతున్నారు. దీనిని షాక్ వేవ్స్‌గా చెబుతున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో సిఆర్‌పిఎఫ్ పాఠశాలతో పాటు పలు దుకాణాలు, ఇంకొంత దూరంలో పలు సర్కారీ విభాగాలు, ఉన్నతాధికారులుండే ప్రాంతం వుండడంతో దీని వెనుక ఉగ్ర కోణం వుండివుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

> రెండు కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం, షాక్ వేవ్స్
>
> ఇజ్రాయిల్ దాడులకు ప్రతీకారంగా ఐసిస్ ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడి ఉంటారనే కోణంలోనూ విచారణ



# తైవాన్‌తో యుద్ధానికి సిద్ధం కావాలి!

## సైన్యానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు

**బీజింగ్, అక్టోబరు 20:** తైవాన్, చైనా మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశమున్నట్లు తెలుస్తోంది. యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తమ దేశ సైనికులకు పిలుపునిచ్చినట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియా సంస్థ కథనాలు ఉటంకించాయి. వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్‌కు చెందిన బ్రిగేడ్‌ను అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా 'యుద్ధానికిసన్నాహాలను సమగ్రంగా బలోపేతం చేయాలి. దళాలు పటిష్టమైన పోరాట సామర్థ్యాలను కలిగి ఉండేలా చూడాలి. సైనికులు తమ వ్యూహాత్మక పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి' అని పేర్కొన్నారు.

దేశ భద్రత, ప్రధాన ప్రయోజనాలను కాపాడాలని సైన్యానికి సూచించినట్లు ఆ వార్తా సంస్థ పేర్కొంది.

## ఒళ్లు గగుర్పొడిచే భయానక ఐసిస్ ఘాతుకాలు..

### యజిదీ శిశువులను చంపి వండిపెట్టేవారు: ఐసిస్ బందీ

**డెమస్కస్, అక్టోబరు 20:** కొన్నేళ్ల క్రితం ఐసిఎస్ అపహరించిన ఓ మహిళను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) రక్షించి ఆమె కుటుంబానికి అప్పగించింది. లెబనాన్ భూభాగంలో ఆమెను గుర్తించింది. పదేళ్లపాటు ఐసిస్ చేతిలో బందీగా ఉండి.. బయటపడిన ఫౌజియా అమీన్ సిడో అనే యువతి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఐసిఎస్‌లో తాను ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని వెల్లడించింది. ఐసిస్‌లో బందీగా ఉన్న సమయంలో అక్కడి వారు యజిదీ శిశువులను హత్యచేసి వండి పెట్టేవారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిస్ 2014లో 200 మంది మహిళలు, పిల్లలను బానిసలుగా చేసుకుందని వారిలో తానూ, తన సోదరులు ఉన్నట్లు ఫౌజియా తెలిపారు. అప్పుడు తన వయస్సు తొమ్మిదేళ్లని చెప్పారు. 'ఉగ్రవాదులు మమ్మల్ని బంధించిన తర్వాత మూడు రోజులపాటు ఆహారం పెట్టలేదు. తర్వాత మాకు అన్నం, మాంసం పెట్టారు. అది తింటున్న సమయంలో దుర్వాసన వచ్చింది. ఆహారం తిన్న వెంటనే కొందరిలో అనారోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే ఆ మాంసం యజిదీ శిశువులదని వారు మాకు చెప్పారు. చిన్నారులను చంపి వండుతున్నప్పుడు తీసిన చిత్రాలను చూపిస్తూ మీ పిల్లలను మీరే తిన్నారని చూపించారు. ఆ సమయంలో ఓ మహిళ కనిపించకుండా పోయిన తన బిడ్డలను గుర్తుచేసుకొని కొన్నిక్షణాల్లోనే ప్రాణం విడిచింది' అని ఫౌజియా అక్కడి దారుణ పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాదులు తమను భూగర్భ జైలులో తొమ్మిది నెలలపాటు బందీగా ఉంచారని.. తమకు కలుషిత తాగునీరు ఇవ్వడంతో ఎందరో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని ఆమె తెలిపారు. తర్వాత తన పేరును 'సబయా'గా మార్చి జిహాదీ ఉగ్రవాదులకు విక్రయించారని.. ప్రస్తుతం తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఇన్ని యేళ్ల తర్వాత తనను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ రక్షించిందని కానీ తన పిల్లలు ఇప్పటికీ ఐసిస్ చేతిలోనే ఉండి, అరబ్ ముస్లిలుగా పెరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలపై ఇజ్రాయెల్‌దాడులు

**బీరూట్, అక్టోబరు 20:** ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నివాసంపై డ్రోన్ దాడి జరిగిన వెనువెంటనే ఇజ్రాయెల్ ఇక వేట ప్రారంభించింది. సేసారియాలోని బెంజమిన్ నివాసంపైకి డ్రోణులు దూసుకురావడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. హైఫా నగరానికి దక్షిణాన ఉన్న ఈ నివాసంపై హెజ్‌బొల్లా టార్గెట్ చేసింది. ఇజ్రాయెల్ ప్రధాని, ఆయన భార్య ఆసమయంలో ఇంటిలో లేకపోవడం కొంత ఊరటనిచ్చింది. నెతన్యాహు స్పందిస్తూ హెజ్‌బొల్లా తనను, తన భార్యను హత్యచేసేందుకు ఈ దాడులుచేసి పెద్ద తప్పు చేసిందని అన్నారు. డ్రోన్ దాడికి కొన్ని గంటల తర్వాత ఇజ్రాయెల్ దక్షిణ బీరూట్‌లోని హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలపై దాడులు చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై లెబనాన్ సాయుధ దళం రాకెట్లు దాడులు చేసిన తర్వాత ఇజ్రా యెల్ హెజ్‌బొల్లా స్థావరాలపై కన్నేసింది. ముందు హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలను ధ్వంసంచేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. వీటిలోనే హెజ్‌బొల్లా ఇంటెలిజెన్స్ కేంద్ర కార్యాలయం కమాండ్ సెంటర్ కూడా ఉంది. గాజాలో యుద్ధం ప్రారంభం అయిన ప్పటి నుంచి లెబనాన్ సరిహద్దులనుంచి హెజ్‌బొల్లా దాడులు ప్రారంభించింది. ఈ రెండుగ్రూపులమధ్య భీకర యుద్ధం కొనసాగుతూనే ఉంది. ముందురోజే ఇజ్రాయెల్ ఉత్తర గాజా పట్టణం బీట్ లహియాపై దాడిచేయడంతో 73 మంది చనిపోయారు. గాజాలోని సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ ఒక ప్రకటనచేస్తూ రెండువారాల్లోనే తమ ఉత్తర ప్రాదేశికంలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులవల్ల 400 మందికిపైగా చనిపోయారని వెల్లడించింది. హమాస్ నేత యాహ్యా సిన్వర్ మరణంతో ఈప్రాంతంలో మరింతగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఇజ్రాయెల్ విమానాలు దక్షిణగాజాలో కరపత్రాల ను విడుదలచేసాయి. ఈ చిత్రాల్లో సిన్వర్ చిత్రం తో పాటు ఇకపై గాజాలో హమాస్ ఎంతమాత్రం పాలించలేదని వ్యాఖ్యలు పోస్టుచేసింది.

## ఇరాన్‌పై వైమానిక దాడులకు ఇజ్రాయెల్ సన్నాహాలు

### రహస్యపత్రాలు లీక్‌చేసిన అమెరికా గూఢచార ఏజెన్సీ



**న్యూఢిల్లీ,అక్టోబరు 20:** ఇరాన్‌పై దాడికి సంబంధించిన ప్రణాళికలు వేసిన అత్యంత రహస్యమైన ఇజ్రాయెల్ డాక్యుమెంట్లను అమెరికా నిఘా వర్గాలు విడుదలచేసాయి. ఇరాన్‌పై దాడికి సంబంధించి ఈపత్రాల్లో మొత్తం ఉన్నట్లు న్యూయార్క్‌కు చెందిన నేషనల్ జియోటస్‌పేషియల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ప్రకటించింది. అమెరికా నిఘా శాటిలైట్లనుంచే ఈసమాచారం సేకరించినట్లు వెల్లడించింది. ఈనెల 15,16 తేదీలతో ఉన్న ఈ రెండు డాక్యుమెంట్లులో ఇరాన్ సానుకూల సెంటిమెంట్లకు సంబంధించిన వివరాలున్నాయి. టెలిగ్రామ్ ఛానెల్‌లో వీటిని విస్తృతంగా చెలామణి చేసారు. వాటిలో ఒక డాక్యుమెంట్‌లో ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెఇల్ ఎయిర్‌ఫోర్స్ సన్నాహాలుచేస్తున్నట్లు ఉంది. ఇందుకోసం రిహార్సల్స్ కూడా ప్రారంభించిందని, గగనతలంలోనే ఇంధనం నింపుకునే టెక్నాలజీతో సహా తనిఖీలు, రక్షణ మిషన్లు అన్నింటిని సిద్ధంచేస్తోందని, క్షిపణి వ్యవస్థలను రిపొజిషన్ చేస్తోందని ఇరాన్ పై గగనతలం నుంచి దాడులు చేసేందుకు వీలుగా ఈ కసరత్తులున్నట్లు నిఘా ఏజెన్సీ వివరించింది. రెండో డాక్యుమెంట్‌లో వ్యూహాత్మకప్రాంతాలకు ఇజ్రాయెల్ తన మొత్తం మిలిటరీ ఆయుధ సంపత్తిని తరలిస్తున్నట్లు స్పైఏజెన్సీ వివరించింది. అయితే ఈ లీకులపై అమెరికా అధికారుల్లోనే రెండు వర్గాలుగా చీలిపోయారు. అత్యంత గోప్యత కలిగిన పత్రాలు కావడంతో ఈ లీకులను కొందరు కొట్టిపారేస్తే కొందరు ఖచ్చితత్వం ఉన్నదని వాదిస్తున్నారు. నవంబరులో జరిగే ఎన్నికలు దృష్ట్యానే అమెరికా ఇపుడు ఈ డాక్యుమెంట్ల లీక్‌పై ఇరకాటంలోపడింది. ఈ లీకులతో ఇపుడు మధ్యప్రాచ్యంలో మరింతగా ఉద్రిక్తతలు పెరుగుతాయని అమెరికా రక్షణ అధికారులు పేర్కొంటున్నారు. జర్మనీ పర్యటనకు వెళుతున్న క్రమంలో అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇదే ప్రశ్నలు మీడియా వేసినపుడు అవును అవును అని క్లుప్తంగా సమాధానం ఇవ్వడం ఈ డాక్యుమెంట్ల లీకులకు మరింత బలాన్నిచ్చింది. ఈ లీకుల్లో ఉన్న మూలాలు మాత్రం బయటికి రావడం లేదని, అమెరికాలోని దిగువస్థాయి ఉద్యోగి ఈ పత్రాలను సాధించి ఉండవచ్చని చెపుతున్నారు. పెంటగాన్; అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఇందుకు సంబంధించి విచారణ ప్రారంభించాయి. ఎఫ్‌బిఐ కూడా ఈడాక్యుమెంట్లు ఎలా లీక్ అయ్యాయన్న అంశంపైనే దర్యాప్తు ప్రారంభించాయి.

## దాడులకు ముందు సొరంగంలో గడిపిన సిన్వర్



**గాజాసిటీ, అక్టోబరు 20:** ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడుల్లో హమాస్ మిలిటెంట్ అధినేత యాహ్యాసిన్వర్ సొరంగాల్లోని కదలికలకు సంబంధించిన విడియోలను విడుదలచేసింది. ఒక సొరంగ మార్గంలోని సిన్వర్ ఆతడిభార్య వెళుతున్నట్లు విడియోలో కనిపించింది. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ నాటి దాడులకు కొన్ని గంటలముందు సిన్వర్ ఈసొరంగంలోకి వెళ్లి దాక్కునట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. సిన్వర్ ఆతడిభార్య పిల్లలు కలిసి పలు వస్తువులను పట్టుకుని సొరంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ఈ విడియోలో ఉంది. ఈ సొరంగం ఆతడి ఇంటి కిందనే ఏర్పాటుచేసుకున్నాడని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగేరీ అన్నారు. దాడుల తర్వాతనుంచి ఈసొరంగంలోనే సిన్వర్ ఎక్కువ కాలం గడిపాడు. తమదళాల తనిఖీల్లో దొరికిన నగదు పత్రాలకు సంబంధించిన ఫోటోలు కూడా హగేరి మీడియాకు విడుదలచేసాడు. ఇక ఐడిఎఫ్ విడుదలచేసిన విడియోలో సిన్వర్‌భార్య చేతిలో ఒక హ్యాండ్‌బాగ్ ఉందని దీనివిలువ 26 లక్షలకుపైగా ఉంటుందని ఇజ్రాయెల్ అధికారి తెలిపారు. గాజాలోని ప్రజలు కనీస అవసరాలకు సొమ్ములేక ఇబ్బందిపడుతుంటేసిన్వర్ ఆతడిభార్యకు డబ్బుపై ఉన్న ప్రేమకు ఇదొక ఉదాహరణ అని చెప్పాడు. కాగా గతేడాది దాడులకు సూత్రధారి సిన్వర్ అని గుర్తించిన ఇజ్రాయెల్ ఆతడిని మట్టుబెట్టే ఏకైక లక్ష్యంతో పనిచేసింది. ఈ దాడుల్లోనే గతవారంలో సిన్వర్ మృతిచెందాడు. డిఎన్ఎ పరీక్షలతో మృతిచెందిన వ్యక్తి హమాస్ చీఫ్ యాహ్యాసిన్వరేనని ఇజ్రాయెల్ ప్రధాని సైతం ప్రకటించారు.

21-10Pg6exHMNWJQE.qxd:21-10Pg6exHMNWJQE.qxd 1/1/02 8:51 AM Page 1



# అదుపులోకొచ్చిన డయేరియా

## డయేరియా వల్ల మరణించింది ఒక్కరే

### తాగునీటి కాలుష్యమే డయేరియా ప్రబలడానికి కారణం

### వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు

**సచివాలయం. అక్టోబరు 20, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ, స్థానిక వైద్య సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్లవిజయనగరం జిల్లా గుర్లలో డయేరియా అదుపులోకి వచ్చిందని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డయేరియా ప్రబలిన ప్రాంతానికి వెంటనే పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిని విజయనగరం జిల్లాకు హుటాహుటిన పంపించి అక్కడ పరిస్దితిని ఆమె పర్యవేక్షిస్తున్నారన్నారు. అదేవిధంగా కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్‌ను కూడా విజయనగరం జిల్లాకు పంపించామన్నారు. స్దానిక వైద్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి డయేరియా వ్యాప్తికి గల కారణాలపై అధ్యయం చేసి సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. తాగునీటి నమూనాలను ప్రయోగ శాలకు పంపించగా కలుషితమైనట్లు తేలిందన్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతంలో ప్రజలు బహిరంగ మల విసర్జన చేయడం వలన భూగర్భ జలం కలుషితమయిందన్నారు. నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన నీరు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదిన ఒక కేసుతో డయేరియా కేసులు మొదలు కాగా, 14న 55 కేసులు, 15న 65 కేసులు నమోదయినట్లు తెలిపారు. 16వ తేదిన 40 కేసులు, 17న 32 కేసులు, 18న 8 కేసులు, 19వ తేదిన ఒక్క కేసే నమోదయి డయేరియా తగ్గుముఖం పట్టిందన్నారు. 53 మంది ప్రస్తుతం చికిత్స పొందుతుండగా వీరిలో గుర్ల జిల్లా పరిషత్ మైస్కూల్‌ల్లో 17 మంది, వైజాక్ కేజిహెచ్, విజయనగరం జిజిహెచ్, ఘోషా ఆసుపత్రి, పిహెచ్‌సి చిపురపల్లిలలో 36 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. గుర్ల మండలంలో డయేరియా వలన ఒక్కరు మాత్రమే చనిపోయారని, ఏడుగురు పలు ఇతర వ్యాధులతో మరణించారన్నారు. స్దానికంగా పరిస్దితుల్ని పర్యవేక్షిస్తున్న పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి నివేదికను రూపొందించి వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబుకు పంపారు. ఈ నివేదికను పరిశీలించి ముఖ్యమంత్రి కార్యాలయానికి వివరాలతో కూడిన సమాచారాన్ని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబు అందించారని అధికారులు తెలిపారు.



భక్తులనడిగి సౌకర్యాల కల్పనపై వివరాలు తెలుసుకుంటున్న ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇఓ

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 20, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన పూజలు జరిపారు. స్వామివార్లకు దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం చేశారు.

**ఆగమోక్తంగా సంకటహరచతుర్ది:** దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్ది సందర్భంగా ఆదివారం వినాయక స్వామివార్లకు, సిద్ది, బుద్ది అమ్మవార్లకు అభిషేకాది క్రతువులు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**భక్తుల సంతృప్తి :** ఆదివారం సందర్భంగా దుర్గమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ ఆలయానికి విచ్చేసి అక్కడ భక్తుల సౌకర్యకల్పనపై ఇఓ కెఎస్ రామారావుతో చర్చించారు. భక్తులనడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులు సౌకర్యాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**లిఫ్ట్‌చైర్ పరిశీలన:** దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే వృద్దులు, వికలాంగుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చైర్‌ను ఇఓ కెఎస్ రామారావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ వృద్దులు, వికలాంగులు ఈ లిఫ్ట్‌చైర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. **అలరించిన కర్నాటక సంగీతం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కళావేదికపై ఎ సింధూజ , సిరి చందన, పద్మప్రియలు, మహాగణపతిం, మామవయ శ్రీ సరస్వతి, కంజదళాయతాక్షి కామాక్షి, అమ్మమ్మ ఏమమ్మ అంటూ కొనసాగిన కర్నాటక సంగీతం భక్తులను అలరించింది.



లిఫ్ట్‌చైర్ పరిశీలిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# అనన్య ప్రాజెక్ట్ ఎండిపై చీటింగ్ కేసు నమోదు

## కోట్లాది రూపాయలు మోసగించారని ఫిర్యాదు

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 20, ప్రభాతవార్త:** చెప్పిన మాట తప్పడమే కాకుండా ఒప్పందం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకుండా, కోట్లలో డబ్బులు తీసుకుని తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 10లో హెచ్ఎస్ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ధీరజ్ 2018లో అబ్దుల్లాపూర్‌మెట్‌లోని 34 ఎకరాల స్థలాన్ని అనన్య ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇందుకుగాను రూ. 8.37 కోట్లను అనన్య ఎండి రాజ్‌కుమార్‌కు చెల్లించాడు. తర్వాత రాజ్‌కుమార్ ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు ఇచ్చిన వారిని బెదరింపులకు గురిచేశాడు. దీంతో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. రాజ్‌కుమార్ అక్రమాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు రాజ్‌కుమార్‌పై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మలేసియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:**మలేషియా తెలంగాణ అసోసియేషన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహిం చనున్న దశాబ్ది ఉత్సవాలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరు కావాలని ఆసోసియేషన్ ఆహ్వానించింది. వచ్చే నెల నవం బర్ 9న మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ దశాబ్ది ఉత్స వాలకు మలేసియాలోని తెలంగాణ వాసులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపింది. హైదరాబాద్‌లోని నందినగర్‌లో కెటిఆర్ నివాసంలో మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కెటిఆర్‌కు ఆహ్వానం అందించారు. కేవలం మలేషియాలోని తెలంగాణ వాసులే కాకుండా అనేక దేశాల నుంచి ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా తెలంగాణ ప్రముఖులు హాజరు కానున్నారని కెటిఆర్‌కి తెలియజేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించినందుకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# స్వర్ణముఖి నదీ హారతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## కార్తీక మాసంలో ప్రతి భక్తునికి సుదర్శనం కల్పించాలి: ఇఓ ఆజాద్ దిశానిర్దేశం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 20 ప్రభాతవార్త:** ప్రతి ఏటా జీవనది స్వర్ణముఖి నదిలో కార్తీక మాసంలో నిర్వహించే నదీ హారతులను నభూతో అన్నట్లు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పిలుపు నిచ్చారు. ఆయన ఆలయ అర్చకులు, వేదపండితులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులకు దిశ దెశ నిర్దేశం చేసారు.గత ఐదేళ్ళ నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఉత్తర వాహిని స్వర్ణముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులను' నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే పుష్కరాలను శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణముఖి నదిలో ఏడాది కొక సారి నిర్వహిస్తున్నారు.

**కార్తీక మాసం ప్రతి భక్తునికి సుదర్శనం కల్పించాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం మహిళల మనోభావాలకు అనుగుణంగా దర్శనాలు, దీపాలు వెలిగించుకొనుటకు అవకాశం,అలాగే ఉదయం ఆలయం తీసినప్పటి నుంచి రాత్రి ఆలయం మూసే వరకు వచ్చిన ప్రతి భక్తునికి ప్రసాదాలను అందించాలని సమీక్షా సమావేశంలో ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు.ఆలయ అర్చకులు,సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాల కాంతితోముస్తాబు చేయాలని ఈ శక్తితో మనం చేపట్టే అభివృద్ది కార్యక్రమాలకు బలం చేకూరుతుందన్నారు.కార్తీక మాసం గతం కన్నా భిన్నంగా ఆలయాలను విద్యుత్ దీకరణకు అవకాశం కల్పించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ చంద్రశేఖర్ ఆజాద్

**ప్రసాదాలు అందించాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తీక మాసం వచ్చే ప్రతి భక్తునికి ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పని సరిగా ప్రసాదాలు అందించాలన్నారు.ఇటీవల పార్వేట ఉత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు ప్రసాదాలు ఇవ్వకుండా తనకు మాత్రం నీటి బాటిల్స్ ఇవ్వటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. కార్తీక మాసంలో అలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క ఆగా ఒక్కొక్క సోమవారం ఒక్కొక్క కోనేరులో దీపాలు వెలిగించాలని ఇందులో భక్తుల భాగస్వామ్యం అవసరం అన్నారు. పట్టణంలో నారద పుష్కరిణి, వైష్ణవ కోనేరు భరద్వాజ తీర్థం ఉందని అయితే శుకబ్రహ్మాశ్రమం వద్ద ఓ కోనేరు శిథిలావస్తకు చేరిందని కార్తీక మాసంలో ఇక్కడ కనీసం దీపాలు వెలిగించుటకు సిద్దం చేయాలని సూచించారు. అలంకరాల్లో తాను రాజీ పడనన్నారు. శివయ్యకు అగ్నితో చేసే ఆరాధనతోనే శివయ్య శక్తిని ఇస్తారని శివం టు శివం రోడ్డు, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి స్పందించాలని ఇఓ సూచించారు.

**లక్ష దీపారాధనకు మూలవిరాట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష కుంకుమార్చన, దీపారాధనకు సంబంధించి ఇఓ అర్చకులను ప్రశ్నించగా ఉత్స వర్లకు మాత్రమే చేస్తున్నట్లు చెప్పగా అలాకాదని మూలవిరాట్టుకు నిర్వహించాలన్నారు.

ఈ అంశానికి సంబంధించి వైదిక కమిటి చర్చించి ఈ ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే లక్ష దీపారాధన,కుంకుమార్చనలో మూలవిరాట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇఓ అభిప్రాయపడ్డారు.అలాగే ఆలయంలో నిత్యం వేద పారాయణం ఎంతో అవసరం అన్నారు.

# శ్రీకాళహస్తి ఇండోర్ స్టేడియంకు మహార్దశ కల్పిస్తాం

## ఆధునీకరణకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాం: శాప్ ఛైర్మెన్ రవికుమార్

**శ్రీకాళహస్తి,అక్టోబరు 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో 2019లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో రూ.1.5కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను వైకాపా ప్రభుత్వ హయాంలో మందుబాబుల అడ్డాగా మార్చారని రాబోవు రోజుల్లో స్టేడియంకు వైభవాన్ని తీసుకువస్తామని,మహర్ధశ కల్పిస్తామని శాప్ ఛైర్మెన్ రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తిలో పర్యటించారు. ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన శ్రీవిద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇక్కడ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి క్రిడాకారులను ప్రోత్సహించుటకు రూ.కోట్లు వెచ్చించి స్టేడియం నిర్మిస్తే రూపు రేఖలు మారిపోయి ఉన్నాయని తనకు బాధాకరంగా ఉందన్నారు.గతంలో ఈ ప్రాంతానికి చెందిన నాయకుడు రెండు సార్లు శాప్ ఛైర్మెన్‌గా ఉన్నారని రవి కుమార్ వివరించారు. మందుబాబుల అడ్డాగా మారినస్పోర్ట్స్ కాంప్లెక్సును ఆధునీకరించుటకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు.



శ్రీకాళహస్తిలో శిథిలావస్థకు చేరుకున్న ఇండోన్‌స్టేడియంను పరిశీలిస్తున్న శాప్ ఛైర్మెన్, ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

**ఎంఎల్ఏ ముందు చూపున్న నాయకుడు:** ఈ సందర్భంగా రవి కుమార్‌మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముందు చూపున్న నాయకుడు ఇక్కడి స్పోర్ట్స్ స్టేడియం గురించి తనకు వివరించి ఒక సారి పరిశీలించాలని కోరారన్నారు. తాను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితో కలసి పరిశీలించామన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన కోట్ల నిర్మాణాలు నిరుపయోగంగా మారిందన్నారు.ఇకనకడ బ్యాడ్మింటన్, టెన్నిస్ లాంటి ఇ ండోర్ గేమ్‌లను ఆడుకొనుటకు శిక్షణ పొందుటకు అనుకూలంగా తీర్చి దిద్దుటకు ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు.

**ఆడుకుందాం అంధ్రాలో కూడా పట్టించుకోలేదు: సుధీర్‌రెడ్డి:** గత వైకాపా ప్రభుత్వం అడుకుందాం ఆంధ్రా అంటూ హంగామా సృష్టించారని అయితే వచ్చిన నిధులు ఏమయ్యాయో ఏమో కానీ శ్రీకాళహస్తిలోని స్పోర్ట్స్ స్టేడియంను మాత్రం వైకాపా మందుబాబుల అడ్డాగా మార్చారన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కోటిన్నర మంజూరు చేసి ఇక్కడ ఇండోర్‌స్టేడియం ఆటలకు ప్రోత్సహిస్తూ నేడు యువతను ఆసక్తిగా ఆకర్షిస్తున్న క్రికెట్ స్టేడియంను నిర్లక్ష్యం చేసారన్నారు.గోపాలకృష్ణారెడ్డి ఆశయాలను ఆచరింపజేయుటకు ఆయన తనయుడుగా ప్రభుత్వం నుంచి ప్రత్యేకనిధులు సాధిస్తామన్నారు.

ఇక్కడ అన్ని వసతులు కల్పించి ఇండోర్ గేమ్స్ తో పాటు షటిల్,వ్యాయమం చేసుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని క్రీడా పరికరాలు శాప్ సంస్థ నుంచి నిధులు సాధించుటకు ఛైర్మెన్‌ను అభ్య ర్థిస్తున్నట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్,మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మిన్నల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# టి. పోలీస్‌లో ఎపి అధికారుల జోక్యంతో ముదురుతున్న పదోన్నతుల రగడ

## సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రిని వేడుకున్న 1989, 1991 బ్యాచ్ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో పదోన్నతుల విషయమై ఎపి అధికారుల జోక్యం కారణంగా మరోమారు వివాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఎపి రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత రెండు రాష్ట్రాల హోం బాధ్యతలను ఎపి పదేళ్లపాటు పర్యవేక్షించేలా కేంద్రం నిర్ణయం తీసుకోవడం తెలం గాణ పోలీసులకు శాపంగా మారింది. అడ్డగోలుగా జోన్లను విలీనం చేయడం, ఇష్టానుసారం పదోన్నతుల జాబితాను రూపొందించడం, సీనియారిటీని తుంగలో తొక్కడం వంటి అనేక కారణాల వల్ల రాష్ట్ర పోలీసు శాఖలో ఇంతకుముందు 1985 బ్యాచ్ ఎస్ఐలు తీవ్రంగా నష్ట పోగా ఇప్పుడు 1989, 1991 బ్యాచ్ అధికారులు కూడా నష్టపోవాల్సి వస్తోంది. 1989 బ్యాచ్ అధికారుల్లో సర్వీసులో వున్న కొద్దిమంది నాన్ కేడర్ ఎస్పీ కోసం, 1991 బ్యాచ్ అధికారులు అదనపు ఎస్పీ కోసం ఏళ్ల తరబడి వేచిచేస్తున్నా వారి కోరిక నెరవేరేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో తమ సమస్యను పరిష్కరిం చాలని, ఈ విషయంలో ఎపి సర్కారుతో మాట్లాడాలని ఈ రెండు బ్యాచ్‌ల అధికారులు సిఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు దాటినా టి. పోలీసుల కష్టాలు మాత్రం ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. ఇలా జరగడానికి అనేక కారణాలు వున్నా తెలంగాణ పోలీసుల పదోన్నతుల జాబితాను రూపొందించడం, దీనికి సంబంధించిన ప్రక్రియను చేబట్టేందుకు పదేళ్ల పాటు ఎపికి అధికారాలు అప్పగిస్తూ ఉమ్మడి ఎపి రెండు రా ష్ట్రాలుగా విడిపోయిన నాడు కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఇది పెద్ద సమస్య కాదని టి.పోలీసులు భావించినా కాలం గడిచేకొద్దీ ఇది కాస్త బ్రహ్మ రాక్షసిని మించి పోయింది. మొదట్లో 1985 బ్యాచ్ అధికారులు దీనివల్ల తీవ్రంగా నష్ట పోయారు. అప్పట్లో ఎసిపిలుగా వున్న ఆ బ్యాచిలో చాలా మంది అదే ర్యాంకుతో పదవీ విరమణ చేయగా కొందరు మాత్రమే అదనపు డిసిపి, నాన్ కేడర్ ఎస్పి వరకు వెళ్లగలిగారు. ఆ తరువాత 1989 బ్యాచ్ అధికారుల వంతు వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయానికి ఈ బ్యాచ్‌లో అందరు ఎసిపిలుగా వున్నారు. ఇందులో అతికొద్ది మంది మాత్రమే ఇప్పుడు నాన్ కేడర్ ఎస్పీలుగా వుండగా మెజారిటీ అధి కారులు ఇంకా అదనను ఎస్పీలుగానే వున్నారు. వీరి తరువాత 1991 బ్యాచ్ అధికారుల పరిస్థితి మరీ దారుణంగా వుంది. ఈ బ్యాచ్‌లో అతికొద్ది మంది మాత్రమే అదనపు ఎస్పీలుగా వుండగా చాలా మంది ఎసిపిలుగా వున్నారు. ఐదారుగురు నాన్ కేడర్ ఎస్పీ వరకు వెళ్లారు. 1989 బ్యాచ్‌లో చాలా మంది పదవీ విరమణ చేయగా 1991 బ్యాచ్‌లోనూ కొందరు పదవీ విరమణ చేయగా మరికొందరు త్వరలో చేయనున్నారు. ఇలా జరగడానికి ఎపి అధికారుల కక్ర పెత్తనం ప్రధాన కారణమని టి. పో లీసు అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇక్కడి అధికారుల సీనియారిటీని, పదోన్నతులను ఇక్కడే నిర్ణయించాల్సి వుండగా ఎపిలో నిర్ణయించడం సరైంది కాదని టి.పోలీసు అధికారులం టున్నారు. సీనియారిటీ జాబితాను చిందరవందర చేయ డం, పదోన్నతుల జాబితాను ఇష్టానుసారం మార్చడం వల్ల అర్హులై న అనేక మందికి పదోన్నతులు రావడం లేదని టి.పోలీసు అధికారులంటున్నారు. ఈ విషయంలో తాము నెత్తీనోరు మొత్తుకుంటున్నా ప్రయోజనం వుండడం లేదని వారు వాపోతున్నారు. ఆఖరుకు విధిలేక కొందరు కోర్టులను ఆశ్రయించారని వారు తెలిపారు. ఇప్ప టికే అనేకమంది అర్హత వున్నా పదోన్నతులు రాకుండానే పదవీ విరమ ణ చేశారని, త్వరలో మరికొందరు ఇదే విధంగా విశ్రాంత ఉద్యోగులుగా మారనున్నారని టి. పోలీసు అధికారులంటున్నారు. తమ తరువాత 1995, 1996 ఆ తరువాతి బ్యాచ్‌ల అధికారులకు కూడా ఇదే గతి పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎపి సర్కారుతో మాట్లాడాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని టి. పోలీసు అధికారులు సిఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు.

# ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవించాలి

## వారికి ప్రత్యేక గుర్తింపు : ఎంపి ఈటల రాజేందర్

### సంఘాల ఏర్పాటుతో ఆర్యవైశ్యులు ఏకతాటిపైకి రావాలి: మాజీ ఎంపి గిరీష్ సంఘీ

**కీసర, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవించాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కీసరలోని కెబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బెలిదే రమేష్‌గుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, వారు ఆదర్శంగా ఉంటూ ఇతరులకు మేలు చేస్తారని ఆయన అన్నారు.

కులవృత్తిని నమ్ముకుని గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న కొన్ని ఆర్యవైశ్య కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని వారిని గుర్తించి ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. మానవసేవే మాధవసేవ అన్నట్టుగా ఆర్యవైశ్య కుటుం బాలు విరాళాలు ఇస్తుంటాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆర్యవైశ్యులకు సంఘాలు చేదోడు వాదోడుగా ఉంటూ ఆదుకుంటే వారి పిల్లల చదువులకు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతోనే ప్రతి గ్రామంలో సామా జిక సేవా కార్యక్రమాలు కొనసాగు తాయ ని, వైశ్యులతోనే తాము అభివృద్ధి బాట లోకి వచ్చామని అన్నారు.

ఆర్యవైశ్య లంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాల్లో సైతం రాణించాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలు భవిష్యత్తులో 14 నియోజకవర్గాలుగా మారనున్నాయని, గ్రేటర్ హైదరా బాదులోని 150 డివిజన్లు 400 డివిజన్లుగా ఏర్ప డుతున్నాయని, కార్పొరేటర్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యే అవకాశం కల్పించుకోవాలని సూచించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు గిరిష్ సంఘీ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు.

సంఘాల ఏర్పాటుతో ఆర్యవైశ్యులంతా ఏకతాటిపైకి రావాలని అ న్నారు. ఆర్యవైశ్యుల సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు పార్శి ప్రకాష్‌గుప్తా, నూతన కార్యదర్శి నాగేష్‌గుప్తా, ఆర్యవైశ్య నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ రాజ్యసభ సభ్యుడు గిరీష్ సంఘీని సన్మానిస్తున్న జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా తదితరులు



## రాజీ లేని విప్లవ యోధుడు గద్దర్

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


వివరాలు 8లో..



## రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హోమం

వివరాలు 8లో..

# కోడూరు భూములపై రాబందులు



- భూసేకరణ ముసుగులో కోట్లాది రూపాయలకు స్కెచ్
- నాడు భూ దందాను వెలికి తీసిన మాజీ ఎమ్మెల్యే
- నేడు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న వైనం
- చక్రం తిప్పుతున్న రెవెన్యూ అధికారి

> ప్రభుత్వం మారినా భూ దందాలు మాత్రం ఆగలేదు. భూ ఆక్రమణలకు నాడు వైసీపీ నాయకులు పాల్పడితే, నేడు ఆ బాధ్యతను కొందరు కూటమి నాయకులు స్వీకరించారు. మండలంలోని కోడూరు గ్రామంలో సుమారు 40 ఎకరాల భూమిపై నాటి వైసీపీ నాయకులు కన్నేశారు. భూ సేకరణ ముసుగులో బినామీ పేర్లతో కొట్టేయాలనే పన్నాగం పారలేదు.



**అనకాపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**

సాగులో ఉన్న రైతుల పేర్లతో పాటు కొన్ని బినామీ పేర్లను కలిపి నష్టపరిహారం పొందేందుకు ప్రయత్నాలు చేశారు. దీనిపై సాగులో ఉన్న రైతులు హైకోర్టు ను ఆశ్రయించారు. దీనిపై ఒక మాజీ ఎమ్మెల్యే కూడా జిల్లా కలెక్టర్ కు ఈ విషయమై ఫిర్యాదు చేసారు. ఇపుడు ప్రభుత్వం మారింది. మళ్లీ కోడూరు భూములు తెరపైకి వచ్చాయి. గతంలో బినామీ పేర్లపై ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఇపుడు భూ దందాకు శ్రీకారం చుట్టారు.

**అసలు రైతులు ఎవరు ?**

ఈ భూములలో చాలాకాలంగా 37 మంది రైతులు సాగు లో ఉన్నారు. 2016లో రైతులు అప్పటి జిల్లా కలెక్టర్ యువరాజు కు అర్జీలు పెట్టుకున్నారు. ఆయన ఆర్డీవో కు ప్రొసీడింగ్ ఆర్డర్స్ కూడా ఇచ్చారు. ఆర్డీవో సారధ్యంలో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది భూములు సర్వే చేసి లబ్దిదారులను గుర్తించారు. ఎంపిక చేసిన లబ్దిదారులపై గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో జాబితాను ఖరారు చేసారు. 2017లో లబ్దిదారులకు

- తరువాయి 8లో..



## విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ ఇంట్లో ముగిసిన ఈడీ సోదాలు

- మిగతా 8లో..








## గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!

మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోం

ప్రజలు, మహిళలతో కలిసి పోరాటాలకు దిగుతాం

ప్రెస్‌మీట్‌లో వరుదు కళ్యాణి హెచ్చరిక

వివరాలు 8వ పేజీలో



## 25న రౌండ్ టేబుల్ సమావేశం

వివరాలు 8లో..



ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్కడు... పోలీస్

నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం

- మిగతా 8లో..



## బంగాళాఖాతంలో 'దానా' తుపాను... ఏపీలో మళ్లీ వర్షాలు

- మిగతా 8లో..



## అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్

ఎంపీ సీఎం రమేష్..

- మిగతా 8లో..








## పిడుగుపడి... 20 పశువులు మృత్యువాత

- మిగతా 8లో..



పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు

8లో




## రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హోమం



నక్కపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈరోజు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హోమం నిర్వహించారు. హోం మంత్రి వంగలపూడి అనిత హోమంలో పాల్గొని, వివిధ శాస్త్రోక్తంగా పూజా క్రతువులు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను

## వేటాడటం నేరం : ఎస్ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి అక్టోబర్, 20, ప్రభాతవార్త

పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడటం నేరమని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. ఆదివారం జడ్డంగి చైతన్యనగర్ లో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ యువత గంజాయి, సారా మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సూచించారు. సారా, గంజాయితో పట్టుబడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం నేరమని వివరించారు. గంజాయి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ కు కాని, తన నెంబర్ 9440900766, సి.ఐ 9440900764 కు తెలియజేయవచ్చునని అన్నారు. సమాచారాన్ని చెప్పే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్.ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## 25న రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం అభివృద్ధి – ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్లో ఈనెల 25 వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా అధికారులతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. భీమిలి ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, జిల్లా కలెక్టర్ శ్రీ హరేందిర ప్రసాద్ తో పాటు జిల్లా అధికారులు ఇందులో పాల్గొంటారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ, ఆనందపురం, భీమిలి తదితర ప్రాంతాల కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాల్సి ఉంది. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే సమయానికి ఈ ప్రాంతాల్లో సమాంతరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి కూడా రూపకల్పన చేయాల్సిన ఆవశ్యకత ఉంది. వీటితో పాటు పెండింగ్ సమస్యల పరిష్కార వేదికగా ఈ సమావేశం భవిష్యత్ భీమిలి సహా విశాఖ సిటి అభివృద్ధికి దిశ నిర్దేశం చేస్తుంది.

## రాజీ లేని విప్లవ యోధుడు గద్దర్

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

విప్లవ ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేసిన గద్దర్ ను అభ్యుదయ వాదులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ బహుజన కళామండలి ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం టీ.ఎల్.ఎన్. సభా హాల్ లో ఆదివారం జరిగిన "ప్రజా యుద్ధనౌక గద్దర్ యాదిలో" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గద్దర్ పాటల శైలి జన బాహుళ్యానికి ఎంతో చేరువైందని పేర్కొన్నారు. జీవితమంతా సమాజహితాన్ని కోరుకున్న గద్దర్ ను ఆదర్శంగా తీసుకుని అనేకమంది అభినవ గద్దర్ లు వచ్చారన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న దేవీశ్రీ వంటి కొత్త తరాన్ని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహారావు, జాన్, ప్రేమానందం, ఎన్.విజయ్ మోహన్, గద్దర్ కుమార్తె వెన్నెల, టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు







విశాఖ క్రైం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

బీచ్ రోడ్ లోని పోలీస్ మెస్ వద్ద సోమవారం ఉదయం జరగనున్న పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అమర పోలీసు వీరుల స్మృతి స్థూపం వద్ద జరుగుతున్న పెరేడ్ ప్రాక్టీసును నగర పోలీస్ కమీషనర్ డా.శంఖబ్రత స్వయంగా పరిశీలించారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు చేసిన పెరేడ్ ప్రాక్టీసు బీచ్ రోడ్డులోని సందర్శకులను ఆకట్టుకుంది. నగర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి పెరేడ్ ప్రాక్టీసును పరిశీలించిన సిపి, సోమవారం జరగనున్న కార్యక్రమం కోసం చేపడుతున్న సన్నాహాలు కూడా పరిశీలించారు. పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఆయన సిబ్బందికి తగు ఆదేశాలను జారీ చేశారు. రిహార్సల్సును సందర్శించినప్పుడు సిపితో పాటు ఏసీపీలు సిఐలు కూడా ఉన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వివాహిత దుర్మరణం

విశాఖ క్రైం, అక్టోబర్, 20, ప్రభాతవార్త





నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి అక్కయ్యపాలెం జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో వివాహిత అక్కడకక్కడే దుర్మరణం చెందారు. కంచరపాలెం, బర్మా కాలనీకి చెందిన ఈశ్వరరావు, అతని భార్య సంతోషి ద్విచక్ర వాహనంపై ఎండాడలోని బంధువుల ఫంక్షన్ కు మోటారు బైక్ పై ఆదివారం మధ్యాహ్నం బయలుదేరారు. అక్కయ్యపాలెం జాతీయ రహదారి గుండా మద్దిలపాలెం వైపు వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న టిప్పర్ లారీ ఢీ ఢీకొంది. ఈ సంఘటనలో బైక్ పై వెనక కూర్చున్న సంతోషి లారీ వెనుక చక్రాల క్రింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ట్రాఫిక్ సి ఐ అమ్మినాయుడు ఆధ్వర్యంలో నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ వాణిశ్రీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### క్రీడలతో పాటు చదువులో

## ప్రతిభ ఉంటేనే మంచి ఉపాధి

### ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్




విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

క్రీడలతో పాటు చదువులో ప్రతిభఉంటే మంచి ఉపాధిఅవకాశాలు వస్తాయణి ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ అన్నారు. ఆదివారం ఏయూ సిల్వర్ జూబ్లీ మైదానంలో ఉన్న బాస్కెట్ బాల్ కోర్టు లో ఏయూ ఇంటర్ కాలిజియట్ బాస్కెట్ బాల్ పురుషులు పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. మిసెస్ ఎవిఎన్ కళాశాలకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల క్రీడాకారులుకు మధ్యజరిగిన ఫైనల్స్ లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టుకు 28 పాయింట్లు, ఏవిఎన్ కళాశాలకు 34 పాయింట్లు వచ్చాయి. ఈ పోటీల్లో ఏవిఎన్ కళాశాల ప్రధమస్థానంలోను, ద్వితీయ స్థానంలో ఇంజనీరింగ్ కళాశాల నిల్చింది. మూడవ స్థానాంకు ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్కు డాక్టర్ ఎల్బి కళాశాలకు జరిగిన మ్యాచ్ లో ఏయూ ఆర్ట్స్ కు 44 పాయింట్లు, డాక్టర్ ఎల్బి కళాశాలకు 34 పాయింట్లు వచ్చాయి. ఈ పోటీల్లో మూడవ స్థానం ఏయూ ఆర్ట్స్ కళాశా కైవసం చేసుకుంది. ఈసందర్భంగా క్రీడాకారులను ఆచార్య విజయమోహన్ అభినందించారు. అనంతరం ఏయూ ఇంటర్ యూనివర్శిటి జట్టు ఎంపికలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం కమిటి సభ్యులు బాస్కెట్ బాల్ కోచ్ బి. రామయ్య, కోచ్ రామచందర్, పిడి డాక్టర్ లక్ష్మణ రెడ్డి, ఎవిఎన్ కళాశాల వ్యాయామ విద్యావిభాగం విభాగాధిపతి గోపీకృష్ణ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, పరిశోధకులు సురేష్, దయా ఎంపిఈడీ విద్యార్థులు, వివిధ కళాశాల పీడీలు పాల్గొన్నారు.

## గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, ప్రమాదకరస్థాయికి చేరాయని, ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయని వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం, సీఎం ఉన్నారా? అని ఆమె మండిపడ్డారు. వరసగా అత్యాచార ఘటనలు, దారుణహత్యలు జరుగుతున్నా హోం మంత్రి కానీ, ఆడపిల్లల రక్షణకు కంకణం కట్టుకున్నానని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ స్పందించడం లేదని దుయ్యబట్టారు. నాలుగు నెలలకే మహిళల రక్షణను గాలికి వదిలేశారన్న ఎమ్మెల్సీ, దిశ యాప్ ఉండి ఉంటే బద్వేల్‌లో దారుణహత్యకు గురైన బాలిక బ్రతికి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి చేసి, దిశ చట్టాన్ని ఆమోదింపచేసి, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోమన్న వరుదు కళ్యాణి.. ప్రజలు, మహిళలతో పోరాడతామని ప్రకటించారు. రాష్ట్రంలో అసలు ఆడపిల్లలు బ్రతకాలా? వద్దా? అన్న సందేహం కలుగుతోందని, అందుకు టీడీపీ కూటమి నాలుగు నెలల దారుణ పాలనలో చోటు చేసుకున్న అనేక ఘటనలు కారణమని వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెప్పారు. హోమ్ మంత్రి అనిత సొంత నియోజకవర్గంలో ఇద్దరు మహిళలకు బట్టలుడదీసి కొట్టినా స్పందించ లేదని, పక్క నియోజకవర్గంలో బాలిక అదృశ్యమైనా పట్టించుకోలేదని, కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని గుర్తు చేశారు. మాఫియాలా మారి ఎక్కడికక్కడ ఇసుక, మద్యం ద్వారా దోచుకోవడం తప్ప మహిళలు రక్షణ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు. ఎంతసేపూ జగన్‌గారిని విమర్శించడం, వెకిలిగా మాట్లాడడం తప్ప, హోం మంత్రి చేస్తోంది ఏమీ లేదని, విధి నిర్వహణలో ఆమె దారుణంగా విఫలమయ్యారని వరుదు కళ్యాణి తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వాష్‌రూమ్‌ల్లో హిడెన్ కెమేరాలతో 300 మంది విద్యార్థినిలు ఆందోళన చేసినా పట్టించుకోలేదని, నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని, గుర్తు చేశారు. అసలు తాము మహిళలకు రక్షణ కల్పించగలమా? లేదా? అన్నది కూటమి ప్రభుత్వం తేల్చి చెప్పాలని వరుదు కళ్యాణి కోరారు. వీకెండ్ అయితే చాలు సీఎం, డిప్యూటీ సీఎం విశ్రాంతి కోసం పక్క రాష్ట్రానికి వెళ్లిపోతారని, ఇక్కడ ఏం జరిగినా పట్టించుకోరని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ రూపొందించడమే కాకుండా, ప్రత్యేకంగా 12 దిశ పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దిశ పోలీసులకు 900 బైక్‌లు, 168 బొలెరో వాహనాలతో ఒక వ్యవస్థ ఏర్పాటు చేశారని వరుదు కళ్యాణి గుర్తు చేశారు. 12 దిశ పోలీస్‌స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారని తెలిపారు. దీంతో ఎంతో మంది ఆడపిల్లలను ఆపద నుంచి కాపాడడం జరిగిందన్న ఆమె, కూటమి ప్రభుత్వంలో చివరకు ఒక సీఐ తల్లికి కూడా రక్షణ లేదని గుర్తు చేశారు.

### విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ ఇంట్లో ముగిసిన ఈడీ సోదాలు

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆయన స్నేహితుడు, ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావుల ఇళ్లు, ఆఫీసులపై ఈడీ అధికారుల సోదాలు ముగిశాయి. ఏకకాలంలో ఐదు బృందాలుగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. రుషికొండలోని ఎంవీవీ నివాసం, లాసన్స్‌బే కాలనీలోని పార్టీ కార్యాలయం, ఇల్లు, జీవీ స్క్వేర్‌లోని జీవీ కార్యాలయం, ఆయన ఇంట్లో సోదాలు జరిగాయి. ఫోర్జరీ సంతకాలతో హయగ్రీవ ప్రాజెక్టును లాక్కొన్నారంటూ చిలుకూరి జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి ఈ ఏడాది జూన్ 22న విశాఖలోని ఆరిలోవ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీసింది. ఎంవీవీ, జీవీ నుంచి జగదీశ్వరుడికి సుమారు 9 నుంచి 12 కోట్లు లావాదేవీలు జరిగినట్లు సమాచారం ఉన్న నేపథ్యంలోనే ఈడీ దాడులు చేసినట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం ప్రారంభమైన సోదాలు ఆదివారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. తనిఖీల సమయంలో మాజీ ఎంపీ ఎంవీవీ, జీవీలువారి నివాసాల్లోనే ఉన్నారు. తనిఖీల అనంతరం వారి నుంచి ఈడీ అధికారులు స్టేట్‌మెంట్లు రికార్డు చేసుకున్నారు. పలు కీలక పత్రాలు ఈడీ బృందాలు తీసుకెళ్లినట్టు సమాచారం.

### ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్కడు... పోలీస్

## నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం

విశాఖ క్రైం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నాము.

### బంగాళాఖాతంలో 'దానా' తుపాను... ఏపీలో మళ్లీ వర్షాలు

**రాగల 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం - తుపానుగా మారే అవకాశం ఉందన్న ఆర్ఎంసీ వాయవ్య దిశగా పయనిస్తుందని వెల్లడి.**

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం క్రమంగా బలపడి వాయుగుండంగా, ఆపై తుపానుగా మారనుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ సంస్థ (ఆర్ఎంసీ) వెల్లడించింది. ఈ తుపానుకు 'దానా' అని నామకరణం చేసినట్టు తెలిపింది. రాగల 24 గంటల్లో ఉత్తర అండమాన్ సముద్రాన్ని ఆనుకుని తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని ఆర్ఎంసీ వివరించింది. ఇది వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశిస్తుందని పేర్కొంది. కాగా, ఈ అల్పపీడనం అక్టోబరు 22 నాటికి వాయుగుండంగా, అక్టోబరు 23 నాటికి తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ నెల 25న కోస్తాంధ్ర, యానాంలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు... ఈ నెల 20, 24 తేదీల్లో కోస్తాంధ్ర, యానాంలో కొన్నిచోట్ల భారీ వర్షాలు... ఈ నెల 20న రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు ఈ నెల 21 కల్లా తిరిగొచ్చేయాలని సూచించింది.

### కోడూరు భూములపై రాబందులు..


సొమ్ము చెల్లింపులకు గానూ బ్యాంకు అకౌంట్లు నెంబర్లను రైతుల నుంచి తీసుకున్నారు. కాని చెల్లింపులు మాత్రం జరగకపోవడంతో 2018లో రైతులు కోర్టును ఆశ్రయించారు. 2022లో కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి రైతులతో చర్చలు జరిపారు. హైకోర్టు లో కేసు ఉపసంహరించుకుంటే మూడు నెలలలో చెల్లింపులు జరుపుతామని రైతులకు హామీ ఇచ్చారు. నేటి డిప్యూటీ తహశీల్దార్ నాడు రైతులతో చర్చలు జరిపి స్వయంగా రైతులను హైకోర్టుకు తీసుకువెళ్లి కేసు విత్ డ్రా చేయించారు. అప్పటినుండి పరిహారం కోసం రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తూనే ఉన్నారు. తాజాగా సదరు భూములను మళ్లీ సర్వే చేసి లబ్దిదారులను గుర్తించాలని ఉన్నతాధికారులు నిర్ణయించడం విశేషం.

**చక్రం తిప్పుతున్న రెవెన్యూ అధికారి...**

మొత్తం ఈ భూ వ్యవహారం లో చక్రం తిప్పుతున్నది ఒక రెవెన్యూ అధికారి. నాడు రైతులతో హైకోర్టులో కేసు విత్ డ్రా చేయించడం మొదలుకొని ఇపుడు మళ్లీ సర్వే చేయడం, లబ్దిదారులను గుర్తించడంలో ఈ అధికారి హస్తం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకులకు అనుగుణంగా ఎలాంటి పని అయినా చేసుకుపోయే నైపుణ్యం ఈయన సొంతం. ఈయనను ఉన్నతాధికారులు బదిలీ చేసినా ఇక్కడే తిష్ట వేసుకుని ఉండడం వెనుక సూపర్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి ఆ భూములలో లబ్దిదారుల సంఖ్య 37 కాగా ఆ సంఖ్యను పెంపు చేయడానికి బినామీ పేర్లతో సొమ్ము కాజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నది వాస్తవం. నాడు వైసీపీ నాయకులకు ప్రభుత్వ రికార్డులు టాంపరింగ్ చేసి మరీ మేలు చేసిన అధికారి ఇపుడు మరోమారు భూ మాయకు స్కెచ్ సిద్ధం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాగులో లేని రైతులతో గ్రామ సభ నిర్వహించి నిజమైన రైతుల పొట్టకొట్టే కార్యక్రమాలకు తెర లేవనుంది. ఇటీవల తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ సమావేశంలో మాజీమంత్రి దాడి వీరభద్రరావు ఈ అధికారి గురించి బాహాటంగా ఆరోపణలు చేయడం విశేషం.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నక్కపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త



ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991 -92 వ ఆర్థిక సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నక్కపల్లి మండలంలోని హెట్రో డ్రగ్స్ రోడ్డులో నున్న సాయి ప్రియా రిసార్ట్స్ వద్ద కలుసుకున్నారు. నేటికి 33 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. చాలా ఏళ్ళ తరువాత తమతో పాటు 10 వ తరగతి చదువుకున్న తమ చిన్ననాటి స్నేహితులను ,స్నేహితురాళ్ళను కలవడం ఎంతో సంతోషంగా ఉందని వారు చెబుతున్నారు. ఉదయం నుండి ఆ రిసార్ట్స్ వద్ద వారు తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తమ కుటుంబ సభ్యులను తమ స్నేహితులకు పరిచయం చేసారు. మధ్యాహ్నం స్నేహితులు అందరూ కలిసి విందును స్వీకరించారు. అంతకు ముందు ప్రస్తుతం ఎవరు ఏయే ఊర్లలో ఉంటున్నారు. ఎవరు ఏమి చేస్తున్నారు వంటి అంశాలతో పాటు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల కలయిక కోసం ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు కె శేఖర్ ,ఏ. నాగేశ్వరరావు ,కె. శ్రీనివాసరావు, జి రామకృష్ణ ,వెంకట నాగరత్నం లను తమ స్నేహితులు అభినందించారు.

## విశాఖలో పలు ప్రాంతాల్లో పోలీసుల కార్డన్ సెర్చ్

విశాఖ క్రైం, అక్టోబర్, 20, ప్రభాతవార్త







నగరంలో పలు ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం నగరం ప్రశాంతముగా ఉండేలా, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా ఉండేలా, అనుమానాస్పద ప్రాంతాలనూ, అనుమానిత వ్యక్తుల కొరకూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకై, గంజాయి ఇతర మత్తు పదార్థాలు నిర్వీర్యం చేయడం కోసం, సరైన పత్రాలు లేని వాహనాలు, ఇతర చట్టవ్యతిరేక చర్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం కోసం చేపట్టారు. జోన్-01లో నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 110 మంది సిబ్బందితో 62 టీంలుగానూ, జోన్-02 నందు గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో 50 మంది సిబ్బందితో 25 టీంలుగా ఏర్పడి ఈ కార్డన్ సెర్చ్ క్షుణ్ణంగా పోలీసులు చేశారు. మొత్తంగా కమిషనరేట్ పరిధిలో 160 మంది సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఈ కార్డన్ సెర్చ్ లో 43 ద్విచక్రవాహనాలను (సరైన ధ్రువ పత్రాలు/ నెంబరు ప్లేట్ లేని) పోలీసులు సీజ్ చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసులు ఈ కాటన్ సెర్చ్ చేపట్టారు.

## కూనవరంలో కోతుల బెడద..!

**దాడులకు తెగబడుతున్న కోతులు -సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి**



కూనవరం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కోతులు.. ఈ పేరు వింటేనే మండల కేంద్ర మైన కూనవరం గ్రామ ప్రజలు బెంబెలెత్తుతున్నారు. ఈ కోతులు మనుషుల మీద పడి దాడులకు తెగబడుతున్నాయి. ఇప్పటివరకు పలువురిని దాడి చేసి గాయపర్చిన సంఘటనలు ఉన్నాయి. చంటి పిల్లలు మొదలుకొని మహిళలను, వృద్ధులను వెంటబడి దాడి చేస్తున్నాయి. కొన్ని నెలల క్రితం కొన్ని కోతులు మాత్రమే ఉండేవి. ఇప్పుడు పదుల సంఖ్యలో గుంపులు, గుంపులుగా పెరిగి వీధుల్లో భీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదమరచి ఇంటి తలుపులు తీసి ఉంటే ఇల్లంతా భీభత్సం సృష్టిస్తాయి. ఇండ్లలోని ఆహార పదార్థాలను తీసుకువెళ్తాయి. గిన్నెలలో నున్న ఆహార పదార్థాలను తిని గిన్నెలను ఎక్కడికో తీసుకువెళ్లి పడకేస్తాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక పగలు, రాత్రులు వీటి గోలతో ప్రజలు భీతిల్లుతున్నారు. పిల్లలను పాఠశాలలకు పంపాలంటే తల్లి దండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల షెడ్లు పైకి ఎక్కి చప్పుళ్లు చేస్తున్నాయని, విద్యార్థుల మీదికి దాడులకు వస్తున్నాయని పాఠశాలల ఉపాధ్యాయులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కోతుల బెడదను నివారించి వాటిని అడవికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులతోపాటు కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయని వాటిని సైతం నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## ట్రాన్స్‌కో సారూ.. ఇది పట్టించుకోరూ..!

**ఇటీవల కురిసిన వర్షాలకు -బొజ్జరాయిగూడెంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు -తీవ్ర అంధకారంలో అక్కడి ప్రజలు -20 ఇండ్లకు నిలిచిన విద్యుత్ సరఫరా -విద్యుత్ సౌకర్యం కల్పించాలని వేడుకోలు**

కూనవరం, అక్టోబర్ 20, ప్రభాతవార్త





గత 10 రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా కూనవరం మండలం బొజ్జరాయి గూడెంల గ్రామంలో విద్యుత్ స్థంభాలు నెలకొరిగాయి. దీంతో ఆ గ్రామంలోని 20 ఇండ్లుకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. తీవ్ర అంధకారంతో రాత్రిళ్ల అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతం లో విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కుటుంబాలన్నీ ఏకమై ఈ సమస్యను స్థానిక సర్పంచ్‌కు బొగ్గా రామారావుకు విన్నవించగా ఆయన విద్యుత్ అధికారులకు సూచించారు. అయినప్పటికీ వారు అసలు పట్టించుకోవడంలేదని వారంతా ఆరోపిస్తున్నారు. నేటికి ఇక్కడ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ పునరుద్ధరణ జరగలేదని గ్రామస్థులు అంటున్నారు. ఇకనైనా స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని కోరుతున్నారు.

## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్గిన విశాఖ పోర్టు




జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటి ఆధ్వర్యంలో రాయపూర్‌లో చావల్ సమృద్ధి-2024 పేరిట ట్రేడర్స్ మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే ట్రాఫిక్ మేనేజర్ రాంశంకర్ యాజీ, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ అవతారంనాయుడు పాల్గొని విశాఖపట్నం పోర్టు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం పొందిన పోర్టు అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు, దిగుమతులకు అనుకూలమైనదన్నారు. ట్రేడర్స్‌కు విశాఖపట్నం పోర్టు తరుపున మెరుగైన సేవలందిస్తామని ట్రేడర్స్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో చత్తీష్‌ఘడ్ పరిశ్రమల సెక్రటరీ రజిత్‌కుమార్, పరిశ్రమల గ్రూప్ జీఎం జి.గాయత్రి, ఎండి కౌశిక్ నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిడెడ్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ట్రేడర్స్ పాల్గొని పోర్టు అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసారు.


## అలరించిన శివసాయి సినీ సంగీత విభావరి

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త



శ్రీశివసాయి సాంస్కృతిక సంగీత సంస్థ 24వ వార్షికోత్సవం సందర్భంగా అక్కయ్యపాలెం స్వరాలయ స్టూడియోస్‌లో సంస్థ అధినేత, గాయకుడు వీఎం గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ముందుగా గాయకుడు వీఎం గోపాలరావు, గాయకుడు శ్యామ్‌సుందర్, బంగార్రాజు, రత్నకుమారి, నాగలక్ష్మి, సాత్విక తదితర గాయనీ గాయకుల ఆధ్వర్యంలో జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాసంతితో చిరునవ్వులోని హాయి, వెంకట్రావు, సాత్విక ఆలపించిన అడగక ఇచ్చిన మనసే, రాము, రత్నకుమారి ఆలపించిన వలపులు విరిసిన పువ్వులే, వికెవి రత్నం మాధురి వయసే ఒక పూలబాట, వీఎం గోపాలరావు 'మనసు గతి ఇంతే...మనిషిబతుకు ఇంతే' పాట, మౌనమేలనోయి పాటను మిండి ఇజ్రాయిల్ నాగలక్ష్మి, కనకారావు అదే అదే అదే నాకు...పాటలు అందరిని అలరించాయి. సౌమ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ట్రాక్స్ పై శ్యామ్ సహకరించారు. సంగీత ప్రియులు పాల్గొన్నారు.

## నగరంలోని బార్, పబ్‌లలో పోలీసుల విస్తృత తనిఖీలు



విశాఖ క్రైం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగరంలోని బార్ అండ్ రెస్టారెంట్, పబ్ లలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం రాత్రి 8 నుండి 11 గంటల మధ్యలో బార్, పబ్ లలో చేపట్టిన తనిఖీలలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన లైసెన్స్, ఫుడ్ లైసెన్సు, ఫైర్ ఎన్ ఓ సి, ట్రేడ్ లైసెన్స్ లను సోదాలు చేశారు. అదేవిధంగా పార్కింగ్, 18 సంవత్సరాల లోపు బాలురు ఎవరైనా మద్యం సేవిస్తున్నారా అన్నది పరిశీలించారు. అలాగే సీసీటీవీ కెమెరాలు ఉన్నవి లేనివి పరిశీలించడంతోపాటు సీసీటీవీ కెమెరాల డేటా ఫుటేజ్ 15 నుండి 30 రోజులు ఉంటుందా లేదా అన్నది చెక్ చేశారు. అక్రమ మద్యం, ప్రత్యేక వంట గది, వాణిజ్య సిలిండర్ ఉన్నదీ లేనిదీ, లైసెన్సు ధరలకు మద్యం అమ్ముతున్నారా లేదా వంటి వాటిపై పోలీసులు ఆరాతీశారు. ఇతర అసాంఘిక కార్యకలాపాలైన వ్యభిచారం, జూదం, డ్రగ్ సరఫరా వంటి వాటిపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక బార్ కు ఫైర్ ఎన్ ఓ సి, ఫైర్ ఎక్విప్మెంట్ లేకపోవడాన్ని పోలీసులు గుర్తించారు. నిబంధనలను పాటించని బార్, పబ్ లకు నోటీసులు ఇవ్వడంతో పాటుగా ఆయా శాఖల సంబంధిత అధికారులకు సదరు నిబంధనలకు పాటించకుండా నిర్వహిస్తున్న వాటిపై తదుపరి చర్యలు తీసుకోవాలని నివేదికను అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బార్, పబ్ ల నిర్వాహకులకు పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఏపీ ప్రభుత్వం జీవో నెం 3ను అమలు చేయాలి



చింతూరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త

జీవో నెంబర్ 3ను అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని కల్లేరు గ్రామస్తులు కోరారు. కల్లేరు లో ఆదివారం గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న సమావేశం లో గ్రామ పెద్దలు ఆదివాసి నాయకులు జీవో నెం.3 ను అమలు చేయాలని డిమాండ్. చేశారు. ఏజెన్సీ లో 100శాతం అడివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజన్సీ లోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని,టిడిపి కూటమి ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు పొడియం నారాయణ, సోడి పోద్దయ్య, సోడి రెడ్డి, సోడి రాఘవయ్య, కుంజా నారాయణ, సోడి మురళి (ఆదివాసి జిల్లా కార్యదర్శి) ఆదివాసి యువకులు సోడి పెంటయ్య, సవలం కోటేశ్వరరావు, సోడి రాజు, జోడి వీరస్వామి, సోడి ప్రసాద్, సోడి రాజు, సోయం జోగయ్య, కోల శేషయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతు పోరాట యోధుడు పీవీ.రమణ



అనకాపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ఎన్నో రైతు ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు పీవీ రమణ అని సీపీఎం నాయకులు కొనియాడారు. మాజీ శాసనసభ్యులు పీవీ రమణ 105 జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రీ అప్పారావు, కౌలు రైతు సంఘం ఆళ్ల మహేశ్వరరావు, కాంద్రేగుల రాము, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నల్ల బెల్లం పై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షల వ్యతిరేకంగా ఉద్యమం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అలాగే చెరుకు క్రషర్లకి ఉచిత విద్యుత్తు అందించాలని పోరాటం నడిపారని గుర్తు చేశారు. అనకాపల్లి విద్యుత్ కో-ఆపరేటివ్ సొసైటీ సహకారంలో కొనసాగాలని, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన పివి రమణ ఆశయాల సాధించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ బ్రహ్మాజీ, పివి రమణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు



అనకాపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త

బాల్ బ్యాట్మెంటన్ క్రీడలతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలతో మంచి భవిష్యత్తు ఉందని ఆంధ్ర ప్రదేశ్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి భీమరశెట్టి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని అనంతరం విలేకరులతో మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించి ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని అన్నారు. ఉత్తరాదిలో యువత చదువు కంటే క్రీడలకు ప్రాధాన్యత ఇస్తారని, పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని అన్నారు. పూర్వం నుంచి గ్రామీణ క్రీడలలో ప్రధానమైన బాల్ బ్యాడ్మింటన్ కు రాష్ట్రంలో మంచి ఆదరణ ఉందన్నారు. పండగలు, సంక్రాంతి వంటి సంబరాలు, వేడుకలు సమయంలో గ్రామాలలో బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించే వారని అన్నారు. దేశంలో క్రీడలు ఎక్కడ నిర్వహించిన రాష్ట్రానికి పతకాల పంట పండేదని అన్నారు. ముఖ్యంగా విశాఖ, నర్సీపట్నం, ఎలమంచిలి, ఏటికొప్పాక, మాడుగుల, నునపర్తి, అర్జాపురం, చోడవరం వంటి అనేక ప్రాంతాలలో రాష్ట్ర స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో మాజీ ఎంపీలు ఎంవి వి ఎస్ మూర్తి, పెతకంశెట్టి అప్పలనరసింహం, మాజీ ఎమ్మెల్యేలు యువీ రమణమూర్తి రాజు, రెడ్డి సత్యనారాయణ, ఏఎంఏఎల్ కళాశాల పూర్వపు పీడీ బొత్స సింహాచలం వంటి పెద్దలు విశేష కృషి చేశారన్నారు. ముఖ్యంగా భారత ప్రభుత్వం క్రీడలకు ఆది నుంచి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని, రాష్ట్రాలు కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రైల్వేలు, కేంద్ర బలగాలు వంటి అనేక కేంద్ర సంస్థలు, బ్యాంకులు చివరకు సచివాలయం ఉద్యోగులలో కూడా బ్యాట్మెంటన్ క్రీడాకారులకు క్రీడల కోటాలో ఉపాధి వచ్చిందన్నారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వై విజయ శంకర రెడ్డి, రావు వెంకట్రావు దొర ఆధ్వర్యంలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చారన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా లో దాట్ల ప్రభుజీ, గొంప నరసింహనాయుడు, పెదపూడి శంకర్రావు (సీఐ), రెడ్డి నగేష్ ల ప్రోత్సాహంతో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారన్నారు. నెల్లూరులో జరగబోయే సదస్సులో క్రీడలకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం జరుగుతుందని భీమరశెట్టి ఆదినారాయణ తెలిపారు.

# చాపరాయిలో పర్యాటకుల తాకిడి



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 20, ప్రభాతవార్త

: ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం పర్యటకుల తాకిడితో సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా మైదాన ప్రాంతం నుంచి సందర్శింత చాపరాయి, అంజోడా సిల్క్ పారం సందర్శించి సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ జలపాతం వద్ద స్నానాలు చేస్తూ సందడి చేశారు. దీంతో పర్యాటక ప్రాంతంలో ఎంతో సందడిగా మారింది.

# అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో డోకుపర్తి జ్ఞానేశ్వర్ సాయి రాజ్,డోకుపర్తి అప్పలరాజు రమా మెడికల్స్ ఐదువెలరుపాయలు ఆర్థిక సహాయంతో కమిటీకి చేయగా ఆదివారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు 270 పైగా హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు మెకానిక్ రమణ,గబలంగి శంకర్రావు, కిల్లు చంద్రమోహన్ కుమార్, కారం దేవుళ్ళు, గూడెపు సూర్య ప్రకాష్ ,ఉడా తినాధరావు, రాలి చిన్ని, వెయ్యాకుల సత్యనారాయణ కె వి స్ రాజు ,కూడా సురేష్, కుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీసత్య సాయి బాబా అవతరణ దినోత్సవం

పాడేరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అవతరణ దినోత్సవాన్ని ఘనంగా భగవత్ నామ సంకీర్తనతో నగర సంకీర్తనగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా ఆదివారం నిర్వహించారు. పాడేరు జిల్లా కేంద్రం నుంచి గడుగుపల్లి ప్రధాన ఆలయం వరకు కాలినడకన భగవత్ నామ సంకీర్తన చేస్తూ. సత్యసాయి సేవా సంస్థల సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సత్యసాయి సేవా సంస్థల ఆర్గనైజింగ్ ప్రముఖులు గణేష్, సుబ్బారావుభక్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధ్యాత్మిక సేవా సంఘం సంయుక్త ప్రధాన కార్యదర్శి సిద్దనాతి కొండలరావు, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కిముడు ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొట్టగుల్లి పోతురాజు, సాగిన పెంటన్ పడాల్, మహిళా సభ్యులు,అల్లూరి జిల్లా సత్య సాయి భక్తులు పాల్గొన్నారు.

# పిడుగుపడి... 20 పశువులు మృత్యువాత

## ఆర్థిక సాయానికి సర్పంచ్ దడాల రమేష్ వినతి

కొయ్యూరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త

భారీవర్ష సమయంలో అకస్మాత్తుగా పడ్డ పిడుగు గిరిజన రైతుల పాలిట శాపం అయింది. మండలంలోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీ, శివారు గూడెం కొత్తవీధి మండలం దరి మందపల్లి లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసి, అదే సమయంలో పిడుగు పడటంతో గ్రామానికి చెందిన 20 పశువులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన జర్త పెంటయ్య యొక్క 2పశువులు, అలాగే కాకూరు మూర్తి యొక్క 3, జర్త బాలరాజు యొక్క 3, కాకూరు రాంబాబు యొక్క 1, జర్త అర్జున్ రావు యొక్క 1, జర్త రామంజులు యొక్క 1 పలాసి చలపతి యొక్క 2 పశువులు, ఒక మేక, జర్త లక్ష్మయ్య యొక్క 1, జర్త బొబ్బిలి రాజు యొక్క 1 పశువు మృత్యువాత పడ్డాయి. కాగా పశువులు మృతి చెంది ఆర్థికంగా నష్టపోయిన గిరిజన రైతులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లను యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ కోరుతున్నారు.

## ఐఒసి అధికారుల ఆదేశాల మేరకు

# గ్యాస్ పైపులు మార్పుకు చర్యలు

పాడేరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారుల ఆదేశాల మేరకు గ్యాస్ పైపులు మార్పులు చేయడం జరుగుతుందని ఐటిడిఏ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 14 ,15 తేదీలలో ఐఓ సి అధికారులు ఐటీడీఏ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసి ఐదేళ్లు పైబడిన గ్యాస్ పైపులను మార్చాలని మార్చకపోతే గ్యాస్ పైపులు పగిలిపోయి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారని చెప్పారు. ఈ మేరకు వంట గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ పైపులు మార్చుకోవాలని సూచించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఐదేళ్లు పైబడిన గ్యాస్ పైపులు జీవితకాలం ముగియడం వలన వినియోగదారులకు సూచనలు చేస్తున్నామని అన్నారు. టిటిడి ఏ పరిధిలో సుమారు18000 గ్యాస్ వినియోగదారులు ఉన్నారని , 9000 గ్యాస్ కనెక్షన్లకు మొదటి దశలో గ్యాస్ పైపులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్యాస్ కనెక్షన్ వినియోగదారులు ఐరిష్ ఈ కేవైసీ వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడానికి చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీకి తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని పేర్కొన్నారు. గ్యాస్ పైప్ మార్పునకు రు.190 లు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతే తప్ప గ్యాస్ పైపులు తప్పనిసరిగా తీసుకోవాలని వినియోగదారులపై ఒత్తిడి చేయడం లేదని పేర్కొన్నారు. ఈ నెలకు గ్యాస్ పైపులు మార్పు ప్రక్రియ పూర్తిచేయాలని వినియోదారులకు సూచిస్తున్నామని స్పష్టం చేశారు.

# గిరిజనులకు రక్షణ కవచాలైన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ఏజన్సిలోని గిరిజనులకు రక్షణ కవచాలు లాంటి 1/70, జిఒ నెంబర్ 3. పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన సంఘం నాయకులు సోయం చిన్నబాబు, కొండరెడ్ల సంఘం మండల అధ్యక్షులు కొండారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని జీడిగుప్ప గ్రామంలో కొండారెడ్డి అధ్యక్షతన గిరిజన చట్టాలు, గిరిజనుల హక్కులపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో చిన్న బాబు, కొండారెడ్డిలు యువతి, యువకులను ఉద్దేశించి మాట్లాడారు. పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గిరిజనులకు రక్షణ కాచాలు లాంటి, అనేక చట్టాలు నేడు అమలుకు నోచుకోవటం లేదని వారు ఆరోపించారు. గిరిజన యువతి, యువకులు గిరిజన చట్టాలు, హక్కుల పట్ల పూర్తిగా అవగాహన పెంచుకుని, వాటి అమలుకై పోరాడాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు, మెగా డీఎస్సీ ఆదివాసీ గిరిజనులకే కేటాయించాలన్నారు. అలా అయితేనే గిరిజన నిరుద్యోగ యువతి,యువకులకు న్యాయం జరుగుతుందన్నారు. సదస్సులో కొండరెడ్లు సంఘం యువతి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వడివడిగా 'ఉపాధి' తనిఖీలు, గ్రామసభలు

## నవంబర్ 2న సామాజిక తనిఖీలపై మండలస్థాయి ప్రజావేదిక



కొయ్యూరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త

2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ప్రస్తుతం గ్రామాలలో సామాజిక తనిఖీలు, గ్రామసభలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 16 నుంచి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తనిఖీలు ప్రారంభించారు, ఈనెల 31 వరకు ఈ తనిఖీలు నిర్వహించి నవంబర్ 2వ తేదీన మండల స్థాయిలో సామాజిక తనిఖీలపై ప్రజా వేదిక నిర్వహించేందుకు అధికారులు తమ యొక్కమవుతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారంతో మండలంలోని డౌనూరు, మర్రివాడ, యు. చీడిపాలెం, ఆర్ కొత్తూరు పంచాయతీలలో సామాజిక తనిఖీలు పూర్తి చేసి, గ్రామ సభలు కూడా నిర్వహించామని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. కాగా పంచాయతీలలో ఉపాధి పనులపై జరుగుతున్న సామాజిక తనిఖీలు ఎటువంటి అపోహలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా సాగుతున్నట్టు ఆయన వివరించారు.

# పల్లెపండగలో.. సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## వంద రోజుల్లోనే అభివృద్ధి పనులు మాజీ జెడ్పిటిసి తారక వేణుగోపాల్

గొలుగొండ అక్టోబర్, 20 ప్రభాతవార్త



పల్లె పండుగ ద్వారా సిసి రోడ్ల నిర్మాణానికి ఏ ఎల్ పురం లో ఆదివారం భూమి పూజ నిర్వహించారు. మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే గ్రామాల అభివృద్ధికి నర్సీపట్నం నియోజవర్గంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ద్వారా మండలానికి మొదటి విడతగా రెండు కోట్ల 30 లక్షలు మంజూరు చేశారు అన్నారు. మరో ఏడు కోట్లు మండలానికి కేటాయించడం జరిగిందన్నారు. కూటమి నాయకులు అందరూ పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొడ్డు జెమీలు,టిడిపిపార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు సర్పంచ్ లోచల సుజాత, పంచాయతీ సెక్రటరీ కోరప్రోలు శ్రీను ,ఏన్ ఆర్ జి ఎస్ ఈ సి రాధిక, ఇంజనీరింగ్ అస్టెంట్ ఝాన్సీ పంచాయతీ సిబ్బంది , మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత నమోదును విజయవంతం చేయాలి

## ప్రగడ నాగేశ్వరరావు..



ఎలమంచిలి, అక్టోబర్, 20, ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జ్ జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల ముఖ్య నాయకులను ఉద్దేశించి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని తెలిపారు సభ్యత నమోదు ద్వారా కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ నుండి అనేక సదుపాయాలు కలుగుతాయని తెలియజేశారు సభ్యత్వంలో గల నియమ నిబంధనలను పూర్తిగా నాయకులకు వివరించారు అనంతరం సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ సభ్యత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ దూళి రంగనాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ ,కొటారు సాంబ, ఆదిమూర్తి ఆడారి రమణబాబు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు టౌన్ ఐ టి డి పి ఇన్చార్జ్ రామకృష్ణ పాల్గొన్నారు

# మూడు పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమాలు

రాజవొమ్మంగి అక్టోబర్, 20, ప్రభాతవార్త



ఆదివారం మూడు పంచాయితీల్లో పల్లె పండుగ కార్యక్రమాలు జరిగాయి. అమినాబాద్ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. గ్రామానికి చెందిన కొప్పు శాంతిరాజు గోశాల కు శంఖుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి. వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, జుర్రా జాన్ బాబు , ఏపీవో సురేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లోవకుమారి. ఫీల్డ్ అసిస్టెంట్ డి జగదీష్. పంచాయతీ సెక్రటరీ కొచ్చా రాంబాబు సచివాలయ ఉద్యోగులు చెక్కా రమేష్, చప్పా వీరబాబు, మల్లేశ్వరి, ఎం. ఆనంద్ కుమార్, స్థానికులు నానిసురేష్, మఠం సువర్ణ కుమార్, కొప్పు రామకృష్ణ. జి ఆనందరావు, కొప్పు వినోద్ కుమార్. యం. రాజబాబు పాల్గొన్నారు. వాతంగి లో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఏ పి.ఓ సురేష్ కుమార్ పర్యవేక్షణలో శివాలయం. నుండి పంచాయితీ బిల్డింగ్ వరకూ రూ.7, 08, 695 లు విలువైన మట్టి రహదారి పనులను ప్రాంభించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచులు జు ర్రా జాన్ బాబు, కోసూరి బాబూరావు, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, ఫీల్డ్ అసిస్టెంట్. నొక్కు పోతురాజు, టి.ఏ. రామలక్ష్మి, జర్తా చిన్నారి, లోసుల చంటిబాబు, సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు. లోదొడ్డిలో సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన అమృత సరోవర్ లో కొర్రాబు పొట్టమ్మ చెరువు రూ.7 , 42, 826 పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, వై స్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పోలిశెట్టి వెంకటరమణ, టి.ఏ రామలక్ష్మి, కోటంశెట్టి సత్తిబాబు, స్థానికులు పాల్గొన్నారు. గడుఓకుర్తి పంచాయితీ గొబ్బిలమడుగు గ్రామంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన ఏ. పి.ఓ సురేష్ కుమార్ పర్యవేక్షణలో చలుమర్తి లక్ష్మి మేకల షెడ్ రూ.1.30 లక్షల పనులకు మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు పూజలను చేసి ప్రారంభించారు. సర్పంచ్ సవిరాల చంద్రుడు, చలుమర్తి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నబ్బాయిరెడ్డి, టి.ఏ ఉల్లి శ్రీనివాస్, స్థానికులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలో ఈనెల 14 తేదీ నుండి 20 తేదీ వరకూ 19 పంచాయితీల్లో పల్లె పండుగ కార్యక్రమాల్లో రూ.1 కోటి 10 లక్షల 76 వేల 216 లు విలువైన 33 పనులను ప్రారంభించడం జరిగిందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలిపారు

# రేఖపల్లిలో జరిగే గిరిజన విద్యావంతుల సదస్సును జయప్రదం చేయండి

వి.ఆర్.పురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి ఎ . ఎ స్ . డ ి . ఎ స్ కార్యాలయంలో, రేపు జరిగే గిరిజన విద్యావంతులు, మేధావుల సదస్సును జయప్రదం చేయాలని, ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత సోడి.చందు, పులి.అశోక్, గౌతమ్, విశ్వంత్, ముత్యాలు, జయరాజు ,బాబీ, దుర్గాప్రసాద్లు పిలుపు ని చ్చారు. ఈ మేరకు ఆదివారం ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత రేఖపల్లిలో ప్లేకార్డులు పట్టుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడారు. మంగళవారం జరిగే సదస్సులో రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజన విద్యార్థిని,విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు పాల్గొవాలని వారు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు, జీవో నెంబర్ 3.ని పునరుద్ధరణ చేసిన తరువాతనే ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏజెన్సిలో చదువుకున్న గిరిజన యువతి,యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోకూడదనే సంకల్పంతోనే సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థుల సమస్యలు నేరుగా, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళే కార్యాచరణ సదస్సులో రూపొందించటం జరుగుతుందని వారు వెల్లడించారు.

# పిడుగుపాటుతో మూగజీవులు మృతి

### జీవనాధారం కోల్పోయాం ప్రభుత్వమే ఆదుకోవాలంటూ ఆవేదన




**గూడెం కొత్తవీధి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం కురిసిన తేలికపాటి వర్షానికి పలు ప్రాంతాలలో పిడుగులు పడడంతో అనేక మూగజీవులు మృత్యువాత పడ్డాయి.వంచుల పంచాయితీ ఎల్లవరం గ్రామంలో గెమ్మెలి పండన్న అనే రైతుకు చెందిన ఆరు పశువులు రెండు మేకలు పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాయి. పశువులు మేపటానికి సమీపంలో కొండ ప్రాంతంలో తీసుకు వెళ్ళినప్పుడు ఈ ప్రమాదం సంభవించిందని పశువుల మృత్యువాతతో జీవనాధారం కోల్పోయమంటూ లబోదిబోమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వ్యవసాయమే జీవనాధారంగా చేసుకునే తమకు ప్రకృతి పిడుగుపాటు రూపంలో చిన్నాభిన్నం చేసిందని దీంతో ఆధారాన్ని కోల్పోయామని ఎన్నో ఏళ్లుగా సొంత బిడ్డల్లా చూసుకుంటున్న పశువులు మృతి చెందడం తమకు తీవ్రంగా కలిచి వేసిందని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వంచుల పంచాయితీ సూపర్ సర్పంచ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనపల రాజేష్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైతును ఓదార్చారు.ప్రభుత్వం అన్ని విధాల రైతులు ఆదుకోవాలని కోరారు.

## గణపతి ఆలయంలో పూజలు



**నక్కపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**



నక్కపల్లి గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టారు.

## గ్రామ పంచాయతీకి ఒక సచివాలయం ఏర్పాటు చేయాలి

### నేడు జిల్లా కలెక్టర్‌కు పంచాయితీ రాజ్ ఛాంబర్ వినతి

**పాడేరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీకి ఒక సచివాలయం ఏర్పాటు చేసి ఆ సచివాలయం సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలనీ దిమాన్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ ఆదేశాలు మేరకు ఈనెల 21 వ తేదీ(సోమవారం) అల్లూరి జిల్లా కలెక్టర్ కు సర్పంచులతో కలిసి వినతి పత్రం అందజేయనున్నామని పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు.కావునా జిల్లా కలెక్టర్ ను కలవడానికి సర్పంచులంతా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొర్రా నాగరాజు పిలుపు నిచ్చారు.గత ప్రభుత్వం గ్రామ,వార్డు.సచివాలయం వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతీ సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించి వారిపై పర్యవేక్షణ,నియంత్రణ లేక ఈ వ్యవస్థ గందరగోళంగా తయారు అయిందన్నారు.సచివాలయం ఉద్యోగులు ఎవరి ఆదేశాలు పాటించాలో తెలియని పరిస్తితి నెలకొందన్నారు.ఈ వ్యవస్థ పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకంగా చట్టవ్యతిరే కంగా రూపకల్పన జరిగిందనీ దీనికి పరిష్కారంగా గ్రామ పంచాయతీకి ఒక సచివాలయం ఏర్పాటు చేసి ఆ సచివాలయంలో పనిచేసే సిబ్బందిని గ్రామ పంచాయితీ ఆధీనంలో ఉంచాలని గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్,రాష్ట్ర సర్పంచులు సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీలు ద్వారా వ్యవస్థాపక అధ్యక్షులు వై వి వి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో గత ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తూ వినతి పత్రం అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.కావునా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పంచాయితీ రాజ్ శాఖామంత్రి,డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ ద్వారా తమ డిమాండ్ల ను తెలియజేయాలని వినతి పత్రం సమర్పించనున్నామని కావునా సర్పంచులు విదిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు కోరారు.

## జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయిన వారి రీసర్వే



**రాజవొమ్మంగి అక్టోబర్, 20, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో మిరియాలవీధి నుండి బోయపాడు జంక్షన్ వరకూ జాతీయ రహదారి 516 ఈ లో ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందించడం జరిగిందని, మరలా ఆర్ అండ్ బి జె. ఇ.ప్రదీప్ తో కలిసి రెవెన్యూ సిబ్బంది రీసర్వే ఆదివారం చేయడం జరిగిందని మండల తహసీల్దార్ కె.సూర్యారావు తెలిపారు. ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. నాలుగు మండలాల్లో 20 మందికి పరిహారం అందాల్సి ఉంటుందని జాతీయ రహదారి ఏ. ఇ.చక్రవర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్వో లు నాగేశ్వరరావు, నానాజీ, భారతి, సూర్యాకాంతం, రామదాసు, సర్వేయర్లు అప్పన్నబాబు, శివ, దుర్గాదేవి, విశ్వమ్మ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేసిన జడ్జి



**నక్కపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**



నక్కపల్లి కేజీబీవీని ఆదివారం యలమంచిలి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ తనిఖీ చేశారు.స్కూల్ రికార్డులు తనిఖీ చేశారు. బాలికలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. బాలికలతో మాట్లాడారు. ఎటువంటి అసౌకర్యం లేదని పిల్లలు చెప్పారు. డిజిటల్ క్లాస్ రూములను జడ్జి పరిశీలించారు. డార్మిటరీ, కిచెన్,వాష్ రూములను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.టెన్త్ పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఎస్ వో సలీమా చెప్పారు

# ఆహ్లాదం.. ఆనందం

### పర్యాటకులను అబ్బురపరుస్తున్న వంజంగి మేఘాల కొండలు.. ఉదయించే సూర్యకిరణాలు.





**పాడేరు, అక్టోబర్, 20, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక ప్రదేశం వంజంగి మేఘాల పర్వతాలను తిలకించడానికి గత వారం రోజులుగా పర్యాటకులు పోటెత్తితున్నారు.శని,ఆదివారాల్లో సెలవు రోజులు కావడంతో వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి పర్యాటకులు



తెల్లవారు జామునే నడుచు కుంటూ వంజంగి వచ్చి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుడు దృశ్యాలను తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ వింత అనుభూతిని పొందుతున్నారు.అంతేకాక మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుడు..అలాగే పర్వతాలు మధ్య నుంచి పాల సముద్రం లా మంచు,మేఘాలు వెళుతున్న దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. ఎంత చూసినా తనివితీరని ప్రకృతి అందాలు వంజంగి సొంతం అంటూ పర్యాటకులు వింత అనుభూతి చెందుతున్నారు.ఒక వైపు అందించే సూర్యుడు..పర్వతాలు మధ్య నుంచి జారువాళ్లూ వెళుతున్న మంచు మేఘాలు ఎంతో అందంగా అబ్బూరు పరుస్తున్నాయి. వంజంగి సందర్శనకు వచ్చిన పర్యాటకులు వారి వద్ద ఉన్న సెల్ కెమెరాలతో మేఘాలు,పర్వతాలు అందాలను..మేఘాలను చీల్చుకుంటూ వచ్చే సూర్య కిరణాలను సెల్ఫీలతో ఫోటోలు తీసుకుంటూ అలాగే గ్రూపులు వారీగా పర్యాటకులు వంజంగి అందాలను సెల్ కెమేరాలో బంధిస్తు ఎంజాయ్ చేస్తున్నారు.మన్యంలో మంచు కురవడం వలిశ పూలు ఇప్పుడిప్పుడే కాపుకు రావడంతో మన్యం ఎటు చూసినా ప్రకృతి ప్రసాదించే అందాలే దర్శనం ఇవ్వడంతో రోజు రోజుకు మన్యంలో పర్యాటక ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరుగుతూ వస్తుంది.నవంబర్,డిసెంబర్ నెలల్లో అయితే మన్యం అంతా పర్యాటకులతో కిక్కిరిసి పోతుంది. వంజంగితో పాటు,కొత్తపల్లి జలపాతం,చాపరాయి,బొర్రా గుహలు, పద్మాపురం గార్డెన్, మ్యూజియం ,అరకు పర్యాటక కేంద్రాలు ,తాజంగి, లంబసింగి, మారేడిమిల్లి ఇలా పర్యాటక ప్రదేశాలన్నీ పర్యాటకులతో ఈ సీజన్ అంతా కిటకిటలాతూ ఉంటుంది.

## అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ : ఎంపీ సీఎం రమేష్..




**ఎలమంచిలి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**



వండలంలోని రామన్నపాలెంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే సుందరపువిజయకుమార్ సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా 20 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్ రాజాం దోసూరు గ్రామాల్లో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ అచ్చుతాపురం మండలంలో ఉపాధి హామీ పథకం కింద 75 లక్షల భయంతో చేపట్టనున్న ఐదు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడేలేదని ప్రజలు మర్చిపోయారని పేర్కొన్నారు మండలంలో పలు గ్రామాల్లో 15 లక్షల చొప్పున రెండు సీసీ రోడ్లు పోరాటలో 15 లక్షలతో సిసి రోడ్డు విఆర్ రామన్నపాలెం గోసురు రాజాం గ్రామాల్లో 15 లక్షల చొప్పున ఖర్చుతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి కోసం రాష్ట్రం అన్ని విధాల ముందుండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొందడంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పైన వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## నర్సీపట్నంలో ప్రొఫెసర్ సాయిబాబా సంస్కరణ కార్యక్రమం



**నర్సీపట్నం అక్టోబర్, 20 ప్రభాతవార్త**

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొసెసర్ జీఎన్. సాయిబాబా సంస్మరణ సభ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో బహుజన భట్టా నాగరాజు అధ్యక్షతన నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాజ్యం చేసిన హింసకు బలైన మేధావి అన్నారు. ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 90 శాతం అంగ వైకల్యం కలిగి ఉండి చక్రాల కుర్చీకే పరిమితమైన ప్రొఫెసర్ సాయిబాబా చేయని నేరానికి అతి కఠోరమైన అండా సెల్ జైలులో బంధించి సుమారు పది సంవత్సరాలు ఈ రాజ్యం ప్రత్యక్ష నరకం చూపించిందన్నారు. క్యాన్సర్ మహమ్మారిలో పోరాడుతూ మరణించిన తన కన్న తల్లి కడచూపుకి కూడా నోచుకోకుండా చేసిందన్నారు. ఆయన మొక్కవోని ధైర్యంతో నిర్దోషిగా బయటకు రాడానికి పోరాటం చేసిన ప్రొఫెసర్ సాయిబాబా పటిమ ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టి.విజయకుమార్, ఎంఇఒ సిహెచ్. తలుపులు, ఎస్టీ యూనియన్ ఎస్. ధనార్జన్, ఎం.చిట్టియ్య, సీహెచ్ అప్పలనాయుడు, పంతులుబాబు, ధర్మరాజు, ఆనంద్, ఎం. దేముడు, సూరిబాబు, సత్యనారాయణ, అక్షయరాయ్, ప్రసాద్, కేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచితంగా ఇసుక ఇవ్వాలని శాంతియుత ర్యాలీ

### నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం అక్టోబర్, 20 ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం గబ్బాడ ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఉన్న వేల టన్నుల ఇసుకను ఉచితంగా ఇవ్వాలంటూ ఈ నెల 21 సోమవారం శాంతియుత నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... గత 15 రోజుల క్రితమే తాము ఈ నెల 21 లోపు ఇసుకను అందించకపోతే ర్యాలీ చేపడతామని ప్రకటించామన్నారు. దీంతో శనివారం సాయంత్రం హడావుడిగా కొబ్బరికాయ కొట్టి ఇసుకను అందించే చర్యలు చేపట్టారన్నారు. అయితే ఇసుక ఇస్తున్నారు కానీ టన్నుకు రూ.1165లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున రేపు ఉదయం 10 గంటలకు ఎట్టి పరిస్థితుల్లో నర్సీపట్నం అబీద్ సెంటరు నియోజకవర్గ వైసీపీ శ్రేణులు తరలివచ్చి శాంతియుత ర్యాలీలో పాల్గని భవన నిర్మాణ కార్మికులకు అందగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా గార్మి షరీఫ్ పండగ..




**నక్కపల్లి, అక్టోబర్, 20, ప్రభాతవార్త**

ముస్లిం గ్రామంలో గార్మి షరీఫ్ పండగ వేడుకలు జరిగాయి. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి చందనం పూసిన జెండాలను గుర్రాలపై వేసి ఊరేగించారు. అనంతరం దర్గాకు వెళ్లి జెండాలు పెట్టారు..

## నేడు ఎర్రంపాడులో రీసర్వే రెవెన్యూ గ్రామసభ

**రాజవొమ్మంగి అక్టోబర్, 20, ప్రభాతవార్త**

సోమవారం ఎర్రంపాడు గ్రామంలో భూసర్వే జరిగిందని అన్నారు. అసర్వే నమోదు చేసిన వివరాలు తప్పులు ఉంటే తెలియజేయడానికి ఈగ్రామసభను నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కె.సూర్యారావు తెలిపారు. ప్రజలు గ్రామసభను సద్వినియోగం చేసుకొవాలని తహసీల్దారు కోరుతున్నారు.

## పోరాడి పోడు భూములకు పట్టాలు సాధించుకుందాం



**వి.ఆర్.పురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త**

పోరాడి పోడు భూములకు పట్టాలు సాధించుకుందామని, గిరిజన సంఘం నాయకులు సోయం చిన్నబాబు, కారం సత్తిబాబులు పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని పెద్దమటపల్లి గ్రామంలో, గిరిజన సంఘం ఆధ్వర్యంలో రైతులు, నిరుద్యోగ యువతి, యువకుల సమావేశం జరిగింది. సమావేశంలో చిన్నబాబు, సత్తిబాబు పాల్గొని మాట్లాడారు. జిఒ నెంబర్ 3. యొక్క ప్రాముఖ్యతను వారు యువతకు వివరించారు. 3.జిఒ ను పకడ్బందీగా అమలు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాలక ప్రభుత్వాలు 1/70 చట్టం, పిసా చట్టాలను నిర్లక్షం చేస్తున్నాయని వారు ఆరోపించారు. ప్రభుత్వం పై పోరాడి గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువత పై ఉందని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో యువతి,యువకులు,రైతులు పాల్గొన్నారు.

# నగరంలో 5309 మంది డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలిక రద్దు



మాధవదార, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా మరియు వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించకుండా తిరుగుతున్న వాహనదారుల పై పోలీసు శాఖ వారు కేసుల నమోదు చేసిన వాటిలో 5300 మంది డ్రైవింగ్ లైసెన్సులు 3 నెలలు సస్పెండ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ తెలిపారు.అక్టోబర్ 12వ తేది నుంచి అక్టోబర్ 19తేది వరకు వారం రోజులు పాటు 5728 వాహనాలు పై కేసులు నమోదు చేయడం జరిగిందని వాటిలో 5300 మంది డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 207 ప్రకారం వాహనాన్ని సీజ్ చేయబడుతుందని తెలియజేయడమైనది అని అన్నారు.ఇక పై కూడా ఈ తనిఖీలు నిర్వహించబడతాయని, ద్విచక్ర వాహనం నడిపిన వారు మరియు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించాలి, అలా ధరించక పోతే వారివురిపై కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆనందపురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

మండలంలోని సొంత్యాం 33/11 కే వి సబ్ స్టేషన్ లైన్ మెయింటినెన్స్ పనులు చేపట్టనున్న దృష్ట్యా సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కారణంగా రామవరం తదితర ప్రాంతాలలో గల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

# ఎన్.సి.సి లెఫ్టినెంట్‌గా సత్య డిగ్రీ,పిజి కళాశాల అధ్యాపకులు ముమ్మిడిశెట్టి ఉదయ కిరణ్

మాధవదార, అక్టోబర్, 20, ప్రభాతవార్త




ఎన్.సి.సి ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసి ఎన్.సి.సి లెఫ్టినెంట్ గా సత్య డిగ్రీ,పిజి కళాశాల అధ్యాపకులు ముమ్మిడిశెట్టి ఉదయ కిరణ్ ర్యాంక్ సాధించారు.విజయనగరం సత్య డిగ్రీ మరియు పిజి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుడైన ముమ్మిడిశెట్టి ఉదయ కిరణ్ ను కళాశాల డైరెక్టర్ మజ్జి.శశి భూషణ్ అభినందనలు తెలిపి సత్కారం చేసారు.ఈ సందర్భంగా లెఫ్టినెంట్ ఉదయ కిరణ్ మాట్లాడుతూ ప్రీ-కమీషన్ ఎన్.సి.సి కోర్సును మహారాష్ట్రలోని ఓ కంపెనీ లో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో 85 రోజుల కఠినమైన శిక్షణ పొందడం జరిగిందని,తన శిక్షణ సమయంలో, సెరిమోనియల్ డ్రిల్ విధానాలు,ఫిజికల్ ఫిట్‌నెస్ నియమాలు,ఫైరింగ్ మరియు వెపన్ హ్యాండ్లింగ్,మ్యాప్ రీడింగ్,నావిగేషన్, లీడర్‌షిప్ మరియు హెల్త్ అండ్ హీజిన్,పోసిషన్స్ ఆఫ్ ఫైరింగ్,టీమ్‌వర్క్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడంలో నైపుణ్యం సాధించి ఎన్.సి.సి ఆధ్వర్యంలో లెఫ్టినెంట్ హోదా పొందడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా సత్య డిగ్రీ,పిజి కళాశాల డైరెక్టర్ మజ్జి. శశి భూషణ్ మాట్లాడుతు తదుపరి తరం ఎన్‌సిసి క్యాడెట్‌లకు మార్గదర్శకత్వం మరియు స్ఫూర్తిని ఉదయ్ కిరణ్ తెలియజేయాలని,క్రమశిక్షణ,సమయపాలన, నాయకత్వ లక్షణాలు ఎన్ సి సి శిక్షణ తో సాధ్యం అని,శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలని,ఉన్నత పౌరులుగా ఎదగాలని సూచించారు అతని విలువైన అనుభవాన్ని మరియు అంకితభావాన్ని ఎన్.సి.సి కాడెట్లకు తెలపాలని,ఎన్.సి.సిలో విజయవంతమైన రివార్డ్ కెరీర్‌గా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాలలో సీనియర్ యన్ సి సి అధికారిని ఎమ్.సత్యవేణి,యన్ ఎస్ ఎస్ అధికారి సూరపు నాయుడు,అధ్యాపకులు మరియు ఎన్‌సిసి క్యాడెట్‌లు అభినందనలు తెలిపారు.


# అక్టోబరు 31 వరకు బీజేపీ సభ్యత్వ నమోదు




గాజువాక, అక్టోబర్, 20, ప్రభాతవార్త

నియోజకవర్గంలో పలు వార్డుల్లో బిజెపి సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరుగుతుంది. ఆయా వార్డు ,మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వం చేస్తున్నారు. కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కృష్ణంరాజు నియోజకవర్గంలో సుడుగాలి పర్యటనలు చేసి సభ్యత్వం ఊపందుకునేలా నాయకులను ప్రోత్సహిస్తున్నారు. దేశం కోసం ధర్మం కోసం మరియు వికషిత్ భారత్ కోసం అందరూ బిజెపిలో సభ్యత్వం తీసుకోవాలని కేఎన్ఆర్ అన్నారు. అందరి సహకారంతో ఇప్పటికే 23 వేల సభ్యత్వం చేసామని అన్నారు. నెల ఆఖరు వరకు సమయం ఉందని అన్నారు. 30 వేల సభ్యత్వం లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పావని,శ్రీను, రంజిత్ ,అనురాగ్ సింగ్, రాహుల్ షా,బొత్స జగదీష్,రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార్ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నీ ప్రారంభం



ఆరిలోవ, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్ 2024 సీజన్ 2 మెగా టోర్నమెంట్ ఘనంగా ఆదివారం ఆరిలోవ హెల్త్ సిటీ మైదానంలో ప్రారంభమైంది. ఈ క్రికెట్ టోర్నీని ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుత్ రావు ప్రారంభించి తొలి మ్యాచ్ ను టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకార్ సీజన్ వన్ విజయవంతంగా నిర్వహించామన్నారు అదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి ప్రతిభ కలిగిన ప్లేయర్లతో ఉపకార్ కప్ సీజన్ 2 టోర్నీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నీలో ప్రతి మ్యాచ్ ను లైవ్ టెలికాస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న ప్రముఖ సినీ హీరో ఉపేంద్ర బాబు జన్మదినం సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సుధీర్, రెహమాన్, నాగు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# గెలాక్సీ ఏ16 5జి విడుదల

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ , ఈరోజు భారతదేశంలో గెలాక్సీ ఏ16 5జిని విడుదల చేసినట్లు వెల్లడించింది , దీని ప్రారంభ ధర రూ.18999. సరసమైన ధరలో వినియోగదారులకు అద్భుతమైన ఆవిష్కరణలను అందజేస్తూ, 6 తరాల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు మరియు 6 సంవత్సరాల భద్రతా నవీకరణలను అందించడం ద్వారా మధ్య-శ్రేణి స్మార్ట్‌ఫోన్‌ల కోసం భారతదేశంలో కొత్త ప్రమాణాన్ని గెలాక్సీ ఏ16 5జి నిర్దేశించనుంది. సామ్‌సంగ్ గెలాక్సీ ఏ16 5జి రెండు వేరియంట్‌లలో లభిస్తుంది - 8 జిబి /128 జిబి మరియు 8 జిబి /256 జిబి. ఇవి గోల్డ్, లైట్ గ్రీన్ మరియు బ్లూ బ్లాక్ వంటి అధునాతన రంగులలో, ఈ రోజు నుండి రిటైల్ స్టోర్‌లు, సాంసంగ్ డాట్ కామ్, అమెజాన్ డాట్ ఇన్, ఫ్లిప్కార్ట్ డాట్ కామ్ తో సహా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంటుంది. అద్భుతమైన డిజైన్ మరియు పనితీరు సొగసైన మరియు ఆచరణాత్మకమైన స్మార్ట్ ఫోన్ గా సామ్‌సంగ్ గెలాక్సీ ఏ16 5జి రూపొందించబడింది.

# ఘనంగా ఆర్యవైశ్య యువజన సంఘం 51వ వార్షికోత్సవం







విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం 51వ వార్షికోత్సవం ఆదివారం వన్ టౌన్ గల వాసవి భవన్ లో ఘనంగా నిర్వహించారు. 1973 లో స్థాపించబడిన ఆర్యవైశ్య యువజన సంఘం 51 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దుర్గా సోమేశ్వర రావు సంఘం ఆవిర్భావం గురించి మాట్లాడుతూ 1973వ సంవత్సరంలో విశాఖ నగరంలో ఆనాటి ఆర్యవైశ్య ప్రముఖులు స్వర్గీయ పెనుగొండ వెంకట్రావు, తాటికొండ గవరరాజు, కందుల రామారావు, వబ్బిలి శెట్టి వరహాలు శెట్టి తదితరులు నగరంలోని ఆర్యవైశ్యులందరూ ఒక్కత్రాటిపై ఉండాలని, ఆర్యవైశ్య పేదలకు ఆర్థిక సహాయం అందించాలని, పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ అందించి వారి ఉన్నతికి సహాయపడాలని, సమాజ సేవ చేయాలని, ఆర్యవైశ్యుల సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాల నిర్వహించడం, మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే ధ్యేయంతో కుట్టు అల్లికలు వంటి కళలలో శిక్షణ ఇప్పించి వారి ఆర్థిక స్థితి మెరుగుపరిచేటట్లు చేయడం వంటి సదుద్దేశంతో కందుల రామారావు సారథ్యంలో ప్రారంభించబడిన సంఘం దినదిన ప్రవర్ధమానముగా ఎదుగుతూ 51 సంవత్సరములు పూర్తి చేసుకుందని అన్నారు. కార్యదర్శి కె ఎస్ రామారావు (రాంబాబు) తన వార్షిక నివేదిక సమర్పిస్తూ గత సంవత్సర కాలంలో గిరి ప్రదక్షిణ మరియు జగన్నాథ రథాయాత్ర సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ, శ్రావణమాసంలో మహిళా కార్యక్రమాలు, వైకుంఠ ఏకాదశి నాడు సత్యనారాయణ స్వామి వ్రతములు, పిక్నిక్ మరియు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ సభ, వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ముఖ్య హాతిదిగా విచ్చేసిన గ్రంధి విష్ణుమూర్తి గారు మాట్లాడుతూ సుమారు 51 సంవత్సరాల క్రితం ఆనాటి పెద్దలు ముందుచూపుతో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య యువజన సంఘం దినదిన ప్రవర్ధమానమై ఎదుగుతూ సంఘం యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళుతూ ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించి వారి ఉన్నత చదువులకు చేయూతనివ్వడం, పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సహాయం అందించటం, మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరు విధంగా పాటుపడటం ముదావహం అని అన్నారు. ప్రోగ్రాం చైర్మెన్ పూసర్ల సురేష్ కుమార్, మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, సంఘ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో బాధ్యత వహించి పాటుపడిన మాజీ అధ్యక్ష, కార్యదర్శులు చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయుటలో వారు చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. కార్యక్రమానికి హాజరైన పూర్వపు అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. 51వ వార్షికోత్సవం సందర్భంగా పురుషులకు, మహిళలకు, పిల్లలకు వేరువేరుగా శ్రీమతి కంకటాల శ్రీలక్ష్మి, చక్క చందన, నాళం శంకర్, కందుల సురేష్, పెనుగొండ చలమయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నాట్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి డా. పి వీ ఎస్ ఎన్ వి సాంబమూర్తి, కన్యకా పరమేశ్వర దేవస్థాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ రామరాజు,దోమ వెంకట బాలాజీ కుమార్ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ అధ్యక్షులు ఉప్పల భాస్కరరావు విన్నకోట రామమూర్తి వాసవి కళ్యాణ మండపం సంఘం అధ్యక్ష కార్యదర్శులు విన్నకోట రామమూర్తి,కందుల మూర్తి ఎలమర్తి గణేష్ మరియు నగరంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలు వెల్లడించిన కేవీబీ

అల్లిపురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసిక / అర్థ సంవత్సర ఆర్థిక ఫలితాలని కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రకటించింది. ఈ సందర్భంగా కేవిబి డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మొత్తం వ్యాపారం గత ఏడాదికన్నా 14.74 శాతం వృద్ధి చెందిందన్నారు. త్రైమాసికలో 3.57 శాతం పెరుగుదల కనిపించిందన్నారు. డిపాజిట్లు గత ఏడాదికన్నా 15.37 శాతం వృద్ధి చెంది, త్రైమాసికలో 3.78 శాతం పెరుగుదల నమోదయిందన్నారు. రుణ చిట్టా గత ఏడాదికన్నా 13.98 శాతం వృద్ధి చెంది, త్రైమాసికలో 3.33 శాతం పెరిగింది అన్నారు. సిఎఎస్ఎ గత ఏడాదికన్నా 5.37 శాతం వృద్ధి చెంది 29.46 శాతం వద్ద సిఎఎస్ఎ నిష్పత్తి నిలిచిందన్నారు. పిపిఒపి గత ఏడాదికన్నా 21.46 శాతం వృద్ధి చెందిందని, ఎన్ఐఐఎం 4.12 శాతం గత ఏడాదితో పోలిస్తే 1 బిపిఎస్ తక్కువైందన్నారు. ఇతర ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 28 శాతం పెరిగిందని, అర్థసంవత్సర ఖర్చు ఆదాయ నిష్పత్తి 46.95 శాతం వద్ద వుందన్నారు. ప్రగతి, లాభదాయకత, ఆస్తులనాణ్యత అనే మూడుమార్గదర్శకమూల అంశాలతో మనం మరోసారి బలమైన త్రైమాసిక పనితీరుని ప్రదర్శించగలిగేం అని చెప్పారు.

# ఫ్యూచర్-టెక్ స్కిల్స్‌లో సర్టిఫికెట్లు పొందిన సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ విద్యార్థులు

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

సామ్‌సంగ్ ఇండియా యొక్క ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ ప్రోగ్రామ్, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్, ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఉన్న గౌతమ బుద్ధ విశ్వవిద్యాలయంలో 400 మంది విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సును ముగించింది. ఇది దేశానికి బలమైన భాగస్వామిగా ఉండాలనే బ్రాండ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది. దేశంలోని యువతను నైపుణ్యం అందించటం మరియు డిజిటల్ ఇండియాను శక్తివంతం చేయడం అనే దాని మిషన్‌లో భాగంగా ప్రభుత్వంతో కలిసి పని చేస్తోందని సామ్సంగ్ ప్రతినిధి అన్నారు. గౌతమ్ బుద్ధ విశ్వవిద్యాలయం, వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఆర్.కె సిన్హా తో పాటు సామ్‌సంగ్ మరియు ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారుల హాజరైన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికేట్ లు అందజేశారు. సంవత్సరం పాటు జరిగిన ప్రోగ్రామ్ ముగింపులో భాగంగా, ప్రతి డొమైన్ నుండి టాపర్‌లకు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేస్తారు మరియు ఢిల్లీ/ఎన్ సి ఆర్ లోని సామ్‌సంగ్ కేంద్రాలను సందర్శించే అవకాశాన్ని పొందుతారు.

# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ జూరిడిక్షన్ చైర్మన్‌గా దాడి సత్యనారాయణ నియామకం

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త




విశాఖపట్నంలో ఎన్నో దశాబ్దాలుగా ప్రజాసేవ చేస్తూ నిరుపేదల అభివృద్ధికి కృషి చేసిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ద్వారా సౌత్ జూరిడిక్షన్ చైర్మన్‌గా నియమించారు. ఈ విషయాన్ని కమిటీ వారు లేఖ ద్వారా తెలియజేశారు.వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులు గాని, వాటి కోసం వెచ్చించే రుసుముకు గానీ సరైన న్యాయం జరగని సందర్భంలో వారికి తగిన న్యాయం చేసేందుకు ఈ చైర్మన్ పదవిని వినియోగించాలని వారు కోరారు. దీనిపై మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ నేషనల్ కన్స్యూమర్ కమిషన్ రైట్స్ సంస్థ తను చేసిన ప్రజాసేవను గుర్తించి సౌత్ జూరిడిక్షన్ చైర్మన్ పదవిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ తన పై వారు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తాను అని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న అన్ని ప్రాంతాలలో పర్యటించి వినియోగదారుల సమస్యలపై పోరాటం చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. తనకు ఈ పదవిని ఇచ్చిన నేషనల్ కన్స్యూమర్ కమిషన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ గౌ.శ్రీ.సాయి రమేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విజయసాయి రెడ్డి హయాంలో వైసిపికి పూర్వ వైభవం

## డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త



విశాఖ మహా నగర పాలక సంస్థ (జీ వీ ఎం సీ) డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మీడియా సమావేశం ఆదివారం డాబాగార్డెన్స్ లోని విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర జిల్లాలకు సమన్వయ కర్త గా వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వీ.విజయ సాయి రెడ్డి నియామకం అభినందనీయం అన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమం, జీ వీ ఎం సీ ఎన్నికల్లో విజయ సాయి రెడ్డి కృషి ఎంతో వుంది అని గుర్తు చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సమన్వయ కర్త గా ఎం ఎల్ సీ బొత్స సత్యనారాయణ నియామకం హర్షణీయం అన్నారు. అలాగే, వైసిపి విశాఖ పట్నం జిల్లా అధ్యక్షునిగా గుడివాడ అమర్నాథ్ నియామకం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గుడి వాడ జిల్లా అధ్యక్షుడుగా నియామక శుభసూచకం అన్నారు. ఉత్తరాంధ్రలోని విశాఖ బలమైన జిల్లాగా విశాఖ జిల్లా మరింత పటిష్ఠం అవుతుంది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది అన్నారు. వైసిపి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు వచ్చేలా కృషి చేస్తాం అన్నారు. ప్రజా సమస్యలు మీద పోరాటం చేస్తాం అన్నారు. కాగా, విజయసాయి రెడ్డి మీద దేవాదాయ శాఖ అధికారినికి సంభందించి వచ్చిన ఆరోపణలు అవాస్తవం అని తేలింది అని ఆయన స్పష్టం చేశారు. వైసిపి నేత, వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ మాజీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ మాట్లాడుతూ, గతంలో విజయ సాయి రెడ్డి ఇంచార్జుగా వున్నపుడు వైసిపి బలోపేతం అయ్యి 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది అన్నారు. మళ్ళీ ఆయన నాయకత్వంలో చరిత్ర పునరావృతం అవుతుంది అన్నారు. జగన్ ఆయనను నియమించడం వచ్చే ఎన్నికల్లో గెలుపు నకు నాంది పలుకుతుంది. జగన్ కు ధన్య వాదాలు తెలిపారు. వైసిపి హయాంలో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధ్యాన్యత ఇచ్చారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి. జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమం" 2024 అక్టోబరు 21 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 21 వ తేదీ సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# 'ప్రపంచ ఆస్టియోపారోసిస్ దినం' పై అవగాహన

## డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

విశాఖపట్నం, అక్టోబర్, 20, ప్రభాతవార్త



మన శరీరంలో ఎముకలు అనేవి మన శరీరానికి ఊతకర్ర లాంటివి .మన శరీరం ఎముకలు ఎంత దృఢం గా ఉంటే మీ శరీరం కూడా అంత దృఢం గా ఉంటుంది,.. జీవకళ లాంటి ఎముకలను గుల్లగా పెళుసు గా మార్చే జబ్బును ఆస్టియోపారోసిస్ అంటారు. మీ ఆస్టియోపోరోసిస్ అనేది ఎముకలు బలహీనంగా పెళుసుగా మార్చుతుంది. ఈ రోజు ఈ జబ్బు పై ఆరోగ్యం పై దృష్టి పెట్టి అది పెళుసుగా గుల్లగా మారకుండా తగిన జాగ్రత్తలు అవగాహన అవసరము .ఈ బోలు ఎముకల వ్యాధి లో తేలికపాటి దగ్గు ,తుమ్ములు కూడా ఎముకలు విరిగి పోతాయి. లేదా ఒంగి తుంటి ఎముక లేదా మణికట్టు ఎముకలలో పగుళ్ళు వచ్చును. సాధారణంగా 35 సంవత్సరాలు దాటిన మహిళల్లో కొనబడును. ఈ వ్యాధి వలన ఎముక విరిగిన ప్రాంతంలో కొత్త ఎముక వృద్ధి చెందదు.కారణములు ఏమనగా - ఇది మగ వాళ్ళ కంటే ఆడవాళ్ళలో నెలసరి ఆగిపోయే దశలో వచ్చును. తగినంత సూర్యరశ్మి శరీరానికి అందకపోవడం, వ్యాయామం లేకపోవడం, మద్యపానం, ధూమపానం, చేయడం, శరీరంలో కాల్షియం స్థాయి తగ్గడం ,మరియు కొంతవరకు జన్యుపరంగా కూడా వచ్చును. లక్షణములు ఏమనగా - వెన్నునొప్పి శరీరాకృతి వంగిపోవడం, ఎత్తు తగ్గుతున్నట్లు ఉండడము, చిన్న ప్రమాదాలకు వెన్నుముక విరిగిపోవడం ,వెన్నుపూస లో పగుళ్లు ఏర్పడి వెన్నెముక తుంటి ప్రాంతములలో తుంటి ఎముక పగుళ్లు వలన గాయాలు త్వరగా నయం కావు. హిప్ జాయింట్ ఫ్రాక్చర్లు త్వరగా నయం కావు. ఎక్కువ సమయం పట్టును. రోగ నిర్ధారణ పరీక్షలు ఏమనగా - ఎక్స్ రే, డెక్స స్కానింగ్, ఎముక సాంద్రత పరీక్ష ,కొన్ని రక్తపరీక్షలు, చికిత్స ఏమనగా ఈ వ్యాధికి ఎటువంటి లక్షణాలు కనబడవు ఇంకా ప్రతి వ్యక్తి 45 సంవత్సరాలు దాటిన తర్వాత పై పరీక్షలు చేయించుకోవాలి, వ్యాధి ప్రారంభంలోనే వైద్యుల్ని సంప్రదించాలి ,మద్యపానం ధూమపానం మానేయాలి. ఎముకల దృఢత్వానికి విటమిన్-డి, కాల్షియం లభించే ఆహారపదార్థాలు తీసుకోవాలి. పాలు పాలతో ఉన్న పదార్థములు తినాలి.పై విధంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ శాఖ - సామాజిక ప్రజా వైద్యులు డాక్టరు కుప్పిలి సురేష్ బాబు సమాజ సేవలో భాగంగా అవగాహన కలిగించారు

# యాజమాన్య దావాలో టఫేకి అనుకూలమైన ఉత్తర్వులు

అల్లిపురం, అక్టోబర్, 20, ప్రభాతవార్త

మాస్సే ఫెర్గూసన్ యొక్క బ్రాండ్ యాజమాన్య హక్కులపై వివాదంలో, టఫే మద్రాస్ హైకోర్టులో ఏజీసిఓ యొక్క అనుబంధ సంస్థ మాస్సే ఫెర్గూసన్ కార్పొరేషన్‌పై సివిల్ దావా వేసింది. పైన పేర్కొన్న ట్రేడ్‌మార్క్‌లు భారతదేశంలోని టఫే కి ప్రత్యేకమైనవని వాటికి టఫే మాత్రమే యజమాని అని టఫే పేర్కొంది. టఫే భారతదేశంలోని మాస్సే ఫెర్గూసన్ బ్రాండ్ ట్రేడ్‌మార్క్‌లకు టఫే సరైన యజమాని అని డిక్లరేషన్‌ను అభ్యర్థించింది. ఎం ఎఫ్ బ్రాండ్‌లు/ట్రేడ్‌మార్క్‌లు టఫే యొక్క ప్రత్యేక వినియోగంలో జోక్యం చేసుకోకుండా ఏజీ సివో యొక్క మాస్సే ఫెర్గూసన్ కార్పొరేషన్ మరియు దాని ప్రతినిధులను నిరోధించడానికి అభ్యర్థన తాత్కాలిక నిషేధాలను కోరింది. దావా జరుగుతున్నప్పుడు, మాస్సే ఫెర్గూసన్ బ్రాండ్‌లు/ట్రేడ్‌మార్క్‌ల యజమాని, యజమాని లేదా హక్కులను కలిగి ఉన్న వారిగా ప్రదర్శించకుండా వారిని నిషేధించడం కూడా దీని లక్ష్యం. హైకోర్టు రెండు పక్షాల నుండి వివరణాత్మక సమర్పణలను విన్న తర్వాత, నిన్నటి (17.10.2024,) ప్రకటన మధ్యంతర ఉత్తర్వు ద్వారా టఫే కి అనుకూలంగా పై నిషేధాజ్ఞలను మంజూరు చేసిందని ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు.

# విద్యార్థి స్థాయి నుంచే దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

జగదాంబ, అక్టోబర్, 20, ప్రభాతవార్త



విద్యార్థి స్థాయినించే తమలోని దాగివున్న ప్రతిభను వెలిగి తీయడంలో ఇటువంటి పోటీలు దోహద పడతాయని కంకటాల సిఎండి కంకటాల మల్లికార్జునరావు, రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ అధ్యక్షులు ధర్మేందర్ , యూత్ సర్వీసెస్ డైరెక్టర్లు ఆశా జాస్తి, కరుణ పేర్కొన్నారు. ఆదివారం రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ చెఫ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల చెందిన 8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన స్వచ్ఛమైన ఆహారం అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించినా తీరు ఆకట్టుకుందన్నారు. సహజంగా నిరంతరం చదువే అని కాకుండా తమ తల్లిదండ్రులు ఇళ్లల్లో చేసిన ఆహారాన్ని చూస్తూ.... ఇక్కడ స్వయంగా వారే తయారుచేయడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేయడంలో వైజాగ్ కపుల్స్ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ కపుల్స్ సభ్యులు కృష్ణారావు, జ్యోతి, శిల్ప, డాలి, శేషుబాబు, చెఫ్ లు సుధాకర్, జోగారావు పాల్గొన్నారు.. విజేతలుగా ప్రథమ బహుమతి గ్రీన్ డెల్ విద్యార్థిని అదిరిట గోగి, ద్వితీయ బహుమతి నారాయణ పాఠశాల అలోక్యనా, తృతీయ బహుమతి పి హన్సిక, ప్రత్యేక బహుమతి ఇంటెల్ కె రహినిక గెలుపొందారు. దీంతోపాటు హాజరైన విద్యార్థిని విద్యార్థులందరికీ పార్టిసిపేట్ బహుమతులు అందజేశారు.

# బొత్స ఇప్పటి వరకూ ఎందుకు రాలేదు..? : కిమిడి నాగార్జున

**విజయనగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి**



చీపురుపల్లి నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కూడా అయి ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బొత్స సత్యనారాయణ ఇప్పటి వరకూ గుర్ల మండలం గుర్ల గ్రామానికి ఎందుకు రాలేదని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున వైసీపీ నాయకులను ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యే కళా వెంకట్రావు గుర్ల గ్రామాన్ని ఎందుకు సందర్శించలేదని ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు తన ప్రశ్నకు సమాధానం చెప్పాలిన నాగార్జున డిమాండ్ చేశారు. గుర్ల గ్రామంలో డయేరియా వ్యాధికి సంబంధించి వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకుల తీరును దుయ్యబట్టారు. గుర్ల గ్రామంలో నెలకొన్న సమస్యను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితు లను అర్థం చేసుకోకుండా, అవగాహన చేసుకోకుండా బొత్స సత్యనారాయణ, మజ్జి శ్రీనివాసరావుతో పాటు పక్క జిల్లాల నుంచి వచ్చిన వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాగార్జున విమర్శించారు. జగన్‌తో పాటు సదరు వైసీపీ నాయకులంతా అవాస్తవాలు చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అసలు ఐదేళ్ళ పాలనలో జగన్ వైద్య రంగానికి ఏం చేశారని నాగార్జున ప్రశ్నించారు. ఆస్పత్రుల స్థితిగతులను అస్సలు పట్టించుకోలేదని, కనీసం ఆస్పత్రుల్లో పరికరాలను కూడా ఏర్పాటు చేయలేకపోయారని ఆరోపించారు. ఒకవేళ ఏదైనా చేసి ఉంటే బిల్లులు చూపించగలరా అని ప్రశ్నించారు. గుర్ల గ్రామంలో డయేరియా ప్రబలిన వెంటనే ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధిని సమర్థవంతంగా నియంత్రిస్తే వైసీపీ నాయకులు అబద్ధాలు చెప్పడం సబబు కాదని, ఇలాంటివి మానుకోవాలని నాగార్జున వ్యాఖ్యానించారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

**చీపురుపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలను దశల వారీగా అభివృద్ధి చేసుకోవాలని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని అలజంగి ఉదయపలస, చీపురుపల్లి గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో మంజూరైన సిసి రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలను దశలవారీగా అభివృద్ధి జరుపుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పల్లెలు అభివృద్ధి చెందాలనేది దృఢ సంకల్పంతో ఎన్డీఏ ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందని యువనేత రామ మల్లిక్‌నాయుడు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం అలజంగి గ్రామ పంచాయతీలో పల్లె పండుగ వాతావరణంలో పల్లె పండుగ వారోత్సవాలు పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆర్‌ఈసీఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, జనసేన పార్టీ చీపురుపల్లి ఇన్‌చార్జి విసిరిగి శ్రీనివాసరావు, అలజంగి తెలుగుదేశంపార్టీ నాయకుడు శనపతి శ్రీనివాసరావు, చీపురుపల్లి మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఎంకల అప్పారావు, పాల్గొన్నారు.

## దుప్పలపూడిలో పల్లె పండుగ

**రామభద్రపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



మండలంలో దుప్పలపూడిలో పల్లెపండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు, ఎంపిటిసి మడకం తిరుపతినాయుడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను రంగవల్లులతో తీర్చిదిద్దారు. కార్యక్రమంలో నాయకులు కండిపిలి సింహాచలంనాయుడు, శీర ఈశ్వరరావు, శీర వేణుగోపాల్, వైకుంఠం తిరుపతిరావు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## అడ్డగోలు వ్యాపారాలు...! అక్రమ వసూళ్ళకు అవకాశాలు...!!

**మక్కువ, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**

మండలంలోని అక్రమ వ్యాపారాలకు అలవాటుపడ్డ వ్యాపారస్తులు తరచూ తనిఖీల పేరుతో నకిలీ అధికారులు వచ్చి పట్టుకున్నప్పటికీ బయటికి చెప్పుకోలేని దుస్థితిలో వారు అడిగినంత చెల్లించుకుంటూ పన్నులు కట్టకుండా చోటు చేసుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టే క్రమంలో అడ్డగోలు వ్యాపారాలు తరచూ నకిలీలకు బుక్ అయిపోతూ ఉన్నారు. ఎవరు అసలు ఉద్యోగులు ఎవరు నకిలీలో తెలుసుకోలేని స్థితిలో వ్యాపారస్తులు ఉన్నారని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే అక్రమంగా చేస్తున్న పలు పిడిఎస్ బియ్యం, ఖైనీ, గుట్కా, పాన్ మసాలా వంటి అక్రమ వ్యాపారాలతో పాటు నాసిరకం కిరాణా దినుసులు, నూనె ప్యాకెట్లు అలాగే స్థానికంగా తయారయ్యే ఎవిఎ ఆమోదం లేని శీతల పానీయాలు కాలం చెల్లిన పలు వస్తువిక్రయాలు వంటివి క్రయ విక్రయాలు జరుగుతుండడం మండలంలో కొంతమంది వ్యాపారులకు వరంలా మారింది. మండలంలో ఎక్కువ శాతం గిరిజన ప్రాంతం కలిగి ఉండటం వల్ల అలాగే పక్క రాష్ట్రం ఒడిశా నుంచి కూడా ప్రతి గురు,శుక్ర, శనివారాల్లు సంతలకు అధిక సంఖ్యలో నిత్యావసర తదితర వస్తువులు కొనుగోలు చేసేందుకు ప్రజలు వస్తూ ఉంటారు. వీరిని ప్రభుత్వ పన్నుల నుంచి తప్పించుకుని కొనుగోలు చేసే సరుకులను ప్రజలకు విక్రయిస్తూ పరిపాటిగా మన్నుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించి కొంత మంది జీఎస్టీ, ఇన్‌కంట్యాక్స్, సేల్ ట్యాక్స్, డ్రగ్స్ అధికారుల మంటూ వ్యాపారుల నుంచి దోచుకోవడం అది అయా శాఖల ప్రభుత్వ శెలవు దినాలలో వసూళ్ళకు పాల్పడటం కూడా సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. ఇలా పెట్టుబడి లేని వసూలు వదిలించుకున్నప్పటికే వ్యాపారం మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కూడా ఒకింత కొసమెరుపు. మండల కేంద్రంలో శనివారం నాడు జరిగిన ఉదంతమే ఇందుకు నిదర్శనమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ముమ్మర తనిఖీలు చేపట్టి ఎటువంటి వ్యాపారాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న వారికి ఎంతో ఊతంగా ఉండని పలు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

## పల్లె పండుగతోనే గ్రామాల అభివృద్ధి

**కురుపాం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధికి నాంది పలికిందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉరిడి, గుజ్జువాయి పంచాయతీలలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రవేశ పెట్టిన పల్లె పండుగ కార్యక్రమం వల్ల గ్రామాల అభివృద్ధికి నోచుకున్నాయని ఆమె అన్నారు. గత పదేళ్ళలో గ్రామాలు అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆమె అన్నారు. ఉరిడి పంచాయతీలో గుంజరావ నుంచి ఉరిడి వరకు 2.15 కిలోమీటర్ల రహదారి 1.5కోట్లు తోను, గుజ్జువాయి పంచాయతీఓల మంటి కొండ నుంచి చిన అంటిజోల వరకు 1.6 కిలో మీటర్ల రహదారిని రూ.1.45 కోట్లుతో మమంజూరైన బిటి రోడ్డులు పనులు ప్రారంభం చేశారు. ఎంపిడివో ఉమామహేశ్వరి, ఎ.పి.ఒ బాబాజి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేష్, కురుపాం మండలం కన్వీనర్ కొండయ్య, వెంపటాపు బారతి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామలాంబ పండుగ ఖరారు చేసిన ఉత్సవ కమిటీ

**సాలూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**



సాలూరు పట్టణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారు పండుగ నిర్వహించేందుకు జమీందారు యువ రాజు విక్రమ సన్యాసిరాజు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్యామలాంబ ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహిం చిన ఈ సమావేశానికి మహిళా శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ మేరకు వచ్చే ఏడాది 2025 మే నెల 18,19,20 తేదీన అమ్మవారి పండుగ చేసేందుకు ఉత్సవ కమిటీ ఖరారు చేసింది. టిడిపి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఈశ్వరమ్మ, నెమ్మాది చిట్టి, పుర పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఆరుగురు జూదరులు పట్టివేత

**నెల్లిమర్ల,అక్టోబరు 20 ప్రభాతవార్త**



మండల పరిధిలోని సారిపల్లి టిడ్ కో కాలనీ సమీపంలో జూదమాడుతున్న ఆరుగుర్ని నెల్లిమర్ల పోలీసులు ఆదివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.గణేష్ చెప్పారు. అలాగే వారి నుంచి 5520 రూపాయిలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# 2022లో జగన్, కోలగట్ల ఎందుకు రాలేదు..?

### విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

**విజయనగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి**



2022వ సంవత్సరంలో విజయనగరం గాజులరేగలో డయేరియా ప్రబలినప్పుడు అక్కడికి అప్పటి సీఎం జగన్, అప్పటి ఎమ్మెల్యే కోలగట్ల ఎందుకు రాలేదని, ఎందుకు రాలేకపోయారని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు ప్రశ్నించారు. గుర్ల గ్రామంలో డయేరియాకి సంబంధించి వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2022లో గాజులరేగలో డయేరియా వచ్చినప్పుడు అప్పటి ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించలేదని, అస్సలు పట్టించుకోలేదని ఆరోపించారు. గుర్ల గ్రామంలో డయేరియా కేసు బయటపడిన వెంటనే ఎన్డీయే ప్రభుత్వం హుటాహుటిన స్పందించి తక్షణ చర్యలు చేపట్టి పరిస్థితిని నియంత్రిస్తే వైసీపీ నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ తగుదునమ్మా అంటూ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆక్షేపించారు. గుర్ల గ్రామంలో డయేరియా నియంత్రణలో తక్షణం స్పందించిన అధికారులందర్నీ అభినందించాలని ఆమె పేర్కొన్నారు. బాగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని, అధికారులను ప్రోత్సహించాల్సింది పోయి బురద చల్లడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. చేతనైతే సాయం చెయ్యాలి లేకపోతే ఊరుకోవాలి గానీ ఇలా ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సబబు కాదని, ఇలాంటివి మానుకోవాలని ఆమె ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు హితవు పలికారు.

## నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన..!

**విజయనగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 21వ తేదీ సోమవారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. గుర్ల గ్రామంలో డయేరియా బాధితులను ఆయన పరామర్శించనున్నారు. సోమవారం ఉదయం 9.30గంటలకు ఆయన విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 11 గంటలకు నెల్లిమర్ల రైల్వే స్టేషన్ సమీపంలోని ఎస్ఎస్ఆర్ పేట సోర్స్‌కు చేరుకుంటారు. అక్కడ సోర్స్ తనిఖీ అనంతరం గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం గుర్ల గ్రామానికి చేరుకుని జల్‌జీవన్ మిషన్ పనులను, గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను, తాగునీటి సరఫరా వ్యవస్థను తనిఖీ చేస్తారు. గ్రామస్తులతో ముఖాముఖీగా చర్చిస్తారు. అనంతరం ఆయన మధ్యాహ్నం 12గంటలకు బయలుదేరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు చేరుకుని గుర్ల గ్రామంలో నెలకొన్న డయేరియా పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు విజయనగరం నుంచి బయలుదేరి విశాఖ చేరుకుని అక్కడి నుంచి విమానంలో గన్నవరం వెళతారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనులకు ఎంపిపి, జడ్పీటీసీ శంకుస్థాపన

**చీపురుపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ఆదివారం ఉదయం చీపురుపల్లి పట్టణ పాత గౌడవీధిలో చేపట్టనున్న ఎస్ఆర్ఈజీఎస్ పనులకు ఎంపిపి వెంకట నర్సమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష నాయులు శంకుస్థాపన చేశారు. చీపురుపల్లి పట్టణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపొనెట్ వర్క్స్‌లో భాగంగా పట్టణంలో గవిడి వీదిలో సుమారు 30 లక్షలు రూపాయలతో మంజూరైన సిమ్మెంటు రోడ్డు పనులను ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, సిమ్మెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు కోటి పదిహేను లక్షలు రూపాయలు మెటీరియల్ కాంపొనెస్ట్ నిదులు కేంద్రం చీపురుపలి మేజర్ పంచాయతీకి మంజూరు చేసిందని ఈ పనులు సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు పూర్తి చేస్తామన్నారు. ఇవి కేంద్రం నేరుగా పంచాయతీలకు కేటాయించిన నిధులు కాబట్టి పంచాయతీ అకౌంట్‌లో పనులు పూర్తయిన తరువాత బిల్లులు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలో గ్రామ సభ ద్వారా సుమారు 80 వరకు పనులు గుర్తించి గ్రామ సభ ద్వారా పంచాయతీ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించామని అయితే సుమారు 17 పనులు కోటి పదిహేను లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని పనులు పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు, సర్పంచ్ మంగళిరి సుధారాణి, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ జీవనోపాధికి చేయూత

**కురుపాం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**




కురుపాం మండల కేంద్రంలోని ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో మిస్బా వెల్ఫేర్ సొసైటీ, విశాఖపట్నం మాజీ నేవీ ఉద్యోగులు సంయుక్త సహకారంతో జీవనోపాధి కల్పిస్తున్నట్లు ఎస్.సొసైటీ కార్యదర్శి గౌస్ అన్నారు. ఆదివారం కురుపాంలో వీరికి కొబ్బరి కాయల, పూజ సామాగ్రి అమ్మకం, కిరణాషాప్, హోటల్ ఏర్పాటుకు కావాల్సిన వస్తువులు, నగదును వితరణగా అందించారు. ఈ సందర్భంగా మిస్బా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ పిరస్‌ఖాన్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో గౌరవంగా బతికే ఉద్దేశ్యంతో సహకారం అందించినట్లు చెప్పారు. మాజీ ఉద్యోగి నగేష్ మాట్లాడుతూ తాము అందిస్తున్న సహకారాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అలాగే మరింత మందికి దీని ద్వారా సహకారం అందించాలని కోరారు. ట్రాన్స్ జెండర్ గ్రూప సభ్యులకు చీరలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో మిస్బా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అబ్దుల్లా, ఈ నేవి ఉద్యోగులు సీరాజుద్దీన్, ప్రతాప్, తిరుపతిరావు, ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ ట్రాన్స్ జెండర్ గ్రూప్ అధ్యక్షులు గీత రాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థినులు ఎంపిక

**నెల్లిమర్ల,అక్టోబరు 20 ప్రభాతవార్త**

నెల్లిమర్ల కస్తూరిబా గాంధీ విద్యాలయ కు చెందిన ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఆ విద్యాలయ ప్రత్యేక అధికారి బి.ఉమ తెలిపారు. విద్యాలయకు చెందిన పదోతరగతి విద్యార్థిని వి.లిఖిత రాష్ట్ర స్థాయి అండర్-17 త్రోబాల్ పోటీలకు, వై.హారిక అండర్-19 బాస్కెట్ బాల్ పోటీలకు, ఎస్.భారతి అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. ఆ ముగ్గురు విద్యార్థినులను ప్రత్యేక అధికారి ఉమ అభినందించారు.అలాగే స్థానిక ఎంజెపి ఎపి బిసి బాలికల గురుకుల కళాశాల విద్యార్ధిని ఎ.ప్రమీల రాష్ట్ర స్థాయి డిస్కస్ త్రో పోటీలకు ఎంపికయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.రమామోహిని ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విద్యార్థిన్ని అభినందించారు.

## పురిటపెంటలో చురుగ్గా పారిశుద్య పనులు

**గజపతినగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త**



మండలంలోని పురిటిపెంట పంచాయితీలో కార్యదర్శి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆదివారం పారిశుద్య పనులు చురుగ్గా చేపట్టారు. శనివారం ఎంపీడీఓ బి.కళ్యాణి ఈ పంచాయితీలో విస్తృతంగా తనికీలు చేపట్టి ఇక్కడ నెలకొన్న అపరిశుభ్రతపై పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నేపద్యంలో ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ గుబురుగా ఉన్న మొక్కలను, చెత్త చెదారాలను తొలగించారు. అలాగే పంచాయితీ కార్యాలయం సమీపంలో సమస్యగా ఉన్న మురుగునీరు సమస్యను పరిష్కరించారు.

## పల్లెల అభివృద్దే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే

**శృంగవరపుకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**



పల్లెల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎస్.కోటలోని సాయిరాం కాలనీలో 17 లక్షలు వెంకటరమణ పేటలో 25 లక్షలు, తిమిడిలో 15 లక్షలు రూపాయల విలువ చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే కోళ్ళ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ సారథ్యంలో రాష్ట్రంలో ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పారీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, జనసేన పారీ నియోజకవర్గ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ప్రతీ ఏటా నాలుగు చోట్ల డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి**




మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు తాము తయారు చేసిన హస్త కళాకృతులు, ఉత్పత్తి చేసిన వస్తువులు ఏడాది పొడవునా మార్కెటింగ్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లను సెర్ప్ ద్వారా చేస్తున్నట్లు రాష్ట్ర సెర్ప్, చిన్న,మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం రాష్ట్రంలో ప్రతి ఏటా నాలుగు చోట్ల అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. దీంతో పాటు అమరావతిలో పది ఎకరాల్లో శాశ్వత స్థాయిలో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకం, ప్రదర్శన కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తగిన స్థలం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరామని, సిఎం ఇందుకు అంగీకరించినట్లు చెప్పారు. అఖిల భారత డ్వాక్రా బజార్ 2024 ముగింపు సందర్భంగా స్థానిక లోయర్ ట్యాంకు బండ్ రోడ్డులోని సరస్ ప్రాంగణం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులకు ఇతర ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే గొప్ప అవకాశాన్ని ఈ ప్రదర్శన కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వివిధ ప్రాంతాల నుంచి స్టాల్స్ ఏర్పాటు నిమిత్తం వచ్చిన డ్వాక్రా సంఘాల వారికి మంచి అతిధ్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటికో ఔత్సాహిక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు రూపొందించిన చేతి ఉత్పత్తులు, వస్త్రాలు, హస్త కళాకృతులు వంటి వాటిని కొనుగోలు చేయడం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు గత పది రోజుల్లో తమకు కల్పించిన ఆతిథ్యం, వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త రూపొందించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యానికి తగ్గట్టుగా రూపొందించినదే ఈ ప్రదర్శన అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నాబార్డు డిజిఎం నాగార్జున, ఎల్‌డిఎం రమణమూర్తి, డిసిసిబి సీఈఓ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే డయేరియా తీవ్రత : ఎమ్మెల్సీ బొత్స

**గుర్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**



ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే గుర్ల మండలం గుర్ల గ్రామంలో డయేరియా విజృంభించిందని ఎమ్మెల్సీ బొత్స ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల అలసత్వం కారణంగా డయేరియా తీవ్రత తగ్గకపోగా మరింత పెరిగిందని విమర్శించారు. దరిమిలా ప్రజలు ఆందోళన చెందే పరిస్థితి నెలకొందని ఆయనన్నారు. బొత్స ఆదివారం గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయేరియా వ్యాధితో చికత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మరో ఇద్దరు డయేరియా బారిన పడ్డారన్నారు. ఆసుపత్రిలోనే ఇంకా 145 మంది బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కారణంగా గుర్లలో అప్రకటిత బంద్ కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. వైద్య శిబిరం ఖాళీ చేయించి రోగులు లేరంటూ అధికారులు చెబుతున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకూ డయేరియాతో జిల్లాలో 16 మంది మృతి చెందారన్నారు. ఇవి సహజ మరణాలు కాదని, ప్రభుత్వ వైఫల్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి ప్రజారోగ్యం పట్ల అప్రమత్తమవ్వాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బొత్స హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మండల నేతలు పొట్నూరు సన్యాసినాయుడు, శీర అప్పలనాయుడు, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేని సమాజ నిర్మాణమే ధ్యేయం : ఎంఎల్ఎ లోకం నాగమాధవి

**నెల్లిమర్ల,అక్టోబరు 20 ప్రభాతవార్త**



అవినీతి లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని పూతికపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిదులు 17లక్షల రూపాయిలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సిసి కాలువలకు ఆమె పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు పారదర్శకంగా జరుగుతాయని అన్నారు. అవినీతి మచ్చ లేకుండా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని అన్నారు. అభివృద్ధి పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. మరో విడత కూడా నిదులు విడుదలకు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. రోడ్లు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సభలో ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లుగానే గ్రామ పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్తను రోడ్లపైన, మురికి కాల్వల్లోనూ వేయరాదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వంపైనే భారం వేయకుండా పౌరులుగా మనం కూడా బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. టిడిపి, జనసేన నాయకులు సువ్వాడ రవిశేఖర్,చనమల్లు వెంకటరమణ, కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, ఎడ్ల గోవిందరావు, కొండమ్మ, పతివాడ శ్రీనివాస రావు, జనా ప్రసాద్, ఎం.ఎం.నాయుడు,నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ,మద్దు సూర్యనారాయణ, ఎడ్ల లక్ష్మి,శీర శ్రీను,బిజెపి మండల నాయకుడు బూర్లె శ్రీధర్,ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఎపిఓ అరుణకుమారి,హెడ్‌డిటి రవిశంకర్, మండల ఇంజినీరింగ్ అధికారి పాలూరి శ్రీనివాసరావు,వెలుగు ఎపిఎం సురేష్, పంచాయితీ కార్యదర్శి వానపల్లి అనూష తదితరులు పాల్గొన్నారు.






శ్రీకాకుళం వార్త



# నిరుపేద దళితులకు భూమిహక్కు కల్పించాలి



కంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జీవనోపాధి కోసం భూమిలేని నిరుపేదలకు భూమి ఇచ్చి హక్కులు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి మక్రిపాటి పూర్ణ కోరారు. శనివారం అమరావతిలో నారా లోకేష్ని కలిసి వినతిపత్రం అందించి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేద దళితుల కుటుంబాలు ఉన్నాయని వారంతా జీవనోపాధి కోసం వలసలు వెళ్లి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి స్థానికంగా భూమి ఇచ్చి హక్కులు కల్పిస్తే వారు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సాగించుకుంటారని ఆయనను కోరారు. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# పల్లె గ్రామాల్లో పండగ వాతావరణం

కంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులకు పల్లె పండుగ కార్యక్రమంలో శంకుస్థాపనలు నిర్వహించడం హర్షదాయకమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం కంచిలి మండలం శాసనాం, గోకర్ణపురం, జలంత్రకోట పంచాయతీల్లో జరిగిన పల్లెపండుగ కార్యక్రమాలకు ఎంపీడీఓ వి.తిరుమలరావు అధ్యక్షత వహించారు. ఆయా పంచాయతీల్లో కూటమి నాయకులు పాల్గొని గత ప్రభుత్వంలో పల్లె గ్రామాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ముందుగా పల్లె గ్రామాల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో పంచాయతీల అభివృద్ధి



వీరఘట్టం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

పల్లెపండుగతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని గ్రామపెద్దలు అన్నారు. ఆదివారం మండలంలోని తూడి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు రాకపోవడంతో నిర్వీర్యం అయిపోయాయని దీని కారణంగా అభివృద్ధి కుంటు పడిందని వారన్నారు. అయితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ల పుణ్యమా అంటూ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించడం ఎంతైనా శుభ పరిణామేనని వారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రౌతు నవీన్కుమార్, సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణ, ఎపిఓ జి.సత్యంనాయుడు, చందక వెంకటరమణ, చందక కేశవరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పర్రి విజయకుమారి, కొనిశ అప్పలనాయుడు, రావాడ ప్రసాదరావుతో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో దివంగత ఎంపీపీ బొడ్డేపల్లి సేవలు చిరస్మరణీయం

ఆమదాలవలస, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం అనునిత్యం పాటుపడే నేతలు ప్రజల మదిలో చిరస్థాయిగా, చిరంజీవిగా నిలిచిపోతారని ఇందుకు నిదర్శనం దివంగత ఎంపీపీ బొడ్డేపల్లి మురళీధర్ నిదర్శనమని మాజీ జెడ్పీటీసీ బొడ్డేపల్లి మాధురి అన్నారు. ఆదివారం 18వ వర్ధంతి సందర్భంగా దివంగత ఎంపీపీ మురళీధర్ స్వగ్రామం అక్కులపేట గ్రామంలో మురళీధర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ బొడ్డేపల్లి మాధురి మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రానున్న భావి తరాల వారికి మురళీధర్ ప్రజలకు చేసిన సేవలను తెలియజేసే బాధ్యత తమపై ఉందన్నారు. మురళీధర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అతని ఆశయాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద్ గోపాల్, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎంపీటీసీ ప్రతినిధి లక్ష్మీనారాయణ, పేడాడ ప్రకాశరావు మాస్టర్, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, గురుగుబెల్లి వెంకటరమణ, గ్రామ ప్రజలు, మురళీధర్, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్కు రూ.20వేలు ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



టెక్కలి, కోటబొమ్మాళి మండల కేంద్రాల్లో పేదవాడికి రూ.5లకే నాణ్యమైన భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్ తన సొంత ఖర్చులతో నడుపుతున్న రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పశుసం వర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎన్టీఆర్, మోక్షజ్ఞ సేవా సంఘం ప్రతినిధులు ఆదివారం నిమ్మాడలో మంత్రికి రూ.20వేలు అన్న క్యాంటీన్ నిర్వహణకు అందజేశారు. దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేస్తే మరింత మంది పేదలకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, మోక్షజ్ఞ సేవా సంఘం ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

# కాటికి తీసుకెళ్లడానికి దళిత కుటుంబాలకు తీరని కష్టాలు



కొత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

వందలాది కుటుంబాలు ఉన్నా చనిపోయిన వ్యక్తికి కాటికి తీసుకెళ్లడానికి సరైన రహదారి మార్గం లేక దళిత కుటుంబాలు ఏళ్ల తరబడి పడుతున్న వైనం పాఠకులకు తెల్సిందే. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కొత్తూరుకు కూతవేటు దూరంలో ఉన్న పారాపురం దళితవాడలో వందలాది కుటుంబాలు నివశిస్తున్నాయి. బత్తిలి-అలికాం ప్రధాన రహదారి మార్గం పక్కనే ఉన్న గ్రామంలోని దళిత కుటుంబాలకు వ్యక్తి చనిపోతే చనిపోయిన వ్యక్తిని కడతేర్చడానికి ఆ కుటుంబ సభ్యులతో పాటు దళిత కుటుంబాలు పడుతున్న అవస్థలు వర్ణణాతీతం. ఇదే విషయమై దళిత కుటుంబాలు ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం శూన్యం. దళిత కుటుంబాల రోదన అరణ్యరోదనగానే మిగిలిపోయిందనే విమర్శలు ఉండనే ఉన్నాయి. ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చే ప్రజా ప్రతినిధులకు శవాలను కాటికి కడ తీర్చడానికి వెళ్లే క్రమంలో దళితులు పడుతున్న కష్టాలు కనపడడం లేదా అని దళిత కుటుంబాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. పంట కాల సమయాల్లో పడుతున్న అవస్థలు చెప్పనలవి కానివి. ఇదే విషయమై బిఎస్పీ పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డేపల్లి కృష్ణారావు, దళితవాడకు చెందినకుటుంబాలు, మహిళలు, యువత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల తీరుపట్ల ఈ సందర్భంగా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మండలస్థాయి, జిల్లాస్థాయి ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి చొరవ తీసుకుని సమస్యకు పరిష్కారం చూపించి స్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని దళిత కుటుంబాలతో సహా దళిత యువత నియోజకవర్గ బిఎస్పీ ఇన్చార్జ్ బొడ్డేపల్లి కృష్ణారావు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# వీరఘట్టంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



వీరఘట్టం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ పిలుపు మేరకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలే మారిపోతాయని తద్వారా అభివృద్ధి పరుగులు పెడుతుందని కూటమి నాయకులు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని కనీస సౌకర్యాలకు నోచుకోక అభివృద్ధి ఉంటి పడిపోయిందని వారన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో రహదారులు తాగునీరు విద్య, వైద్యం తదితర రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వారన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నీటి సంరక్షణ గుంటను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు సరిపల్లి అచ్చుతరావు, జనసేన పార్టీ పట్టణ క్రియాశీలక సభ్యుడు నందివాడ పండు టీడీపీ నాయకులు కర్రి నాగభూషణ్, జామి సింహాచలం, రాయిపల్లి రత్నాకర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పప్పల మహేష్, కర్రి అప్పన్న, జామి విజయ్, జలుమూరు ప్రవీణ్కుమార్, బండి చిన్న, అనంత్, పంచాయతీ ఈఓ రవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎన్ఆర్ఈజీఎస్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు



కొత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మౌళిక సదుపాయాల కల్పనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమం పల్లెపండుగ వారోత్సవాలన్న సంగతి అందరికీ తెల్సిందే. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక తెలుగుదేశం నాయకులు మండలంలోని ఇరపాడుగూడ, గొట్టిపిల్లి పంచాయతీ భూతలగూడ, లబ్బ తదితర గ్రామాల్లో బీటీరోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మండల తెదేపా నేతలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పల్లెల అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికలు రచించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కొణిదెల పవన్కళ్యాణ్లకు ఈ సందర్భంగా తెలుగుదేశం కూటమి నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, మాతల గాంధీ, అగతముడి మాధవరావు, లోతుగెడ్డ తాతబాబు,పడాల వెంకటకృష్ణ, కోయిలాపు సంజీవరావు, ముగితి కృష్ణారావు, పలువురు సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, సవర ఫల్గుణ, నిమ్మక కళావతి, పాలక రామ్మోహన్, శమ్మాన ఉదయ్కుమార్ తెదేపా నేతలు, కార్యకర్తలతో సహా కొత్తూరు ఎంపీడీఓ వి.నీరజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసత్యసాయి బాబా అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నరసన్నపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామి వారి 99వ జన్మదిన వేడుకలలో భాగంగా ఆదివారం స్థానిక మారుతీనగర్ సమితి నందు స్వామి వారి అవతార ప్రకటన దినోత్సవ సందర్భంగా పాదుక అష్టోత్తర శతనామావళి, సహస్ర పుష్పార్చన మరియు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ ఎం.అమ్మాయమ్మ, నరసన్నపేట జోనల్ కన్వీనర్ ఎంఎల్నాయుడు, జామి రామకృష్ణ, ఆర్.అప్పలస్వామి, ఆర్.నిర్మల, ఎల్.వి.రమణ, ముద్దాడ గోపాలరావు, మోహనరావు, రత్నకుమారి, భానుమతి, సత్యసాయి కుటుంబ సభ్యులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# టొయోటా గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం

గార, అక్టోబర్ 20 ప్రభాతవార్త

పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ టొయోటా కిర్లోస్కర్ మోటార్ ఈ రోజు టొయోటా గ్లాంజా యొక్క ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ కస్టమర్లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్ ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను అస్వాదించవచ్చునన్నారు. ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, పనితీరు మరియు సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిందన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



తమతో కలిసి తిరిగి పది మంది కష్టాలలో నేనున్నానంటూ ముందుండే స్నేహితుడు పొన్నాన శ్రీను అకాల మరణం మిగతా స్నేహితులను, కుటుంబ సభ్యులను శోకసముద్రంలో మంచేసింది. సంతబొమ్మాళి మండలం బడే నరసాపురం గ్రామానికి చెందిన పొన్నాన శ్రీను అకాల మరణం చెందారు. సంవత్సరం క్రితమే ఇంటికి పెద్ద దిక్కు అయిన తన తండ్రి మరణించగా ఇప్పుడు శ్రీను కూడా మరణించడంతో అందరినీ శోకసముద్రంలో ముంచేసి వారి కుటుంబానికి ఎవరూ పూడ్చలేని లోటు మిగిల్చింది. ఈ మేరకు తోటి స్నేహితులు ఆ కుటుంబాన్ని సాయం చేయడానికి ముందుకొచ్చారు. వీరు సేకరించిన రూ.18,116లను తల్లి మణికి అందజేశారు. ఈ మొత్తంలో సర్పంచ్ దుక్క భూషణ్రెడ్డి 10వేలు ఇవ్వగా, బడే శ్రీనివాస్రెడ్డి రూ.2116లు మిగతా స్నేహితులు రూ.6వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుక్క భూషణ్రెడ్డి, షన్ముఖ మాస్టర్, శివారెడ్డి, భానురెడ్డి, సుందర్, రమణరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు. వీరంతా అదే గ్రామానికి చెందిన కేపీ స్పందన ఫౌండేషన్కు చెందిన సభ్యులే కావడం విశేషం.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లుపడ కాలనీలో 12లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, కాలువ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా లొద్దపుట్టిలో 35లక్షల రూపాయలతో 12 రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కేదారిపురం, ముచ్చింద్ర బాలకృష్ణాపురం పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, నీలవేణి, దుర్యోధన, పద్మనాభం, బాలరాజు, పరశురాం, హరి, లోహిదాస్, నరేంద్ర, తులసయ్య, కురేష్, బుద్దాల నిర్మలారెడ్డి, ఆశి లీలారాణి, నందికి జాని, బాకి పార్వతీశం రెడ్డి, కాళ్ల జయదేవ్యాదవ్, శేఖర్, కొండ శంకర్రెడ్డి, నందిగాం కోటి, సాలిన ఢిల్లీరావు, గేదెల తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్తం సంబంధించిన వ్యాధి బాధితునికి ఆర్థిక సహాయం

కవిటి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలం కవిటి పంచాయతీ బట్టివానిపాలెం గ్రామానికి చెందిన చీకటి మదన్ (13) గత మూడు నెలలుగా రక్తం సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నాడు. ఇప్పటికే చాలా డబ్బులు అవసరం ఉన్నందున ఈ విషయం తెలుసుకుని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా భగత్సింగ్ సంఘం (చిన్నకర్రివానిపాలెం) వారు 13,100 మరియు శ్రీచింతామణి సీ ఫుడ్స్ యూనియన్ సభ్యులు తరపున 10,000 అలాగే తోటి స్నేహితుడు ఇంటిలో విషాదం ఉందని తెలుసుకుని (జగతి) 2014 టెన్త్ బ్యాచ్ 10100 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భగత్సింగ్ సంఘం సభ్యులు, శ్రీ చింతామణి సీఫుడ్ యూనియన్ సభ్యులు జగతి 2014 టెన్త్ బ్యాచ్ సభ్యులు మరియు గ్రామపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం

మెళియాపుట్టి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో కూటమి తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నిర్వహించారు. అందులో భాగంగా పెద్ద పద్మాపురం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, నీటి సరంక్షణ ట్రించులు, గోకులాలను అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్టీ మాకివలస గిరిజనులపై దాడి

జలుమూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని మర్రివలస పంచాయతీలోని ఎస్టీ మాకివలస గిరిజనులపై అమానుషంగా హరే కృష్ణ హరేరామ స్వామిజీలు శనివారం దాడి చేసినట్లు రాష్ట్ర ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబ యోగేశ్వరరావు మీడియా ముందు పేర్కొన్నారు. 139 సంవత్సరాలుగా అదే గ్రామంలో నివాసముంటున్న వారిపై, వారి భూములపై కబ్జా చేయడానికి అమాయకులైన గిరిజన కుటుంబాలను హింసిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు స్పందించి వారిని రక్షించాలని తెలిపారు. ఆదివాసి కుటుంబాలు గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవాలని ఆ భూములు మావేనని హరేకృష్ణ హరేరామ స్వామిజీలు అలజడి సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళలపై కూడా అమానుషంగా దాడి చేశారు. ప్రభుత్వం స్పందించి ఆదివాసులకు న్యాయం చేకూర్చాలని పేర్కొన్నారు.


# ఇంటర్ పరీక్ష ఫీజు నవంబర్ 11వ తేదీలోగా చెల్లించండి : డీవీఈఓ మంజులవీణ

వీరఘట్టం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మార్చి 2025లో జరగబోయే మొదటి మరియు రెండవ సంవత్సరం ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల యొక్క ఫీజులను నవంబర్ 11వ తేదీ లోపు చెల్లించాలని పార్వతీపురం మన్యం జిల్లా వృత్తి విద్యాధికారిణి డి.మంజులవీణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం లేదా రెండవ సంవత్సరం థియరీ పరీక్షల ఫీజు 600 రూపాయలు గాను జనరల్ మరియు ఒకేషనల్ ప్రాక్టికల్స్కు అదనంగా275 రూపాయలు, బ్రిడ్జ్ కోర్సు రాయాలనుకున్న విద్యార్థులు అదనంగా 165 రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే మొదటి మరియు రెండవ సంవత్సరం (రెండు సంవత్సరాల బ్యాక్లాగ్ పేపర్లు) పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు 1200 రూపాయలు, మొదటి మరియు రెండవ సంవత్సరం (రెండు సంవత్సరాలు కలిపి) ఒకేషనల్ ప్రాక్టికల్స్ రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు 550 రూపాయలు చెల్లించాలని ఆమె తెలిపారు. హాజరు మినహాయింపు (ప్రైవేటు) విద్యార్థిని విద్యార్థులు1500 రూపాయలు ఫీజు చెల్లించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పరీక్ష ఫీజును ఆన్లైన్లో చెల్లించడానికి ఆఖరి తేదీవరకు వేచి చూడకుండా ముందుగానే పరీక్ష ఫీజు ఆన్లైన్లో చెల్లించవచ్చని ఆమె తెలిపారు. వెయ్యి రూపాయల అపరాధ రుసుంతో నవంబర్ 20వ తేదీ వరకు ఫీజులు చెల్లించవచ్చని ఆమె తెలిపారు.

# కోర్టు కానిస్టేబుల్ విధులు కీలకం


శ్రీకాకుళం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



శిక్షలు శాతం పెరిగేందుకు కోర్టు కానిస్టేబుల్ విధులే కీలకమని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఐపీఎస్ పేర్కొన్నారు. కోర్టు విధులలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యత, అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల వారి కోర్టు కానిస్టేబుల్, కోర్టు (లైజన్) సమన్వయ సిబ్బందితో కోర్టు కేసుల విచారణ, సమన్స్, వారంట్స్ అమలు, సాక్ష్యాలను కోర్టులో హాజరు పర్చడం, కేసు అభియోగ పత్రాలు దాఖలు, వివిధ దశల్లో ఎదురవుతున్న సమస్యలు, ఇతరత్రా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి సమన్వయంతో పోలీస్ స్టేషన్లు, న్యాయ స్థానాల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ అంకితభావంతో పని చేస్తూ శిక్షల శాతం పెంచే విధంగా శ్రమించాలన్నారు. కేసుల విచారణ సమయంలో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వద్ద ప్రవేశపెట్టి బ్రీఫింగ్ ఇవ్వాలన్నారు. పోలీసుల అలసత్వం వలన కోర్టులో విచారణ పెండింగ్ కేసులు లేకుండా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టం వారు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న ప్రతి కేసు విచారణకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసు విచారణ సమయంలో సాక్షులు, సాక్షాధారాలు, రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు కోర్టులో పొందుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పై పారినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పార్వతీపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి జరుగుతున్న పనులను జిల్లా ఎస్పి మాధవ రెడ్డి పర్యవేక్షించారు. అమరవీరుల దినోత్సవం ఘనంగా జరపాలని తన సిబ్బందిని ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు పరివేక్షించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవానికి జిల్లా కలెక్టర్తో పాటు వీఐపీలు నాయకులు, అధికారులు పాల్గొంటారని అన్నారు. సోమవారం జరగబోయే సభలో భద్రత ఏర్పాట్లు అతడు బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సభ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని భద్రత సిబ్బందికి ఆదేశించారు. ప్రజల కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం అన్నది గొప్ప అనుభూతి అని వారికి మనమిచ్చే గౌరవం అని అన్నారు.



## జర్మనీతో సిరీస్‌కు భారత్ హాకీ
# టీం ఖరారు



**ఢిల్లీ:** సొంతగడ్డపై జర్మనీతో జరగబోయే రెండు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌కు భారత్ పురుషుల హాకీ జట్టు ఖరారైంది. ఈ నెల 23, 24 తేదీల్లో న్యూఢిల్లీలో జర్మనీతో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మేరకు 22 మందితో కూడిన భారత్ టీమ్‌ను ఆదివారం హాకీ ఇండియా ప్రకటించింది. భారత్ హాకీ టీమ్‌కు హర్మన్ ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మిడ్ ఫీల్డర్ వివేక్ సాగర్ ప్రసాద్‌కు వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. అలాగే లైంగిక ఆరోపణలతో ఫిబ్రవరిలో జాతీయ జట్టుకు దూరమైన డిఫెండర్ వరుణ్ కుమార్ తిరిగి జట్టులోకి వచ్చాడు. లైంగిక ఆరోపణల కేసు నుండి బయటపడిన తర్వాతే వరుణ్ తిరిగి జట్టులోకి వచ్చాడని హాకీ ఇండియా వెల్లడించింది. అలాగే ఏషియన్ ఛాంపియన్స్ ట్రోఫీకి విశ్రాంతినిచ్చిన మన్‌దీప్ సింగ్ తిరిగి స్థానం సంపాదించాడు. అయితే మిడ్ ఫల్డర్ హార్ధిక్ సింగ్ గాయం కారణ:గా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. రాజిందర్ సింగ్, ఆదిత్య అర్జున్ తొలిసారిగా జాతీయ జట్టు నుండి పిలుపు అందుకున్నాడు. భారత్ హాకీ జట్టులో గోల్‌కీపర్స్‌గా క్రిషన్ బహదూర్ పాఠక్, సురాజ్, డిఫెండర్స్‌గా జర్మన్ ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, సంజయ్, సుమిత్, నీలం సంజీవ్, మిడ్‌ఫీల్డర్స్‌గా మన్‌ప్రీత్ సింగ్, వివేక్ సాగర్, విష్ణుకాంత్, నీలకంఠ, శంషేర్ సింగ్, మహ్మద్ రహీల్ మౌసీన్, రాజిందర్ సింగ్, ఫార్వార్డ్స్‌గా మన్‌దీప్ సింగ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, ఆదిత్య అర్జున్, దిల్ ప్రీత్ షింగ్, శిలానంద లక్రా ఉన్నారు.

## జోహార్ కప్ హాకీ టోర్నీలో..
# జపాన్‌పై భారత్ ఘన విజయం



**ఢిల్లీ:** సుల్తాన్ జోహార్ కప్ హాకీ టోర్నమెంట్‌లో యువ భారత్ జట్టు ఘన విజయం సాధించింది. మలేషియాలో జరుగుతున్న ఈ హాకీ టోర్నమెంట్‌లో భారత్ 4-2తో జపాన్ చిత్తు చేసింది. హాకీ దిగ్గజం పీఆర్ శ్రీజేశ్ జాతీయ జూనియర్ జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆడిన తొలి మ్యాచ్‌లో యంగ్ ఇండియా అదరగొట్టింది. భారత్ తరపున అమీర్ అలీ 12వ నిముషంలో, గుర్‌జోత్ సింగ్ 36వ నిముషంలో, ఆనంద్ సౌరభ్ 44వ నిముషంలో, అంకిత్ పాల్ 47వ నిముషంలో ఒక్కొక్కటి చొప్పున గోల్ చేశారు. జపాన్ తరపున సుబాస తనాకా 26వ నిముషంలో, రకుసై యమనకా 57వ నిముషంలో ఒక్కో గోల్ నమోదు చేశారు. ఒలింపిక్స్‌లో భరత్ జట్టు 2 కాంస్య పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషఱంచి పారిస్ విశక్రీడల తర్వాత కెరీర్‌కు వీడ్కోలు పలికిన గోల్ కీపర్ శ్రీజేష్ మార్గనిర్దేశనంలో కుర్రాళ్లు సత్తా చాటారు. తొలి క్వార్టర్‌లో జపాన్ రక్షణవలయాన్ని ఛేదించుకుంటూ ముందుకు వెళ్లిన అమీర్‌అలీ తొలిగోల్ అందించి జట్టుకు ఆధిక్యం అందించాడు. అంతర్జాతీయ స్థాయిలో సుదర్ఘీ కాలంపాటు కొనసాగించాలంటే మ్యాచ్‌లో ఎక్కువశాతం ఫీల్డ్‌గోల్స్ కొట్టాలని పదేపదే చెప్పే శ్రీజేశ్ కోచ్‌గా తొలి మ్యాచ్‌లోనే కుర్రాలతో ఆ పని చేసి చూపించాడు. అయితే కాసేపటికే సుభాన తనకా గోల్ కొట్టడంతో జపాన్ స్కోరు సమం చేయగలిగింది. మూడో క్వార్టర్‌లో భారత్ రెండు గోల్స్ కొట్టి ఆధిక్యం కనబర్చగా, చివరి క్వార్టర్‌లో అంకిత్ పాల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి యంగ్ ఇండియా ఆధిక్యం మరింత పెంచగా, మరో మూడు నిముషాల్లో ఆట ముగుస్తుందనగా, జపాన్ ఓ గోల్ చేసింది.

# భారత్ చేతిలో పాక్ చిత్తు
## ఆసియా టి20లో శుభారంభం

**ఢిల్లీ:** ఎమర్జింగ్ కప్ ఆసియా టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఎ జట్టు శుభారంభం చేసింది. ఒమన్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో దాయాది పాకిస్థాన్‌పై భారత్ విజయాన్ని అందుకుంది. గ్రూప్ బిలో భాగంగా జరిగిన ఈ పోరులో ఎ జట్టు 7 పరుగుల తేడాతో పాకిస్థాన్ షహీన్స్ జట్టును ఓడించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. యువ భారత్ జట్టుకు సారధిగా వ్యవహరిస్తున్న హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ 35 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ 22 బంతుల్లో 35 పరుగులు,5ఫోర్లు, 2సిక్స్‌లు,ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 19 బంతుల్లో 36



పరుగులు, 3ఫోర్లు, 3సిక్సర్లతో రాణించారు. ఓపెనర్లు ఆకట్టుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ జట్టు వికెట్ నష్టపోకుండా 68 పరుగులు చేసింది. ఆ తర్వాత నేహల్ వధేరా 25 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సూఫియన్ ముఖీమ్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్థాన్ 20 ఓర్వులో 7 వికెట్లు నష్టానికి 176 పరుగులు చేసింది. అరాఫత్ మిన్హాస్ 29 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్సర్, యాసిర్ ఖాన్ 22 బంతుల్లో 33 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఖాసిమ్ అక్రమ్ 27 పరుగులు, అబ్దుల్ సమద్ 25 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో మెరుపులు మెరిపించారు. విజయానికి చివరి రెండు ఓవర్లలో 24 పరుగులు అవసరమైన దశలో పాకిస్థాన్ జట్టు 16 పరుగులకే పరిమితమై పరాజయం వైపు నిలిచింది. భారత్ బౌలర్లలో అన్షుల్ కంబోజ్ 3 వికెట్లు పడగొట్టగా, రసిఖ్ సలామ్ 2 వికెట్లు, నిషాంత్ సలామ్ 2 వికెట్లు తీశారు. అన్షుల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.





# టీమిండియా ఘోర పరాజయం
### 1-0తో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ
### భారత్‌లో 36 యేళ్ల తర్వాత గెలుపు

**ఢిల్లీ:** స్వంత గడ్డపై టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియాను ఓడించి 36 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. స్వల్ప లక్ష్యాన్ని కూడా కాపాడుకోని భారత్ సంచలన విజయం సాధిస్తుందేమోనని ఆశించిన అభిమానులకు ఆఖరికి నిరాశే మిగిలింది. బెంగుళూరు వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కేవలం 107 పరుగుల టార్గెట్‌ను 2 వికెట్లను మాత్రమే కోల్పోయి కివీస్ ఛేదించింది. ఓపెనర్లు టామ్ లేథమ్ ఒక్క పరుగు కూడా చేయకపోయినా, దేవన్ కాన్వే 17 పరుగులకే ఔటనప్పటికీ మరో వికెట్ పడనీయకుండా విల్ యంగ్ 45 పరుగులు, రచిన్ రవీంద్ర 39 పరుగులతో మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నిర్మించారు. భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 2 వికెట్లు పడగొట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మూడు టెస్టుల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే చివరిసారిగా 1988లో భారత్‌లో న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం గమనార్హం. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన 5 టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను టీమిండియా కోల్పోయింది. ఇక వర్షం కారణంగా మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో అంతకు ముందు మ్యాచ్‌లో 4 బంతులు వేసిన టీమిండియా బౌలర్ బుమ్రా, ఆ ఓవర్‌ను పూర్తి చేసేందుకు వచ్చాడు. అయితే బుమ్రా వేసిన రెండో బంతికే న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లేథమ్‌ను ఎల్బీగా పెవిలియన్‌కు చేర్చాడు. కానీ తొలి వికెట్ పడ్డాక విల్ యంగ్‌తో కలిసి దేవన్ కాన్వే ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయినా మరోసారి బుమ్రా మాత్రం తన బౌలింగ్ స్కిల్స్‌తో కాన్వేను ఎల్బీ చేశాడు. ఆ టైమ్‌లో న్యూజిలాండ్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. చివరి రోజు మొదటల్లో పేస్‌కు అనుకూలంగా మారడ వల్ల బుమ్రా, సిరాజ్ అద్భుతంగానే బౌలింగ్ చేశారు. కానీ మ్యాచ్ జరిగే కొద్దీ కాస్త ఎండ రావడం వల్ల పిచ్ పరిస్థితుల్లోనూ మార్పులు చేకూరాయి. బుమ్రా కట్టుదిట్టంగా బంతులేసినప్పటికీ, సిరాజ్ మాత్రం వికెట్ తీయలేకపోయాడు. స్పిన్నర్లకూ పెద్దగా సహకారం కూడా లభించ లేదు. రచిన్, విల్ యంగ్ దూకుడుగా ఆడి జట్టును ముందుకు నడిపించారు. దీంతో భారత్ స్పిన్నర్లు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొని ఓటమికి దారితీసింది. ఇక భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో ఆలౌట్ కాగా, న్యూజిలాండ్ 402 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 462 పరుగులు చేసి ఆలౌట్ కాగా, న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది.

## సూపర్ లీగ్‌లో ముంబై
# తొలి విజయం
### గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఓటమి

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ తొలి విజయం నమోదు చేసింది. మారగావ్‌లో జరిగిన పోరులో ముంబై జట్టు 2-1 తేడాతో గోవా ఫుట్‌బాల్ క్లబ్‌పై గెలుపొందింది. దీంతో గోవా ఫుట్‌బాల్ క్లబ్‌పై ముంబై సిటీ క్లబ్ వరుసగా 13వ విజయం నమోదు చేసినట్లయింది. ముంబై జట్టు తరపున నికోస్ కరెలిన్ 21వ నిముషంలో, యోల్ వ్యాన్ నిఫ్ 40వ నిముషంలో ఒక్కో గోల్ చేయగా, గోవా జట్టు తరపున అర్మాండో సాడికు 55వ నిముషంలో ఏకైక గోల్ సాధించాడు. తొలి అర్ధభాగంలోనే 2 గోల్స్‌తో అదరగొట్టిన ముంబై సిటీ జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లగా, గోవా జట్టు వెనుకబడిపోయింది. ద్వితీయార్థంలో పుంజుకునిపోరాడే ప్రయత్నం చేసినా ఒక గోల్‌తోనే సరిపెట్టుకుంది. తాజా సిజన్‌లో ముంబై సిటీ జట్టు ఇప్పటి వరకూ 4 మ్యాచ్‌లు ఆడగా, ఇదే తొలి విజయం, ఒక ఓటమి, 2 డ్రాలతో మొత్తంగా 5 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ముంబై జట్టు పట్టికలో 7వ స్థానంలో నిలిచింది. మరోవైపు 5 మ్యాచ్‌లు ఆడిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఒక విజయం, 2 పరాజయాలు, 2 డ్రాలతో 5 పాయింట్లతో ముంబై తర్వాతి స్థానంలో ఉంది, కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు 2-0తో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది, మోహన్ బగాన్ తరపున జెమీ మెక్‌లారెన్ 41వ నిముషంలో, దిమిత్రీ పెట్రాటోస్ 89వ నిముషంలో చెరో గోల్ చేశారు. ఈ విజయంతో మోహన్ బగాన్ జట్టు మూడో గెలుపు నమోదు చేసుకుని పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి దూసుకెళ్లింది. మరోవైపు ఆడిన 5 మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఈస్ట్ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది.

# వాణిజ్యం

# వచ్చే యేడాది జీతాలపై లేటెస్ట్ సర్వే..

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఏ సంస్థలో పనిచేసే ఉద్యోగిఅయిన యేడాదంతా కష్టపడి పనిచేస్తూనే కంపెనీ నుంచి తనకు ప్రోత్సాహం కావాలని కోరుకుంటాడు. దానిలో ప్రధానంగా యేటా ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆశిస్తాడు. అది కూడా తన కష్టానికి ప్రతిఫలంగా సంతృప్తి స్థాయిలో ఉండాలని కోరుకుంటాడు. తీరా సమయం వచ్చే సరికి ఆశించిన స్థాయిలో హైక్ పొందకపోతే ఉద్యోగుల్లో నిరాసక్తత ఆవరిస్తుంది. ఈ యేడాది అదే పరిస్థితి ఏర్పడింది. అనేక అనిశ్చిత పరిస్థితుల కారణంగా శాలరీ హైక్ 9.5 శాతంలోపే




వచ్చింది. వచ్చే యేడాది అంటే 2025లో కూడా అంతే స్థాయిలో సంస్థలు తమ ఉద్యోగులకు శాలరీ ఇంక్రిమెంట్ ఇచ్చే అవకాశం ఉందని ఒక రిపోర్టు స్పష్టం చేసింది. ఇది 2024లో చూసిన వాస్తవ శాలరీ హైక్‌కు అనుగుణంగానే ఉంది. 2025లో మన దేశంలో మీడియన్ జీతం 9.5శాతం పెరుగుతుందని నివేదిక అంచనా వేసింది. ఇది అంతకుముందు సంవత్సరంలో చూసిన 9.5శాతం పెరుగుదలకు సమానంగా ఉంది. అదే సమయంలో మిగిలిన దేశాల మార్కెట్లో పోలిస్తే మన వద్దే అధికంగా ఉంది. వియత్నాం7.6శాతం, ఇండోనేషియా6.5శాతం, ఫిలిప్పీన్స్ 5.6శాతం, చైనా 5శాతం, థాయ్‌లాండ్ 5శాతం జీతం పెంపు చేసే అవకాశం ఉంది. అంటే రాబోయే సంవత్సరంలో మన దేశంలో జీతం పెరుగుదల ఎక్కు వగా ఉన్నట్లు ఆ సంస్థ అంచనా వేసింది. మన దేశంలో ఏ సంవత్సరం ఎంత జీతం పెరుగుదలను చూసిందనే విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే, 2021లో అంచనా 7శాతం ఉండగా, వాస్తవ జీతం పెరుగుదల 8.5శాతంగా ఉంది. 2022లో అంచనా పెరుగుదల 9.3శాతం కాగా, వాస్తవ పెరుగుదల 9.8శాతం, 2023లో అంచనా జీతం పెరుగుదల 9.8శాతం కాగా, వాస్తవ పెరుగుదల 10శాతం, 2024 లో అంచనా పెరుగుదల 9.8శాతం కాగా, వాస్తవ పెరుగుదల 9.5 శాతంగా ఉంది. వచ్చే యేడాది అంటే 2025 అంచనా పెరుగుదల 9.5శాతంగా సర్వే సంస్థ పేర్కొంది. మరి వాస్తవ పెరుగుదల ఎలా ఉంటుందో వేచి చూడాలి. సర్వే ఇచ్చిన నివేదిక వివిధ పరిశ్రమ రంగాల్లోని ఉద్యోగ గ్రేడ్‌ల శ్రేణిని విశ్లేషించింది. తద్వారా జీతం పెరుగుదలను అంచనా వేసింది. 2025 అంచనాల ప్రకారం, వివిధ పరిశ్రమలలో జీతాల పెరుగుదల సాధారణ పరిశ్రమ సగటు 9.5శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. దానిలో ఫార్మాస్యూటికల్స్, తయారీ, బీమా, క్యాప్టివ్‌లు, ఎస్ఎస్ఒ సెక్టార్‌లు, రిటైల్ వంటి రంగాలు అనుభవంలోకి వస్తాయి. పరిశ్రమ సగటు కంటే జీతం పెరుగుతుంది. మరోవైపు సాఫ్ట్‌వేర్, బిజినెస్ సర్వీసెస్ రంగాల్లో మధ్యస్థం కంటే 9శాతం జీతం పెరుగుతుందని అంచనా వేసింది. వాస్తవానికి భారత్‌లోని కంపెనీలు వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నప్పటికీ, వారు దానిని జాగ్రత్తగా బ్యాలెన్స్ చేస్తున్నారు. గ్రేట్ రిజిగ్రేషన్ అందరి మైండ్ ఉంది. దీంతో యజమానులు, ఉద్యోగులు ఇద్దరూ ఇప్పుడు స్థిరత్వాన్ని కోరుతున్నారని సర్వే పేర్కొంది.

# 2వేల మందికి 'ఇంటెల్' ఉద్వాసన

**వాషింగ్టన్, అక్టోబరు 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ కంపెనీల్లో ఉద్యోగుల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చిప్ తయారీదారు ఇంటెల్ మాస్ లేఆఫ్స్ ప్రకటించింది. దీని కింద అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న దాదాపు 2వేల మంది ఉద్యోగులను కంపెనీ ఇంటికి పంపించింది. వాస్తవానికి ఖర్చుల మదింపులో భాగంగానే ఈతొలగింపులు వచ్చాయని తెలుస్తోంది. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే, లేఆఫ్స్ కారణంగా ఒరెగాన్‌లో దాదాపు 1,300 మంది ఉద్యోగులు, అరిజోనాలో 385 మంది ఉద్యోగులు, కాలిఫోర్నియాలో 219మంది ఉద్యోగులతో పాటు టెక్సాస్‌లో మరో 251 ఉద్యోగాల కోత ఉంటుందని నివేదికల ప్రకారం వెల్లడైంది. ఆగస్టుకు ముందు కంపెనీ ప్రకటించిన 15వేల తొలగింపుల్లో భాగంగా ప్రస్తుత తొలగింపులు వచ్చాయని ఇంటెల్ సిఇఒ పాట్ గెల్సింగర్ తెలిపారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, చిప్-మేకింగ్ విభాగాన్ని పెంపొందించడానికి కొత్తదశలను వేస్తూ, ఇంటెల్ దాని చిప్-తయారీ, డిజైన్ కార్యకలాపాలను వేరు చేస్తుందని సెప్టెంబర్‌లో గెల్సింగర్ ప్రకటన చేశారు. ఈ విభజన కారణంగా అవి స్వతంత్రంగా ఫైనాన్సింగ్ పొందగలవని అన్నారు. కాంట్రాక్ట్ చిప్ మేకర్‌తో మరింత సాంస్కృతికంగా దానిని తీసుకురాగలదన్నారు. ఈ క్రమంలోనే కంపెనీ జర్మనీ, పోలాండ్ ఫ్యాక్టరీల్లో ప్రాజెక్టులను రెండేళ్ల పాటు నిలిపివేస్తోంది. డిమాండ్ తిరిగి పెరిగేంత వరకు మలేషియాలోని తయారీ యూనిట్ హోల్డ్‌లో ఉంచాలని నిర్ణయించింది. కంపెనీ 2025లో ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రాంతీయ ఎంగేజ్‌మెంట్ మోడళ్లను అమలు చేసేందుకు వీలుగా అనుభవజ్ఞుడైన దేవ్ గుజ్జీని బోర్డులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. ఇదిలా ఉండగా, అమెరికాకు చెందిన టెక్‌దిగ్గజం మెటా తన లేఆఫ్ స్పీడ్ కొనసాగిస్తూనే ఉంది. 2022నుంచి వరుసగా ఐదవసారి టెక్‌దిగ్గజం తన తొలగింపులను కొనసాగిస్తోంది. అమెరికాలో ద్రవ్యోల్బణం కుదుటపడడంతో ఇటీవల ఫెడ్‌చర్యలు ప్రపంచవ్యాప్తంగా జాబ్‌మార్కెట్లలో కొత్త సంతోషాన్ని నింపాయి. ఈ క్రమంలో రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా పెరిగిన విషయం విదితమే. తాజాగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్‌లతో సహా వివిధ విభాగాలలో ఉద్యోగులను తొలగించడం మెటా ప్రారంభించింది.




**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** క్రెడిట్ కార్డుల వినియోగం నేడు విపరీతంగా పెరిగింది. ప్రతి ఒక్కరి దగ్గరా తప్పనిసరిగా కనిపిస్తున్నాయి. వివిధ బ్యాంకులు తమ ఖాతాదారులకు పోటీ పడి మరీ వీటిని అందచేస్తున్నాయి. దీనిలో భాగంగా వివిధ ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ క్రెడిట్ కార్డుల్లో కొన్ని మార్పులు చేశాయి. ప్రైవేట్‌రంగ బ్యాంకు

# క్రెడిట్ కార్డుల నిబంధనల్లో మార్పులు

అయిన ఐసిఐసిఐ తన క్రెడిట్ కార్డుల నిబంధనలను మార్పు చేసింది. ఖాతాదారులకు వివిధ ప్రయోజనాలను తగ్గించింది. సవరించిన రేట్లు ఈ యేడాది నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, ప్రభుత్వ లావాదేవీలపై ఎలాంటి రివార్డులు ఉండవు. ఇంధనంపై సర్‌ఛార్జీ మినహాయింపును నెలకు రూ.ఒక లక్షలకు పరిమితం చేశారు. దీనికి మించితే సర్‌ఛార్జి వర్తించదు. అలాగే స్పా యాక్సెస్ కోసం అందించిన డ్రీమ్ ఫోక్స్ కార్డును ఆపివేశారు. నెలకు రూ.50 వేలకు మించి యుటిలిటీ లావాదేవీలు చేస్తే ఒక శాతం ఫీజు విధిస్తారు. రూ.10వేలప్యూయల్ ట్రాన్సాక్షన్ విలువ దాటినా ఇంతే చెల్లించాలి. ఎస్‌బిఐ తన కొన్ని క్రెడిట్ కార్డులకు లావాదేవీల రుసుము లను పెంచింది. అన్నికార్డులపై ఫైనాన్స్ ఛార్జీలను 3.75 శాతానికి పెంచింది. కానీ ఇవి శౌర్, డిఫెన్స్‌కు వర్తించవు. ఈ నిబంధన నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఈ రేటు 3.50శాతంగా ఉంది. అలాగే యుటిలిటీ చెల్లింపులు రూ.50 వేలు దాటితే ఒక శాతం ఛార్జి వసూలు చేస్తారు. ఈ యేడాది డిసెంబర్ 1 నుంచి ఈ నిబంధన అమలు చేయనున్నారు. టెలిఫోన్, మొబైల్, విద్యుత్ బిల్లులు, బీమా ప్రీమియాలను యుటిలిటీ బిల్లులు అంటారు. నిర్దిష్ట క్రెడిట్ కార్డుల కోసం ఈ బ్యాంకు లాయల్టీ ప్రోగ్రామ్‌ను అప్ డేట్ చేసింది. కొన్ని నిబంధనలను సవరించింది. అవి అక్టోబర్ ఒకటి నుంచి అమలవుతున్నాయి. ఈ మార్పులపై తమ



ఖాతాదారులకు ఇ-మెయిల్ పంపింది. స్మార్ట్ బై ప్లాట్ ఫాంలో ప్రతి కేలండర్ త్రైమాసికంలో ఆపిల్ ఉత్పత్తులకు పొందే రివార్డు పాయింట్ల రిడీమ్‌ను పరిమితం చేసింది. దీని వల్ల ప్రతి త్రైమాసికానికి ఒక సారి మాత్రమే చేసుకునే వీలుంటుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వచ్చిన విషయం విదితమే.

# పెళ్లి చేసే కుటుంబాలకు వివాహ బీమా

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వివాహ వేడుక స్థాయి, సర్వీసులను బట్టి బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తున్నాయి. భారీ కార్యక్రమం, విస్తృతమైన సర్వీసులకు కవరేజీ కావాలంటే ప్రీమియం కూడా ఎక్కువగా ఉంటుంది. సందర్భాన్ని బట్టి వెడ్డింగ్ ఇన్సూరెన్స్ కవరేజీ వివిధ రకాలుగా ఉంటుంది. లయబిలిటీ కవరేజీ, పాలసీదార్ల వల్ల ఇతరులకు ఏదైనా హాని, ఆస్తి నష్టం లాంటిది జరిగితే ఈ కవరేజీ వర్తిస్తుంది. అలాంటి సందర్భాల్లో ఏవైనా లీగల్ ఖర్చులు, చెల్లింపులు చేయాల్సి వస్తే ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే ఉద్దేశపూర్వకంగా చేసినట్లు తేలితే మాత్రం కవరేజీ వర్తించదని గుర్తుంచుకోవాలి. ఏదైనా కారణాల వల్ల పెళ్లి రద్దైనా లేదా వాయిదా



పడినా క్యాన్సలేషన్ కవరేజీ ఉపయోగపడుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఆర్థికంగా నష్టపోకుండా చూసుకునేందుకు ఇది తోడ్పడుతుంది. విలువైన వస్తువులుపాడైనా దాని కోసం ప్రత్యేకంగా కవరేజీ అందిస్తున్నారు. పేరొందిన బీమా కంపెనీలతో పాటు ప్రత్యేకంగా వెడ్డింగ్ ఇన్సూరెన్స్‌ను అందించే సంస్థలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ పాలసీని తీసుకునేటప్పుడు తమ నిర్ధిష్ట అవసరాలపై ముందుగా ఒక అంచనాకురావాలి. ఎంత వరకు కవరేజీవస్తుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ ఎలా ఉంటుంది మొదలైన వాటి గురించి బీమాసంస్థలను కనుక్కోవాలి. వెడ్డింగ్ ఇన్సూరెన్స్‌పాలసీల్లో యాడ్-ఆన్‌లు, రైడర్లు కూడా ఉంటున్నాయి. దుస్తులు మొదలుకుని హనీమూన్ వరకు ఇవి కవరేజినిస్తాయి. సాధారణంగా బడ్జెట్ మించిపోయినా, ఇతరత్రా మనసు మార్చుకుని వేరే ప్రణాళికలు వేసుకున్నా కవరేజీపైనా ప్రభావం ఉంటుంది. కాబట్టి పాలసీపరంగా దేనికి కవరేజీ ఉంటుంది, దేనికి మినహాయింపు ఉంటుందనే అంశాలను ముందుగా తెలుసుకోవాలి.

# ఐపిఒకు గోదావరి బయోరిఫైనరీస్

**ముంబై, అక్టోబరు 20:** 68యేళ్ల పురాతనమైన కంపెనీ గోదావరి బయోరిఫైనరీస్ తన ఐపిఒను మార్కెట్లో లిస్ట్ చేసేందుకు వస్తోంది. మెయిన్ బోర్డ్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.555 కోట్లను సమీకరించే లక్ష్యంతో ముందుకు వస్తోంది. ఈ క్రమంలో ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం అక్టోబర్ 23 నుంచి అక్టోబర్ 25 వరకు అందుబాటులో ఉండనుంది. ఇదే క్రమంలో యాంకర్ ఇన్వెస్టర్లకు ఐపిఒ ఒక రోజు ముందుగా అక్టోబర్ 22న తెరుచుకోనుంది. ఈ ఐపిఒ కోసం కంపెనీ తన ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.334-352గా నిర్ణయించింది. కంపెనీ తన ఐపిఒలో తాజా ఇష్యూతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉన్నట్లు వెల్లడించింది. మొత్తం ఐపిఒలో రూ.325కోట్లకు తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, మిగిలిన మొత్తం 65.3 లక్షల షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ మండల కేపిటల్ తనకున్న మొత్తం 49,26,983 వాటాలను కూడా ఆఫర్లో విక్రయానికి ఉంచింది. కంపెనీ తాజా ఐపిఒలో లాట్ పరిమాణాన్ని 42 షేర్లుగా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్‌నకొనుగోలు కోసం రూ.14,748 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది. కంపెనీ షేర్లు ఈ క్రమంలో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ జరగనున్నాయి. ఇథనాల్ ఆధారిత కెమికల్స్ తయారీ వ్యాపారంలో ఉన్న కంపెనీ వాస్తవానికి 1956లో స్థాపించబడింది. కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో బయో-ఆధారిత రసాయనాలు, చక్కెర, వివిధ రకాల ఇథనాల్, పవర్ ఉన్నాయి. ఈ ఉత్పత్తులు ఆహారం, పానీయాలు, ఔషధాలు, రుచులు-సువాసనలు, శక్తి, ఇంధనం, వ్యక్తిగత సంరక్షణ, సౌందర్య సాధనాల వంటి పరిశ్రమలలో ఉపయోగిస్తుంటారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.